ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 243 పేజీలు: 10+4 వెల: 6.50

హెజ్బుల్లా కొత్త చీఫ్ హాషీం సైఫుద్దీన్

ప్రశాంత్ కిషోర్ కొత్త పార్టీ 'జన్ సురాజ్'


9లో

# రోడ్ల మరమ్మతుకు రూ. 186 కోట్లు

## గుంతల పూడికకు మరో రూ.290 కోట్లు

## వరదసాయం ఇప్పటిదాకా రూ. 569 కోట్లు జమ

## త్వరితగతిన సాగుతున్న మరమ్మతులు: సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు రూ.186 కోట్లు విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అదేవిధంగా రహదారుల్లో ప్రధాన సమస్యగా ఉన్న పాత్ హోల్స్ పూడ్చేందుకు మరో రూ.290 కోట్లు కూడా మంజూరు చేస్తున్నట్లు సిఎం తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వర్షాలు తగ్గిన వెంటనే ఈ పనులు ప్రారంభించాలని సిఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా ఆర్వోబీల పూర్తికి భూసేకరణ కోసం అవసరమైన రూ.42 కోట్ల నిధుల విడుదలకు కూడా అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో రూ.65వేల కోట్లతో జరుగుతున్న నేషనల్ హైవే పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ శాఖతో సమన్వయంచేసుకుంటూ పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని సిఎం ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఎంత పని పూర్తిచేయగలం అనేది మదింపు చేసుకునిటార్గెట్ పెట్టుకుని పనులు పూర్తి చేయ్యాలని సిఎం ఆదేశించారు. రాష్ట్ర రోడ్ల భవనాల శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షి చేశారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి, వివిధ ప్రాజెక్టుల స్థితిగతులపై రివ్యూ చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో మంత్రి బిసి జనార్థన్ రెడ్డితో పాటు ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు వరదలతో రోడ్ నెట్ వర్క్‌కు తీవ్ర నష్టం జరిగిందని సిఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అసలే అంతంత మాత్రంగా ఉన్న రోడ్ల దుస్థితి మరింత దారుణంగా తయారు అయ్యిందని సిఎం అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న దాదాపు 4565 కి.మీ రోడ్లలో మరమ్మత్తు పనులు చేసేందుకు రూ186 కోట్లు, వివిధ జిల్లాల్లో గుంతలు పూడ్చడం కోసం రూ.290 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్, లైడార్ సాంకేతిక సహాయంతో దెబ్బతిన్న రహదారుల నష్టాన్ని అంచనా వేసి పనులు చేయాలని ఆదేశించారు. సేతు బంధన్ ప్రాజెక్టు ద్వారా నిర్మిస్తున్న ఆర్ఓబి ల భూ సేకరణ కోసం పెండింగ్‌లో ఉన్న రూ.42 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆ పనులు వెంటనే పూర్తి చెయ్యాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సేతుబంధన్ గతిశక్తివంటి పథకాలద్వారా రాష్ట్రంలో చేపట్టిన అన్ని ఆర్ఓబిలను త్వరగా చేపట్టి పూర్తి చేయ్యాలని అన్నారు. జాతీయ రహదారుల కాంట్రాక్టర్లు కొందరు సక్రమంగా పని

>>2



ఆదివారం తిరుమలేశుని ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ దంపతులు

## తిరుమలేశుని దర్శించిన సిజెఐ చంద్రచూడ్

**తిరుమల,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, స్వామివారిని దర్శించుకోవడంతో మనసు సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారం

>>2

## కల్తీనెయ్యి ఘటనపై "సిట్" లోతుగా విచారణ!



### మూలాలు కదిలిస్తున్న దర్యాప్తు బృందం

### నోటీసులు జారీ దిశగా కార్యాచరణ

**తిరుమల,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులకు ఎంతో విశ్వాసమున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించారనే సంచలనంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లోతుగా విచారణ ప్రారంభించింది. ఈ బృందంలోని 9మంది సభ్యులు మూడు బృందాలుగా ఏర్పాటయ్యారు. ఇందులో ఐజి అధికారి చీఫ్‌గా వ్యవహరిస్తుండగా డిఐజి,ఎస్పీ నేతృత్వంలో ముగ్గురు డిఎస్పీలు, ముగ్గురు సిఐలు బృందాలుగా దర్యాప్తు మొదలుపెట్టారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలోని పూర్వ టిటిడి ధర్మకర్తల మండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలు కమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించిన సిట్ అధికారులు కల్తీనెయ్యికి సూత్రధారులు, పాత్రధారులు ఎవరని తేల్చేపనిలో మూలాలు కదిలిస్తున్నారు. రెండవరోజు ఆదివారం ఉదయంనుండి సాయంత్రం వరకు తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనం, పోలీసు అతిధిగృహంలో రెండు బృందాలుగా విడిపోయిన అధికారులు పలు కోణాల్లో టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగంలో కీలక అధికారులను పిలిపించుకుని కొన్ని వివరాలు సేకరించారు.

తిరుమలకు 2019 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరా చేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గొన్న సంస్థలు ఏవీ,ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరాచేశారు అనేవివరాలు రాబట్టారు. ముఖ్యంగా 2023 డిసెంబర్‌నెల నుండి2024 మేనెల వరకు టిటిడికి నెయ్యిసరఫరా చేయడానికి టెండర్లులో పాల్గొన్న సంస్థలు, సరఫరాచేసిన సంస్థలు ఉన్నవారి సమాచారంతో సిట్ విచారణకు కార్యాచరణ రూపొందించుకుంటుంది. ఈ మేరకు టిటిడి నుంచి సేకరించిన వివరాలతో సంబంధిత నెయ్యిసరఫరా చేసిన సంస్థల ప్రతినిధులతో బాటు గత టిటిడి బోర్డు పెద్దలకు, అధికారులకు నోటీసులు జారీచేసేందుకు సిద్ధమవుతున్నారు.ఇందులో ముఖ్యంగా నెయ్యిసరఫరాకు కీలకంగా అనుమతించడంలో పూర్వ టిటిడి బోర్డు పెద్దలు, ఓ ఉన్నతాధికారికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు.

వేంకటేశ్వరస్వామి పవిత్ర దర్శనం తరువాత అంతేపవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీనెయ్యి వినియోగించారు? అసలు

>>2

## దేశ వ్యాప్తంగా 80కోట్ల మొక్కలు నాటాం



### లక్ష్యాలు మించి నాటిన తెలంగాణ

### పదేళ్లు పూర్తిచేసుకున్న 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** మన్‌కీబాత్ పేరిట ఆకాశవాణి కార్యక్రమాన్ని ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం నిర్వహించిన మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ ఉద్వేగభరితం అయ్యారు. 'మాకే నామ్‌సే ఏక్‌పేడ్' అన్న నినాదంతో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని చెపుతూ దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటామన్నారు. 114వ మన్‌కీబాత్ కార్యక్రమంలో తెలంగాణ ప్రజలను ప్రశంసించారు. అనుకున్న లక్ష్యంకంటే ఎక్కువగా మొక్కలను నాటి తెలంగాణ ప్రజలు కొత్తరికార్డు సాధించారని అన్నారు. తెలంగాణతో పాటు యుపి, గుజరాత్; మధ్యప్రదేశ్ రాష్ట్రాలు కూడా రికార్డు అధిగమించాయని అన్నారు. గుజరాత్‌లో 15 కోట్లు, యుపిలో 26 కోట్లకుపైగా మొక్కలు నాటారన్నారు. తల్లిపేరుతో మొక్కలు నాటడం అనేది ఒక సెంటిమెంట్ అని అందుకే దేశ ప్రజలు ఎక్కువగా కనెక్ట్ అయ్యారన్నారు. మొక్కల్లో అమ్మను చూసుకుంటున్నారని, ఈ కారణంగానే దేశంలో కొత్త మొక్కలు పుట్టాయన్నారు. తగ్గిపోతున్న వన సంపద మళ్లీపెరుగుతుండటం ఎంతో సంతోషకరమని అన్నారు. అదేవిధంగా మేకిన్ ఇండియా కార్యాచరణను ప్రారంభించి కూడా పదేళ్లు పూర్తిచేసు కున్నామని దీనివల్ల మనకు ఉపాధిపెరిగిందని, ఉత్పత్తిరంగం వృద్ధిలోకి వచ్చిందని, తద్వారా పెట్టుబడులు పెరిగాయని మోడీ అన్నారు. క్రియేట్ ఇన్ ఇండియాలో భాగస్వాములు కావాలన్న పిలుపుమేరకు ఉత్పత్తిదారులు ఎక్కువ ముందుకు వస్తున్నారన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సంస్థాగత ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో ప్రభుత్వం ప్రగతిని సాధించిందన్నారు. రానున్న పండుగ సీజన్‌లో స్వదేశీ ఉత్పత్తులను ఎక్కువ కొనుగోలు చేయాలని మోడీ పిలుపునిచ్చారు. పదేళ్లక్రితం అక్టోబరు 3న మనసులో మాట పేరిట ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఈ సుదీర్ఘప్రయాణంలో ఎన్నో మైలురాళ్లు అధిగమించామని ఆయన ఉద్వేగ భరితం అయ్యారు.

## రాజకీయాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధి

### పారదర్శకంగా జరిగిన పంచాయతీరాజ్ బదలీలు: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధి జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు. కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు దాటింది. ప్రజాప్రయోజనం అభివృద్దే లక్ష్యాలుగా నేను చేపట్టిన శాఖల్లో పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని నిశ్చయించుకున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రితపక్షపాతం లేకుండా ప్రజలకు మేలు చేసేలా పని చేస్తుందని చెప్పారు. అందుకు అనుగుణంగానే పంచాయతీరాజ్ శాఖలో బదిలీలు పారదర్శకంగా లంచాలకు తావులేని విధంగా పూర్తిచేశామ అని అటవీ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ 'ఎక్స్' వేదికగా ఈ విషయాలు వెల్లడించారు.బదిలీల్లో అధికారుల ప్రతిభ, సమర్థత నిబంధనలు కొలమానాలుగా తీసుకోవాలనిచెప్పాను. ప్రజా ప్రతినిధులు, సహచర మంత్రులనుంచి వచ్చిన సిఫార్సులు కూడా నిర్దేశించుకున్న కొలమానాలకు అనుగుణంగా ఉంటేనే పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ బదిలీల సిఫార్సుల్లో ఆర్థిక లావాదేవీలు లేకుండా చూసుకున్నాం. పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి అధికారులకు మాత్రమే డ్వామా పిడి, ఎపిడి, జడ్పీ సిఇఒ పోస్టులు ఇవ్వా లని నిర్ణయం తీసుకున్నాం. రాయలసీమ లోని ఓ జిల్లాలో ఒక అధికారి చేరి, రెండు దశాబ్దాలు దాటినా జిల్లాస్థాయి పోస్టు చేయలేదని మా దృష్టికి వచ్చింది. ఆయనకు తగిన పోస్టింగు ఇచ్చాం అని వివరించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తగిన నిధులు ఇచ్చేందుకు సిద్ధంగాఉంది. సిఎం చంద్రబాబు గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి మొదలుకావాలని స్పష్టమైన లక్ష్యాలు ఇచ్చారు. ఈ వంద రోజుల్లోనే కేంద్రం నుంచి రూ.4500 కోట్ల ఉపాధి హామీ నిధులను ఎపి పొందింది. 2027 నాటికి జల్‌జీవన్ మిషన్ ద్వారా 95.44 లక్షల ఇళ్లను కుళాయిల ద్వారా రక్షితనీరు సరఫరా చేయాలనేది లక్ష్యం రూ.215.9 కోట్లతో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక ప్రణాళికను కేంద్రం ఆమోదించింది. ఈ పనులన్నీ పకడ్బందీగా చేసేందుకు సమర్థ అధికారులను నియమించాం. సీఎం చంద్రబాబు మా శాఖల సమీక్షలో, జిల్లా కలెక్టర్ల సదస్సులో చేసిన సూచనలు విలువైనవి, వాటి ఆధారంగా పంచాయతీలకు పునరుజ్జీవం కల్పిస్తున్నాం అని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు.





ఆదివారం 'మన ఇల్లు మన గౌరవం' కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి

## పేదలు పక్కా ఇళ్లలో గౌరవంగా బతకాలి

### అదే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పార్థసారథి

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదవాడు పక్కా ఇల్లు నిర్మించుకుని గౌరవంగా జీవించాలని ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. కృష్ణాజిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మొవ్వలో నిర్వహించిన "మన ఇల్లు మన గౌరవం "హౌసింగ్ లబ్ధిదారుల అవగాహన సదస్సులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ గృహ నిర్మాణము ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని గృహాలన్నీ పూర్తిచేసేలా కృషి చేస్తుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు గృహానికి రెండున్నర లక్షల వరకు ఇచ్చారని బిసి, ఎస్సీ ఎస్టీలకు అదనంగా ఇచ్చేవారిని, గత ప్రభుత్వంలో దీనిని తగ్గించి కేవలం 1.80 మాత్రమే ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడు ఇల్లు లేకుండా ఉండరాదని ముఖ్యమంత్రి స్పష్టంలో చేశారన్నారు. ఒకసారి మంజూరైన గృహం పూర్తి చేసుకోకపోతే మరల మంజూరు కాదని, లబ్ధిదారులకు అవగాహన కల్పించి అందరు ఇళ్లు నిర్మించుకునేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మేస్త్రీలు ఎక్కువగా పిల్లర్లు వేసి పేదలపై ఖర్చు భారం మోపుతున్నట్లు తెలిసి అధికారులను పంపి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పామర్రు శాసన సభ్యులు కుమార్ రాజా మాట్లాడుతూ వ్యక్తికి గౌరవం విద్య,

>>2



30-9pg2exHMNWJQE.qxd:30-9pg2exHMNWJQE.qxd 01/01/01 8:43 AM Page 1





ఆదివారం జమ్ము కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే

# కల్తీనెయ్యి ఘటనలో అన్ని కోణాల్లో దర్యాప్తు

## వివరాలను రోజువారీగా వెల్లడిస్తామన్న సిట్ చీఫ్ త్రిపాఠి

**తిరుపతి,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే కేసుపై దర్యాప్తును అన్ని కోణాల్లో మొదలుపెట్టామని ప్రత్యేక బృందంలోని సిట్ చీఫ్ ,ఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి తెలిపారు. ఈ కేసును వేగవంతం చేస్తామని, నిర్దిష్ట పరిమితి లేదని, వీలైనంత వరకు త్వరగానే విచారణ చేసి రోజువారీగా దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని ఐజి తెలిపారు. టిటిడి తిరుమల లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు నూనె, చేపనూనె, ఇతర పదార్థాల నూనెలతో కలసిన కల్తీనెయ్యి వాడారనే దుమారంపై సిట్ దర్యాప్తు ఆదివారం రెండవరోజు కొనసాగింది. తిరుపతిలోని పోలీసు విశ్రాంతి గృహంలో ఉన్న సిట్ బృందాన్ని మీడియాప్రతినిధులు కలిశారు. అయితే ఈ కేసు విచారణ ప్రస్తుతం ప్రాథమిక దశలోనే ఉందని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడతామన్నారు. ముఖ్యంగా కల్తీనెయ్యి సరఫరాలో తమిళనాడు ఏఆర్ డైరీ కీలకమని, అక్కడకు బృందం వెళ్లి పరిశీలించనుందన్నారు. దీనిపై తిరుపతి ఈస్టు పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను, కేసు డైరీని స్వాధీనం చేసుకున్నామన్నారు.

అందులో ఎంతకాలం నెయ్యి సరఫరా చేశారు, డైరీనుండి ఏఏ ట్యాంకర్లలో నెయ్యి పంపారు. తిరుమలకు ఏ నంబర్లతో ట్యాంకర్లు చేరాయి అనే కోణంలో విచారణ చేస్తామన్నారు. ఈ మధ్యలో ఏదేని తేడాలున్నా వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. భక్తుల విశ్వాసాలపై దెబ్బతీసిన కల్తీనెయ్యి ఘటనపై కేసును వేగవంతం చేస్తున్నామన్నారు. త్వరలోనే ఏఆర్ డైరీ కేసులో విచారణకు దర్యాప్తు అధికారిని నియమిస్తామన్నారు. ఇంకా టిటిడి పోటులో వైష్ణవ బ్రాహ్మణుల అభిప్రాయాలు, మార్కెటింగ్, కొనుగోళ్ల విభాగం అధికారులను విచారణ చేయాల్సి ఉందన్నారు. లడ్డూతయారీలో వినియోగించే అన్ని ముడిపదార్థాలపై, నెయ్యి సరఫరాపై పూర్తిస్థాయిలో సమగ్ర దర్యాప్తు చేసి, సోమవారం నుండి రోజువారీ వివరాలను మీడియాకు వెల్లడిస్తామని త్రిపాఠి తెలిపారు.

# చేనేత కార్మికులకు ఎపి ప్రభుత్వం అండ

## హోంమంత్రి అనిత

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పండుగలకు చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ఆదరిద్దామని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సతీమణి నారా భువనేశ్వరి పిలుపు మేరకు తెలుగు ప్రజలు చేనేతలకు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒంట్లో నరాలను దారాలుగా పోగు చేసి కష్టపడి రక్తంతో రంగులు అద్దుతూ చెమటోడ్చి చేనేతల బతుకు చిత్రం మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. రాబోయే రోజుల్లో వరుస పండుగల నేపథ్యంలో మన సంస్కృతి సంప్రదాయాలను చాటే వస్త్రాలను ధరించడంతో పాటు చేనేతల కళారూపాలకు పెద్దపీట వేయాలన్నారు.

మన కుటుంబంతో పాటు మన ఇంట్లో ఆనందంగా పండుగ చేసుకోవడంతో పాటు చేనేత వస్త్రాలపై ఆధారపడి బతికే అందరి ఇళ్లల్లో పండుగ సంతోషం నింపాలని హోంమంత్రి అనిత ఆకాంక్షించారు. చేనేత కార్మికులకు ఎపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# మరమ్మతుకు రూ. 186 కోట్లు

>> చేయడం లేదని , పనితీరు మార్చుకోకపోతే నిబంధనల ప్రకారం చర్యలకు వెనుకాడవద్దని తెలిపారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్, వైజాగ్ నుండి మూలపేట, విజయవాడ తూర్పు బై పాస్, విజయవాడ హైదరాబాద్, హైదరాబాద్-బెంగుళూరు ప్రైవేటు విస్తరణ, హైదరాబాద్‌నుండి అమరావతి వరకు కొత్త గ్రీన్ పీల్డ్ కారిడార్‌కు సంబంధించి ప్రణాళికలు నేషనల్ హైవే అథారిటీ ద్వారా చేపట్టాలని సీఎం అన్నారు.

**ఆస్తి, పంట నష్టం కింద రూ.602 కోట్లు విడుదల**

విజయవాడ సహా ఎపిలో భారీ వర్షాలు వరదలతో నష్టపోయిన ప్రజలకు ఇటీవల పరిహారం విడుదలైంది. ఆస్తి, పంట నష్టం కింద సుమారు 4 లక్షల మందికి రూ.602 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు ప్రజల ఖాతాల్లో రూ.569 కోట్ల సాయం జమ అయింది.

క్రియాశీలంగాలేని ఖాతాదారులకు పరిహారం సోమవారం చెల్లించనున్నారు. మరోవైపు వరద సాయంలో భాగస్వాములైన వారితో సీఎం చంద్రబాబు సోమవారం విజయవాడ కలెక్టరేట్‌లో భేటీ కానున్నారు. వారికి ధన్యవాదాలు తెలపనున్నారు.

# 'సిట్' లోతుగా విచారణ!

>> నెయ్యిసరఫరా చేయాల్సిన సంస్థలు, కాంట్రాక్టర్ల స్థానంలో మరొకరు సరఫరా చేశారనేది సిట్ కీలకంగా సేకరించిన సమాచారం. తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఎఆర్ డైరీ నుండి సరఫరా కావాల్సిన నెయ్యి ట్యాంకర్ నెల్లూరులోని వైష్ణవి డైరీనుండి ఎందుకు సరఫరా చేశారనే కోణంలో ఆదివారం సిట్ చీఫ్ ,ఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, సభ్యులు డిఐజి గోపీనాథజెట్టీ బృందంతో వివరాలు రాబట్టారు. దీనిపై టిటిడి ఇఒ శ్యామలరావును కలసిన సిట్ అధికారులు కల్తీనెయ్యి ఎప్పుడు వెలుగులోకి వచ్చింది, ఎంతకాలంగా వాడారనే ప్రాథమిక సమాచారం సేకరించారు.

టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణ తిరుపతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును సిట్ పరిశీలించింది. ఈ కేసును సిట్ తన పరిధిలోకి తీసుకుని విచారణ చేపట్టనుంది.

గత జులైనెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని గుర్తించిన టిటిడి ఇఒ ఆ ట్యాంకర్లను తిరుమలలో నెయ్యి తీసుకోకుండా వెనక్కుపంపిన విషయం విదితమే. ఆ ట్యాంకర్లలో నెయ్యి కల్తీ జరిగిందనేది ముందుగానే తేల్చేసిన టిటిడి అధికారులు ఎఆర్ డైరీ నెయ్యిట్యాంకర్లను తిప్పిపంపారు. జులైలో కల్తీనెయ్యి వ్యవహారం వెలుగుచూస్తే సెప్టెంబరు 20వతేదీ వరకు ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదనేది ఇప్పుడు సిట్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనివెనుక ఎవరి ప్రమేయం ఉంది. ఎందుకు అంతకాలం మౌనంగా కల్తీనెయ్యినే లడ్డూలకు వినియోగించారనేది ఇప్పుడు సిట్ కీలక దర్యాప్తులో వెలుగుచూడనుంది. ఆదివారం రాత్రికి తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీ టి.సూర్యనారాయణ , సిఐలు సత్యనారాయణ, ఎం.సూర్యనారాయణలు తమిళనాడులోని దిండిగల్ ఎఆర్ డైరీలో ఉత్పత్తులు, నెయ్యితయారీ ప్లాంట్‌ను,నాణ్యతను పరిశీలించేందుకు బయలుదేరి వెళ్లారు.

**నోటీసులు జారీకి రంగంసిద్ధం:**

తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే ఆరోపణలపై గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబ్ పరీక్షల నివేదికల ఆధారంగా జంతువుల కొవ్వునూనె కల్తీజరిగిందనే నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు ఇంత దారుణానికి ఎవరు పాల్పడ్డారనే అంశంలో ,లడ్డూతయారీలో నెయ్యి,ముడిసరుకులు శనగపండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష ఎక్కడ నుండి దిగుమతిచేసుకున్నారనేది సిట్ అధికారులు పరిశీలించారు.

నెయ్యినాణ్యతలేదని దీనివల్లే లడ్డూలు నాణ్యతలేదని కీలకంగా సమాచారం ఇచ్చిన పోటు వైష్ణవబ్రాహ్మణులు కొందరిని సిట్ బృందం నేడు టిటిడి పరిపాలన భవనంలో విచారణచేపట్టేందుకు సిద్ధమైంది.

అయితే నెయ్యిసరఫరాపైనే గతంలో ఉన్న పరిస్థితి, వెసలుబాటు గత ఐదేళ్ళలో తీసుకున్న నిర్ణయాలు, నాణ్యతలేని నెయ్యి సరఫరా జరగడంపై కీలకంగా ముగ్గురు పెద్దలకు నోటీసులు ఇవ్వనున్నారనేది సమాచారం.

అంతకుముందే మార్కెటింగ్, కొనుగోళ్ళ కమిటీ అధికారులును విచారణ చేసి సమగ్ర ఆధారాలు సేకరించిన తరువాత ఆ ముగ్గురిని విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది. మరీ కీలకమైన ఆ మగ్గురినీ విచారణ చేసి వదిలేస్తారా?లేక కేసు నమోదు చేస్తారా అనేది ఈ వారంరోజుల్లో తేలిపోనుంది.

# సిజెఐ చంద్రచూడ్

>> వద్ద టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి,అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన జస్టిస్ చంద్రచూడ్ దంపతులు అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. ఆలయంలోపల భక్తిభావంతోనే జస్టీస్ దంపతులు కనిపించారు.టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహుకరించారు.



ఆదివారం బారాముల్లాలో ఒమర్ అబ్దుల్లా ఎన్నికల ర్యాలీకి హాజరైన జనసందోహం

# పేదలు పక్కా ఇళ్లలో గౌరవంగా బతకాలి

>> కుటుంబానికి గౌరవం ఇల్లు, అది మనకు గౌరవం అన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బులు వినియోగించుకుని యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇళ్లు నిర్మించుకునే బాధ్యత లబ్దిదారులు తీసుకుంటే మౌలిక వసతులు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ప్రస్తుత గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్దిదారులకు ఇచ్చే రూ. 1.80 లక్షల రూపాయలు వినియోగించుకోవాలని మార్చి నాటికి ఈ పథకం ముగింపు కానున్నదని, తదుపరి బిల్లులు రావని, అందుకే ముందుగానే ఇల్లు నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇల్లు కట్టుకుంటే రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ తదితర మౌలిక వసతుల ప్రభుత్వం కల్పింస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ వివిధ నిర్మాణ దశలలో ఉన్న గృహాలు సత్వరమే పూర్తి చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం ద్వారా గృహ నిర్మాణ లబ్దిదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి మాసంలోగా ఇల్లు పూర్తి చేసుకుంటే మార్చిలోగా బిల్లులు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాములు నాయక్, గృహ నిర్మాణశాఖ ఇఇ వెంకట్రావు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్, సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో మోగిన ఎన్నికల నగారా

## తొమ్మిదేళ్ల తరువాత సాగునీటి సంఘాల ఎన్నికలు

**ఒంగోలు, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వరుస కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తుంది. ఇక ఈ మేరకు సాగునీటి సంఘాల ఎన్నికల కోసం ఇప్పటికే ఉత్తర్వులు కూడా జారీ చేసింది. భారీ,మధ్య, చిన్ననీటిపారుదల శాఖలకు సంబంధించిన ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారులు ఓటర్ల జాబితా రూపకల్పనపై దృష్టి పెట్టారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో అధికారులు ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. మరో వైపు నవంబర్‌లోగా ఈ ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. సాగునీటి సంఘాల ఎన్నికల కోసం ఇటీవల జరిగిన ఎపి కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. రాష్ట్ర విభజన తరువాత జరిగిన ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత 2017లో సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత 2019లో వైసీపీ ప్రభుత్వం సాగునీటి సంఘాలను పట్టించుకోలేదు. 2020లో సాగునీటి సంఘాల వ్యవస్థను వైఎస్సార్సీ ప్రభుత్వం రద్దు చేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో సిఎం చంద్రబాబు సాగునీటి ఎన్నికల సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. దాదాపు తొమ్మిది సంవత్సరాల తరువాత ఎన్నికల నిర్వహణకోసం ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఈ సాగునీటి సంఘాల ఎన్నికలు మూడు దశల్లో జరపనున్నారు. మొదటి దశలో నీటి సంఘాల ఎన్నికలు ఈ ఎన్నికల ద్వారా ఆరుగురు డైరక్టర్లను ఎన్నుకుంటారు. ఆరుగురు డైరక్టర్ల నుంచి ఓ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. రెండో విడతలో నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కలిసి డిస్ట్రిబ్యూటర్ కమిటీలను ఎన్నుకుంటారు. మూడో విడతలో డిస్ట్రిబ్యూటరి కమిటీ అధ్యక్షులు కలిసి జిల్లా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఉపాధ్యక్షుడు డైరక్టర్లను ఎన్నుకుంటారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 743852
2nd Prize Rs.7000/- 50094
3rd Prize Rs.3500/-
39781 39803 42336 72150 78839
81745 82104 86420 91724 98881
4th Prize Rs.200/-
0530 1531 1914 2402 5670
7591 7919 8156 8832 9951
5th Prize Rs.100/-
0397 1198 3995 4408 4714
4843 5322 8360 9059 9907
6th Prize Rs.50/-
0007 1795 3574 5010 6434 7891
0025 1839 3642 5098 6465 7912
0103 2106 3725 5161 6482 8072
0110 2240 3772 5271 6575 8160
0485 2266 3780 5317 6680 8161
0490 2293 3844 5352 6696 8372
0495 2364 3887 5394 6744 8413
0715 2785 3989 5610 7161 8637
0728 2838 4122 5622 7257 9389
0839 2867 4363 5776 7320 9456
0918 2940 4386 5839 7521 9690
0978 3104 4423 5876 7546 9753
1026 3231 4468 5896 7576 9843
1287 3401 4725 6014 7670 9858
1408 3483 4861 6083 7699 9987
1453 3511 4882 6295 7737
1512 3570 5009 6383 7819

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 891327
2nd Prize Rs.7000/- 14278
3rd Prize Rs.3500/-
23198 27048 38688 40142 40218
53820 59447 65804 76965 91094
4th Prize Rs.200/-
0331 0581 0798 0984 3362
4495 5487 5731 5994 8042
5th Prize Rs.100/-
1637 2647 3346 3914 4979
5643 7122 7239 7416 7891
6th Prize Rs.50/-
0059 1597 2566 4807 7114 9132
0117 1657 2624 4893 7536 9150
0159 1758 2700 5132 7653 9173
0194 1771 2792 5310 7799 9175
0474 1776 3095 5328 7897 9178
0524 1862 3633 5580 8142 9306
0685 1884 3679 5638 8179 9325
0710 1962 3723 5640 8250 9646
0775 2117 3860 6110 8360 9665
1036 2225 3879 6128 8391 9672
1038 2297 4003 6175 8447 9744
1080 2326 4122 6280 8502 9752
1092 2378 4230 6356 8789 9799
1188 2389 4410 6551 8950 9909
1333 2443 4586 6618 8981 9966
1471 2508 4680 6739 8992
1497 2565 4710 6748 9013

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 319422
2nd Prize Rs.7000/- 98772
3rd Prize Rs.3500/-
08249 15346 21641 34337 34421
39763 54800 92184 92450 94997
4th Prize Rs.200/-
0957 2078 3326 4263 5284
5875 6185 6550 8120 9318
5th Prize Rs.100/-
0857 1091 2093 3264 5145
5177 5602 5977 7030 8077
6th Prize Rs.50/-
0001 1825 3530 4737 6177 8442
0020 2187 3535 4811 6334 8612
0150 2342 3552 4868 6388 8658
0162 2400 3729 4897 6463 8674
0320 2616 3827 4907 6537 8796
0558 2631 3895 4937 6734 8836
0869 2708 3938 5021 6807 8920
0887 2738 3944 5053 6858 8935
0972 2790 4034 5272 6941 8944
1083 2873 4131 5376 7038 9105
1088 2968 4174 5408 7075 9107
1153 3041 4297 5694 7155 9391
1225 3208 4332 5784 7361 9438
1263 3356 4379 5913 7371 9735
1525 3424 4533 6009 7480 9744
1566 3452 4572 6034 7759
1688 3509 4654 6055 8100

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 365285
2nd Prize Rs.7000/- 61542
3rd Prize Rs.3500/-
24387 25213 29109 34066 39390
51245 51579 73326 77971 98750
4th Prize Rs.200/-
0992 1314 2903 4292 4901
5707 6066 6301 6769 7822
5th Prize Rs.100/-
0358 0585 2140 3539 4201
5180 5415 8945 9678 9904
6th Prize Rs.50/-
0008 1964 3768 5118 6250 8268
0304 1980 3781 5142 6613 8426
0589 2070 3806 5328 6723 8432
0599 2280 3812 5364 6726 8453
0924 2317 4058 5374 6750 8471
1020 2458 4067 5403 6992 8699
1106 2542 4105 5423 7038 8956
1156 2549 4118 5663 7413 8965
1221 2683 4246 5846 7461 9027
1259 2687 4508 5886 7463 9264
1369 2717 4547 5909 7557 9273
1432 2821 4629 5910 7694 9369
1538 2921 4649 5912 8040 9683
1639 3059 4694 6012 8107 9692
1653 3313 4860 6055 8164 9916
1794 3565 4888 6147 8186
1799 3585 4943 6234 8250

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 988134
2nd Prize Rs.7000/- 76762
3rd Prize Rs.3500/-
07144 21089 22469 41035 41739
48486 48566 52801 53512 72115
4th Prize Rs.200/-
2613 2700 2806 5175 6019
7287 7727 7761 9128 9455
5th Prize Rs.100/-
0113 1708 2633 3974 6261
7021 7130 8054 8607 9615
6th Prize Rs.50/-
0003 2443 4102 5651 6851 9320
0558 2467 4151 5861 7126 9326
0844 2754 4207 5924 7208 9333
0881 2767 4274 5966 7338 9434
0937 2775 4317 6021 7366 9486
1000 2824 4387 6042 7383 9545
1305 2843 4497 6046 7429 9607
1313 2932 4505 6051 7474 9618
1659 2950 4506 6077 7554 9640
1759 2986 4661 6096 7666 9826
1809 2987 4881 6125 7755 9828
1812 3003 5129 6154 7877 9902
1935 3156 5148 6238 7921 9923
1972 3218 5228 6331 8495 9946
2104 3299 5317 6420 8497 9967
2162 3305 5362 6427 8737
2266 3668 5578 6456 8890

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 436333
2nd Prize Rs.7000/- 06016
3rd Prize Rs.3500/-
05709 09485 26414 52243 57900
65441 73945 74944 82781 83869
4th Prize Rs.200/-
2321 2424 2511 2597 2940
3549 5235 7010 8121 9693
5th Prize Rs.100/-
1159 1609 1619 2721 5052
6321 6349 8343 8548 9559
6th Prize Rs.50/-
0127 1673 3101 5110 6532 8420
0209 1741 3196 5411 6586 8609
0449 1938 3310 5574 6636 8694
0484 2037 3338 5648 6945 8784
0653 2230 3362 5753 6946 9121
0752 2265 3576 5826 7021 9196
0787 2324 3730 5849 7114 9212
0862 2441 3811 5916 7207 9263
0927 2454 4176 6022 7230 9271
1122 2463 4332 6044 7511 9378
1357 2468 4582 6064 7520 9414
1430 2546 4636 6115 7543 9455
1435 2564 4666 6162 7941 9586
1520 2598 4891 6226 7991 9750
1581 2735 5073 6324 8080 9828
1584 3020 5075 6381 8124
1663 3093 5096 6418 8372

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 955920
2nd Prize Rs.7000/- 44971
3rd Prize Rs.3500/-
14992 16601 25847 29376 38381
46708 62058 71967 85824 96699
4th Prize Rs.200/-
0222 0788 1412 2778 2964
4864 5054 6246 7518 9375
5th Prize Rs.100/-
0255 0697 2243 2541 3100
3870 4455 5392 6767 8875
6th Prize Rs.50/-
0010 2779 4596 5723 7127 8275
0325 2900 4598 5777 7166 8277
0749 3026 4621 5802 7366 8766
0763 3101 4767 5898 7592 8785
0931 3140 4808 5932 7598 8872
1112 3177 4831 6048 7633 8941
1312 3236 4866 6074 7713 9120
1522 3449 4895 6110 7799 9174
1630 3483 4901 6151 7817 9176
1634 3733 5073 6171 7896 9291
1868 3989 5187 6338 7949 9348
1876 4049 5220 6493 8022 9483
1945 4270 5234 6592 8076 9744
2227 4353 5260 6717 8177 9815
2302 4391 5538 6753 8200 9943
2681 4431 5557 6998 8217
2698 4574 5637 7113 8221

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 468574
2nd Prize Rs.7000/- 28047
3rd Prize Rs.3500/-
00448 05330 07326 18008 36196
71719 71998 76948 77796 96282
4th Prize Rs.200/-
0698 0842 2888 3045 3135
3632 5684 8062 8163 9320
5th Prize Rs.100/-
3047 3954 4683 5638 5911
7877 7979 8399 8517 9541
6th Prize Rs.50/-
0189 1873 3506 4829 6408 8348
0242 1971 3584 4959 6504 8597
0337 2258 3653 5045 6705 8815
0384 2484 3709 5058 6727 8846
0431 2566 4070 5116 7010 9035
0482 2569 4149 5446 7230 9207
0580 2574 4340 5495 7231 9299
0781 2644 4379 5730 7411 9347
0868 2870 4396 5739 7414 9420
0869 2905 4429 5799 7438 9591
0956 2966 4463 5847 7489 9594
1274 2983 4513 5906 7522 9637
1383 3009 4602 6013 7533 9857
1409 3181 4621 6047 7560 9858
1489 3246 4682 6290 7898 9897
1521 3335 4706 6360 8281
1622 3338 4739 6396 8334

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 344719
2nd Prize Rs.7000/- 68944
3rd Prize Rs.3500/-
06385 13064 13531 13755 41027
44082 54503 67994 79248 89937
4th Prize Rs.200/-
1906 2160 2585 4639 4685
5077 5732 6654 8622 9607
5th Prize Rs.100/-
0122 0842 2199 2450 4652
7009 7964 8840 9727 9969
6th Prize Rs.50/-
0010 1232 3815 5840 7306 8554
0070 1266 3825 5910 7411 8577
0112 1489 3851 6006 7505 8602
0270 1586 3913 6011 7545 8612
0403 1697 3948 6098 7587 9051
0504 1731 4026 6169 7690 9057
0693 2116 4032 6197 7787 9149
0725 2321 4093 6290 7813 9282
0736 2452 4158 6450 7940 9476
0872 2601 4198 6483 8189 9568
0952 2624 4448 6499 8290 9690
1076 3089 4961 6742 8308 9708
1087 3107 5147 6945 8430 9743
1102 3489 5212 7062 8459 9800
1139 3490 5605 7174 8476 9835
1164 3541 5692 7192 8486
1219 3724 5729 7220 8507

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 673220
2nd Prize Rs.7000/- 76126
3rd Prize Rs.3500/-
02440 05286 08951 27202 53265
54181 78246 79223 81787 87313
4th Prize Rs.200/-
0279 2988 3146 4904 5429
5724 6115 6291 7317 9014
5th Prize Rs.100/-
0025 0359 2747 3023 3383
6672 7365 7420 7556 7598
6th Prize Rs.50/-
0062 1333 3596 5466 7075 8535
0120 1391 3667 5503 7173 8796
0214 1407 3684 5596 7241 9102
0393 1447 3766 5728 7353 9121
0476 1666 3767 5971 7392 9124
0557 1853 4013 6000 7462 9228
0625 1871 4357 6036 7594 9256
0764 2078 4572 6043 7624 9387
0780 2085 4617 6307 7677 9396
0890 2290 4748 6457 7754 9512
0930 2602 4791 6490 7813 9523
1151 2777 4968 6722 7914 9782
1163 2826 5000 6777 7950 9831
1204 3081 5177 6789 8084 9919
1226 3221 5186 6814 8103 9943
1246 3224 5333 6846 8464
1289 3236 5419 6957 8498

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 281952
2nd Prize Rs.7000/- 81555
3rd Prize Rs.3500/-
13249 13657 24820 46160 46370
57984 79228 79803 79923 92438
4th Prize Rs.200/-
0163 1424 1758 2096 2110
4664 5747 7241 8049 9964
5th Prize Rs.100/-
0513 2829 4319 4976 5410
6626 6754 6866 8115 9525
6th Prize Rs.50/-
0054 2314 3942 5925 7269 8782
0200 2477 3949 6016 7407 8792
0208 2609 3973 6234 7441 8961
0385 2628 4077 6294 7510 9087
0424 2657 4481 6307 7518 9126
0468 2688 4509 6436 7676 9156
0511 2732 4617 6438 7689 9157
0546 2865 4767 6471 7701 9370
0965 3040 4811 6505 7747 9420
1283 3275 4997 6577 7943 9431
1385 3364 5100 6701 8071 9666
1479 3392 5117 6719 8174 9712
1853 3433 5170 6858 8305 9965
1963 3581 5259 6863 8375 9984
1979 3717 5686 7036 8381 9997
1993 3798 5812 7039 8468
2020 3842 5828 7093 8476

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 434285
2nd Prize Rs.7000/- 56858
3rd Prize Rs.3500/-
12768 23535 34567 45485 56229
67591 67743 78459 89527 91289
4th Prize Rs.200/-
0599 1460 2436 2991 3008
5298 5517 5888 6687 9276
5th Prize Rs.100/-
0202 0426 2533 2562 3763
4812 6043 7892 8950 9396
6th Prize Rs.50/-
0153 2176 3437 5153 6737 8386
0288 2215 3527 5423 6770 8389
0457 2245 3859 5436 6796 8660
0494 2255 4114 5698 6886 8716
0537 2319 4230 5901 6952 8740
0738 2480 4250 6211 6978 8966
0842 2527 4300 6261 6981 8974
1189 2656 4328 6339 7000 9246
1261 2668 4425 6459 7150 9546
1311 2765 4436 6484 7187 9592
1396 2842 4458 6507 7266 9606
1401 2894 4510 6526 7518 9629
1765 3016 4841 6534 7574 9721
1949 3066 4954 6606 7605 9763
1957 3239 5052 6631 7920 9950
2027 3360 5053 6650 8149
2060 3415 5109 6724 8181

# అచ్యుతాపురంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



ఆదివారం ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

**ఎలమంచిలి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రసిద్దిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవెంకటేశ్వరస్వామి వారి నైవేద్యం లడ్డు ప్రసాదం తయారీ నందు అపచారం జరిగిన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ 11రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపట్టారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సనాతన ధర్మం ఈ ప్రపంచానికే ఓ దిక్సూచి ఈ దేశాన్ని దోచుకోవాలని సనాతన ధర్మాన్ని పాడు చేయాలని అనేక దేశస్తులు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ వారంతా ఓడిపోయారు. అదే మాదిరిగా గత పాలకులు కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి నైవేద్యం తయారీలో అపచారాన్ని తలపట్టి అతిపెద్ద తప్పు చేశారు.

ఈ తప్పుకు ప్రాయశ్చిత్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ 11రోజులపాటు చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా మూడు రోజులు పాటు దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదేమాదిరిగా ఎలమంచిలి నియోజకవర్గం ప్రజలంతా ఈ మూడు రోజులు పాటు వైష్ణవ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు. ఆయనతో పాటుగా నియోజకవర్గంలోని వివిధ నాయకులు దీక్ష చేపట్టడం జరిగింది.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పెట్టుబడిదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం,సిఐఐ ఉమ్మడి భాగస్వామ్యంతో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తూ పరి శ్రమల శాఖ జీవో నె.58ని విడుదల చేసింది.

ఇటీవల విజయవాడలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సదస్సులో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్,ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.వారం రోజుల్లో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.సిఐఐ మధ్య కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తూ జీవో విడుదల చేసి ఇచ్చిన మాటను మంత్రి నిలబెట్టుకున్నారు. ప్రాధమికంగా రెండేళ్ల కాలపరిమితితో ఈ ఫోరం పనిచేయనుంది. పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం, పారిశ్రామికవేత్తల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించనుంది. ఆర్టీజీఎస్ సమన్వయం చేయనుంది.రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూలవాతావరణం, పారిశ్రామికవేత్తలకు సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కోసం ఇప్పటికే ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డును ప్రభుత్వం పునరుద్ధరించింది.వచ్చే ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంది.

## వారం - వర్జ్యం

తేది : 30-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా.7.07
మఖ ఉ.6.18
వర్జ్యం : మ.3.17-5.05
దు.మ.12.30-1.18,
(2) మ.2.54-3.42
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** రుణ వత్తిడుల నుండి బయటపడతారు. బంధువులనుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృషభం:** పట్టుదలతో కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. భూ వివాదాలు కొంతవరకు చికాకు కలిగిస్తాయి.

**మిథునం:**కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. పరిశోధనాత్మక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:**కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. రుణబాధలు తీరి ఊరటచెందుతారు.

**కన్య :** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. ఆస్తి వివాదాలు తీరి ఊరటచెందుతారు.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. విద్యార్థులు నూతన విద్యావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:**దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శివారు గ్రామాలకూ నీరు కచ్చితంగా అందాలి



## గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థను నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం: డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఏపీ ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కొణిదెల ఆరోపించారు. మంచినీటి సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి శివారు గ్రామానికి మంచినీరు అందాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటింటికి మంచినీటి కుళాయి తప్పనిసరిగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ఆ దిశలో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. మంచి నీరు కలుషితం కాకుండా,ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జలజీవన్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను సంబంధించి,రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వివరాలను ఇవ్వాలని ఆదేశించారు. గత ప్రభుత్వం ఈ పథకం నిధులను వినియోగించుకోలేక పోయిందన్నారు.మంచి నీటి సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీటి వనరుల న్నింటిని గుర్తించి జియో ట్యాకింగ్ చేసుకుని పరిరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ఇందుకై అన్ని లైన్ డిపార్ట్‌మెంట్స్ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. మంచినీటిని శుద్ధిగా ఉంచాలని, ఆ విషయంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.మంచినీటి సౌకర్యం లేని శివారు గ్రామాలపై దృష్టి పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసారు.ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన మంత్రిత్వశాఖల పరిధిలోని వివిధ విభాగాలపై అధికారులతో కీలక సమీక్షలు నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీలకు అంటే ప్రతి గ్రామానికి,గ్రామానికి మధ్య అనుసంధాన రోడ్లు ఉండాలన్నారు. ఇంకా శివారు గ్రామాలకు తగిన రహదారి లేదు. గ్రామాల్లో విద్యుత్తు సరఫరా వ్యవస్థ బాగుం డాలన్నారు. చట్టాల స్ఫూర్తిని అందిపుచ్చుకొని పనిచేద్దామన్నారు. ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు చోటుండ కూడదన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఉపాధి పనులు పరిధిలో చెల్లింపులు ఆగకూడదన్నారు. అంతేకాకుండా వివిధ అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండకూడదన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే ఈ రాష్ట్రమైన సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలన్నీ కనీస మౌలిక వసతులతో పట్టణాలకు దీటుగా ఉండాలన్నారు.అధికారులతో ఆయన తన ఆలోచనలు పంచుకుంటూ మంచి ప్రణాళికలతో గ్రామీణ వ్యవస్థ పూర్తి స్థాయిలో అభివృద్ధిచేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టాలు,ఆదే సందర్భంలో అటవీ చట్టాలపైన ఒక అవగాహన మనకుండాలన్నారు.తనకు వీటిపై జిజ్ఞాస ఎక్కువగానే ఉందన్నారు. గ్రామాల్లో మంచినీటి వ్యవస్థ ఇప్పటికి తగిన స్థితిలో లేదన్నారు.ఈ వ్యవస్థను బలోపేతం చేసే దిశలో మన అడుగులుండాలన్నారు.ఆయా సమీక్షల సందర్భంలో అధికారులంతా తమ శాఖలకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి మెట్టుమార్గంలో మళ్లీ చిరుత సంచారం

### భయాందోళనలో నడకదారి భక్తులు

**తిరుమల,సెప్టెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు ఉన్న నడకమార్గాల్లో చంద్రగిరి శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్టు మార్గంలో మళ్లీ చిరుతపులి కనిపించింది. ఐదునెలల తరువాత మళ్లీ చిరుతల సంచారం ఉండటంతో నడకదారి భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం రాత్రి శ్రీవారిమెట్టు మార్గంలో ఒక్కసారిగా కంట్రోల్‌రూమ్ సమీపంలోని అటువైపుగా వచ్చిన నుండి చిరుత రాకను సిసి కెమెరాల్లో భద్రత సిబ్బంది గుర్తిరారు. వెంటనే అటవీఅధికారులకు సమాచారం అందించారు. అయితే చిరుత పులి సంచారం ఈ మార్గంలో ఆరునెలల తరువాత కనిపించడంతో అటు భద్రత సిబ్బంది కూడా ఒకింత ఆందోళన చెందుతున్నారు. గతంలో శ్రీవారిమెట్టుమార్గంలో ఓ బాలుడిపై దాడిచేసిన ఘటన విదితమే. శ్రీవారిమెట్టుమార్గంలో కూడా భక్తులు తిరుమలకు చేరుకుంటారు. ప్రతిరోజూ ఉదయం 6గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకే భక్తులను అనుమతిస్తారు. అయితే నవంబరునెల వరకు వన్యప్రాణులు సంతానోత్పత్తి గర్భందాల్చే సమయం కావున ఇవి అడవిలో విస్తృతంగా సంచరిస్తాయని, అక్టోబర్ నెలాఖరు వరకు భక్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని టిటిడి అధికారులు కూడా హెచ్చరించారు. ఇప్పటికే తిరుమల ఘాట్‌రోడ్లలో రాత్రి 8.30గంటల తరువాత ద్విచక్రవాహనదారులను అనుమతించడం లేదు. వన్యప్రాణులు, చిరుతపులులు సంచరిస్తున్నా యనే ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మరి శ్రీవారిమెట్టుమార్గంలో కనిపించడంతో చిరుతపులుల నుండి భక్తులను కాపాడేందుకు భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సివిఎస్‌ఓ శ్రీధర్ హెచ్చరించారు. కాలినడక మార్గాల్లో చిరుతలు సంచారంతో భక్తులు భయాందోళన చెందుతున్నారు.

# అక్టోబర్ నుంచి రైల్వే కొత్త టైంటేబుల్

## తెలుగు రాష్ట్రాలకు కొత్తరైళ్లు వచ్చేనా?

## తెలుగు రాష్ట్రాల రాజధానులకు రైళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

## కనీసం రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరిస్తారా?

## ప్రశాంతి, అమరావతి ఎక్స్‌ప్రెస్‌లకు అదనపు బోగీలు ఏర్పాటు చేయాలి

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** రానున్న అక్టోబర్ నుంచి కొత్తగా అమలులోకి రానున్న రైల్వే కొత్త టైం టేబుల్‌లో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే రైళ్ల కోసం తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తమ తమ అవసరాల నిమిత్తం తెలుగు రాష్ట్రాల రాజధానులకు రాకపోకలు సాగించేందుకు ప్రయాణికుల డిమాండ్ మేరకు కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. భారతీయ రైల్వేలో అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్న రైల్వే కొత్త టైంటేబుల్‌లో తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపడే.. బెంగళూరు కంటోన్‌మెంట్-విజయవాడ- బెంగళూరు కంటోన్‌మెంట్ మధ్య తిరిగే రైలుతోపాటు, రాయచూరు-కాకినాడ-రాయచూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ప్రయాణికుల నుంచి అధజకంగా డిమాండ్ ఉంది. అమరావతి రాజధాని కావడంతో సీమాంధ్ర ప్రజలు, కేంద్ర రాష్ట్రాల సిబ్బంది రాజధానికి రాకపోకలు సాగించేంఉదకు తగినన్ని రైలు సర్వీసులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీమాంధ్ర నుంచి విజయవాడకు రద్దు చేసిన పాత రైలు సర్వీసులను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. హుబ్లీ-నర్సాపూర్-హుబ్లీ మధ్య తిరిగే అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు, భువనేశ్వర్-బెంగుళూరు-భువనేశ్వర్ మధ్య తిరిగే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు అదనంగా ఒక్కొక్క స్లీపర్, థర్డ్ ఏసీ బోగీలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. గుంతకల్లు-కాచిగూడ-బోధన్-గుంతకల్లు మధ్య తిరిగే రైలును, గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు ప్యాసింజర్ రైలు సర్వీసులను, తెలుగు రాష్ట్రాల మీదుగా కొల్హాపూర్-హైదరాబాద్-కొల్హాపూర్ మధ్య తిరిగిన రైలు సర్వీసులను బెలగావి-ఖాజీపేట మధ్య మార్చి వరకు నడిపి, రద్దు చేసిన ఈ రైళ్లను తెలుగు రాష్ట్రాలతోపాటు, కర్ణాటక రాష్ట్ర ప్రజలకు హుబ్లీ-సికింద్రాబాద్-హుబ్లీల మధ్య రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు రద్దు చేసిన రైలు సర్వీసులపై ప్రత్యేక దృష్టి సారించి పునఃప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఎపిలో కన్సల్టేటివ్ ఫోరం చైర్మన్‌గా మంత్రి లోకేశ్

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ భాగస్వామ్యంతో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేసింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ జీవోను విడుదల చేసింది. ఫోరం చైర్మన్‌గా మంత్రి నారా లోకేశ్ వ్యవహరించనున్నారు. రెండేళ్ల కాలపరిమితితో ఇది పనిచేయనుంది. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ప్రభుత్వం పారిశ్రామికవేత్తల మధ్య అనుసంధానకర్తగా ఈ ఫోరం పనిచేయనుంది. ప్రభుత్వశాఖలను ఆర్టీజీఎస్ శాఖ సమన్వయం చేయనుంది. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ దేశంలో అత్యున్నత స్థాయిలో రాష్ట్రం నిలుస్తుందన్నారు.

# రూ.58817 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులు

## రోడ్లు, భవనాలు, పెట్టుబడులు,మౌలికవసతుల మంత్రి బిసి. జనార్దన్ రెడ్డి



**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతన జాతీయరహదారుల ప్రాజెక్టుల భూసేకరణ మరియు అటవీ క్లియరెన్స్‌లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో చర్యలను ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని అధికారులకు రోడ్లు, భవనాలు, పెట్టుబడులు , మౌలికవసతుల శాఖ బీ.సీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలమేరకు అన్ని ఎన్‌హెచ్ ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు రోడ్లు, భవనాలు, పెట్టుబడులు , మౌలికవసతుల శాఖ బీ సీ జనార్దన్ రెడ్డి సూచించారు. విజయవాడలోని రోడ్లు భవనాల శాఖ ఈఎన్‌సీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి కమిటీ పలు అంశాలపై చర్చించింది. రాష్ట్రంలో ప్రస్తుతం జాతీయ రహదారులకు సంబంధించి రూ.58817 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకుగానూ 2594 కి.మీ రహదారుల పనులు కొనసాగుతున్నాయి. అయితే వీటిలో ఎమ్ఓఆర్‌టిహెచ్ మరియు ఎన్ హెచ్ నియంత్రణలో ఉన్న 31 ప్రాజెక్టులు మరియు ఎన్‌హెచ్ఎఐ నియంత్రణలో ఉన్న 28 ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సమస్యలపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఈ సమావేశంలో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఈ ఎన్‌హెచ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి భూసేకరణ ప్రక్రియను త్వరతగతిన పూర్తిచేసే, ఆయా భూములను కాంట్రాక్టు ఏజెన్సీలకు అప్పగించడానికి సంబంధిత జిల్లా కలెక్టర్లు/ జాయింట్ కలెక్టర్లు మరియు ఎన్‌హెచ్ అధికారులకు అవసరమైన సూచనలు మంత్రి జారీ చేశారు. ఎమ్ఓఆర్‌టిహెచ్ మరియు ఎన్‌హెచ్ నియంత్రణలో ఉన్న 11 ప్రాజెక్టులు మరియు ఎన్‌హెచ్ఎఐ నియంత్రణలో ఉన్న 15 ప్రాజెక్ట్ లకు సంబంధించిన అటవీ క్లియరెన్స్ సమస్యలపై సైతం మంత్రి సమీక్షించారు. అలాగే ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు మరియు అటవీ శాఖ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భూసేకరణ అటవీ క్లియరెన్స్‌ల సమస్యల పరిష్కారానికి కడప, ప్రకాశం, సత్యసాయి, అన్నమయ్య, నెల్లూరు జిల్లాల కలెక్టర్లతో పాటు, కర్నూలు జాయింట్ కలెక్టర్‌తోనూ మంత్రి ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది. ఇకపై ప్రతి వారం బుధవారం జాయింట్ కలెక్టర్లు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించి, ఆ వారంలో భూసేకరణ అటవీ క్లియరెన్స్ ల పురోగతిని సమీక్షించాలని సూచించారు అలాగే తదుపరి వారం సమీక్షా సమావేశానికి లక్ష్యాలను కూడా నిర్ధేశించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మెరుగైన సమన్వయం మరియు సమాచారం కలిగి ఉండటానికి త్వరితగతిన పూర్తి చేయడానికి మంత్రి జిల్లా కలెక్టర్లు, అటవీ అధికారులు ఎన్‌హెచ్ఎఐ, ఎమ్ఓఆర్‌టిహెచ్, అధికారులతో కూడిన వాట్సాప్ గ్రూప్‌ను రూపొందించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు హైవే మై వే అనే వాట్సాప్ గ్రూప్‌ను కూడా క్రియేట్ చేయడం జరిగింది. ఇదే విధంగా ప్రతివార సమీక్షా సమావేశాలు నిర్వహించడం ద్వారా వచ్చే 3 నెలల్లో మెజారిటీ సమస్యలు పరిష్కరించబడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంతిలాల్ దండే ప్రిన్సిపల్ సెక్రటరీ రవాణా, రోడ్లు భవనాల శాఖ, బాలాజీ శ్రీకుష్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ వి. రామచంద్ర సిఈ, ఎన్‌హెచ్, సిఆర్ఎఫ్ విజయవాడ, రాకేష్ కుమార్, ఆర్ఓ, ఎమ్ఓఆర్‌టిహెచ్, విజయవాడ, ఆర్. కె.సింగ్ ఆర్ఓ, ఎన్‌హెచ్ఎఐ విజయవాడ శేషుకుమార్, సిఇ, సిటిఇ, టిఆర్, బి, వెలగపూడి శాఖ దీప, అటవీ శాఖ అసిస్టెంట్ కమీషనర్ పిసిసిఎఫ్ మంగళగిరి శ్రీనివాస్ నుపుర్ అజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ , సిసిఎల్ఎ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలు విజయవంతానికి మీడియా సహకారం అవసరం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, సిపి ఎస్‌వి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** రానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు మెరుగైన సేవలందించి త్వరగా అమ్మవారి దర్శనాన్ని కల్పించి ఉత్సవాలను విజయవంతం చేయడంలో మీడియా సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు పేర్కొన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు మీడియా ప్రతినిథుల సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఆదివారం జిల్లా కలెక్టర్ సృజన, పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు, డిసిపి గౌతమి శాలి, దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఈవో కెఎస్ రామారావు తదితరులతో కలిసి పోలీస్ కమీషనర్ సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిథులు, పోలీస్, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలందించంలో మీడియా ప్రతినిథుల సలహాలు, సూచనలు అవసరమన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకొని ఈ ఏడాది ఉత్సవాలను



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే దసరా ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. దసరా సమావేశంలో పాల్గొన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిథులు దసరా ఉత్సవాల నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందచేశారు. మీడియా ప్రతినిథుల సూచనలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సామాన్య భక్తులకు సంతృప్తికరంగా ఉండేలా అమ్మవారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తుల దాహార్తిని తీర్చడానికి 27 ప్రాంతాలలో త్రాగునీటి బాటిల్స్ సరఫరా చేసేందుకు మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించామన్నారు. భక్తుల సౌకర్యార్థం లగేజి, చెప్పులు భద్రపర్చుకునేందుకు 30 క్లాక్ రూంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసే వీఐపి, వివిఐపిలు, ప్రజా ప్రతినిథుల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి దర్శనం కల్పించి సామాన్య భక్తులకు ఇబ్బంది కల్గకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మీడియా ప్రతినిథులకవసరమైన ప్రత్యేక డ్యూటీ పాసులను జారీ చేయనున్నామని తెలిపారు. ఎప్పటిలాగే కొండపైన రాజగోపురం సమీపంలో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మీడియా ప్రతినిథులకు ఎదురయ్యే ఇబ్బం దులను సత్వరం పరిష్కరించేలా సమన్వయానికి సమాచార శాఖ అధికారులను లైజనింగ్ అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుండ రాత్రి 9 గంటల వరకు, తిరిగి అప్పటి నుండి ఉదయం 7గంటల వరకు మూడుషిఫ్టులలో సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది, విధుల్లో ఉండేలా ప్రతిపాదనలు రూపొందించామన్నారు.

**లోటుపాట్లను సరిచేసుకుంటూ ముందుఉ: సిపి రాజశేఖరబాబు:** సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ గతేడాది ప్రింట్ మీడియాలో ప్రచురితమైన కథనాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గతఉత్సవాలలో ఎక్కడైతే లోటుపాట్లు జరుగుతున్నాయి అనేది మీడియా ప్రతినిథులు కథనాల ద్వారా తెలియ చేశారో అటువంటివి పునరావృతం కాకుండా చూసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామ న్నారు. ఈ సమావేశంలో డిసిపిలు, ఏబిటీఎస్ ఉదయరాణి, ఎం.కృష్ణమూర్తి నాయుడు, అడిషనల్ డిసిపి జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాలు పిండుతూ పరలోకానికి ఆలుమగలు

## రెప్పపాటులో 4 ప్రాణాలను బలిగొన్న ఒక్క పిడుగు దెబ్బ

## గోరంట్ల మండలం దిగువపల్లి తాండాలో ఘటన

## సంఘటనా స్థలాన్ని పరిశీలించిన గోరంట్ల సిఐ శేఖర్

## మృతులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు, పాడి ఆవులకు రూ.35 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి సవితమ్మ

**గోరంట్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ప్రకృతి చూపిన ప్రకోపానికి నిండు ప్రాణాలు బలైబాధిత కుటుంబం పాలిట పిడుగుపాటు శాపమై ఆ ఫ్యామిలీని చిన్నాభిన్నం చేసిన ఘటన ఆ గిరిజనతాండాలో విషాదాన్ని నింపింది. ఈ సంఘటన గోరంట్ల మండలం దిగువగంగం పల్లితాండాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. దశరథ్‌నాయక్ (45), దేవిబాయి (42) దంపతులు తమ కుటుంబ జీవనం కోసం పాడి ఆవులను పెంచుకుంటున్న నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున పాడి ఆవుల నుండి పాలు సేకరించే నిమిత్తం దంపతులిద్దరూ ఆవు నుండి పాలు పిండుతుండగా ఒక్కసారిగా వర్షం మొదలైన నేపథ్యంలో విపరీతమైన శబ్దంతో ఆ దంపతుల సమీపంలో పిడుగు పడడంతో షాక్‌కు గురై ఆ దంపతులతో పాటు రెండు పాడి ఆవులు సైతం అక్కడికక్కడే మృత్యువాతపడిన సంఘటన ఆ తాండాలో తీవ్ర విషాదాన్ని నింపింది. వారితో పాటు తమ కుమారుడైన జగదీశం సైతం ఈ షాక్‌కు గురై విషమ పరిస్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనతో మృతులిద్దరూ కొన ఊపిరితో వున్నారన్న అనుమానంతో గ్రామస్తులు హుటాహుటిన వారిని పెడపల్లికి తరలించగా అప్పటికే ఇరువురు మృతి చెందినట్లు నిర్ధారణ కావడంతో తిరిగి వారిని స్వగ్రామానికి తీసుకొచ్చారు. సమాచారం తెలుసుకున్న గోరంట్ల సిఐ శేఖర్ అక్కడికి చేరుకుని జరిగిన సంఘటనపై వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సంఘటనపై స్పందించిన రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ ఆ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతులకు ఒక్కొక్కరికి 4 లక్షల చొప్పున పాడి ఆవులకు ఒక్కొక్కదానికి 35 వేల రూపాయల చొప్పున పరిహారం అందచేస్తామని హామి ఇస్తూ ఆ కుటుంబానికి మంత్రి సవితమ్మ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. బాధిత కుటుంబాన్ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బాచన్నపల్లి బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, ఉత్తమరెడ్డి, మాజీ సర్పంచు నరేష్, తదితరులు పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.

# రూ.250 స్టాంప్‌ను ఆవిష్కరించిన బార్ కౌన్సిల్

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ న్యాయవాదులు, వారి గుమస్తాల సంక్షేమ నిధి కోసం ఏపీ బార్ కౌన్సిల్ రూ.250 సింగిల్ స్టాంప్‌ను ఆవిష్కరించింది. న్యాయస్థానాల్లో దాఖలు చేసే వకాలత్‌లు/మెమో ఆఫ్ అప్పీయరెన్స్‌లపై ఈ స్టాంప్‌ను అంటించాలని జిల్లాల్లోని వివిధ బార్ అసోసియేషన్లు, న్యాయవాదులను కోరింది. ఏపీ బార్ కౌన్సిల్ కార్యాలయంలో చైర్మన్ నల్లారి ద్వారకానాథరెడ్డి వైస్ చైర్మన్ సిరిపురపు కృష్ణమోహన్, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ కౌన్సిల్ కార్యదర్శి బి.పద్మలత రూ.250 స్టాంప్‌ను ఆవిష్కరించారు. ద్వారకానాథరెడ్డి మాట్లాడుతూ ఈ స్టాంపు విక్రయం ద్వారా వచ్చిన సొమ్మును న్యాయవాదులు, వారి గుమస్తాల సంక్షేమం కోసం వినియోగిస్తామని తెలిపారు.

# తిరుమల లడ్డూ కల్తీపై నిగ్గు తేల్చాలి

## భక్తిభావం ఉన్న వారినే టిటిడి బోర్డు మెంబర్లుగా నియమించాలి: సినీనటుడు సుమన్

**గుంతకల్లు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** తిరుమల లడ్డు కల్తీపై నిగ్గు తేల్చాలని సినీనటుడు సుమన్ అన్నారు. కల్తీకి పాల్పడిన వారిని ఉగ్రవాదుల తరహాలో శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం గుంతకల్లు పట్టణంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీవెంకటేశ్వరస్వామికి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు వున్నారని ఇలాంటి చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. ఏ మతంలోనైనా సరే ప్రసాదాలను కల్తీ చేయడం ఘోరమైన తప్పిదమన్నారు. టిటిడి బోర్డు మెంబర్లుగా నియమించేవారిని పార్టీలకు అతీతంగా దైవభక్తి వున్న వారిని నియమించాలన్నారు. ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో టిటిడి బోర్డుతో పాటు ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించాలన్నారు. ఒక్కసారి అనుమానం వచ్చినప్పుడు నివృత్తి చేయాల్సిన బాధ్యత పాలకమండలిపై




ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న సినీ నటుడు సుమన్

వుందన్నారు. తాను వెంకటేశ్వరస్వామి పాత్ర చేశానని ఆ పవిత్రత ఏమిటో నాకు తెలుసన్నారు. ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు చేస్తున్నారని ఇలాంటి చర్యలకు పాల్పడేవారికి రెండేళ్ల పాటు కఠినశిక్షపడేలా చట్టాలు తీసుకరావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈ కల్తీ లడ్డు వ్యవహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి బాధ్యులను శిక్షించాలన్నారు. అనంతరం ఆయన ప్రసిద్ధ శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు, వేదపండితులు స్వాగతం పలికి స్వామివారి ఫోటోతో పాటు శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందచేశారు.

# విజయవాడలో విషాదం

## ఇద్దరు పిల్లలతో సహా కాల్వలో దూకిన మహిళ

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో విషాదం చోటు చేసుకుంది. విజయవాడ స్క్రూ బ్రిడ్జి వద్ద ఇద్దరు పిల్లలతో కలిసి ఓ మహిళ బందర్ కాలువలో దూకింది. గమనించిన స్థానికులు ఏడాది వయసు ఉన్న చిన్నారిని బయటకు తీశారు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చిన్నారి మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు మహిళ మరో చిన్నారి కోసం కాల్వలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఐరిస్ హాజరు

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల హాజరు పెంచే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విద్యాసంస్థల్లోచదివే విద్యార్థులకు ఐరిస్ హాజరు నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సులు చదివే విద్యార్థులందరికీ అమలు చేయాలని ఆదేశాలు జారీచేసింది. ఎంతమంది తరగతులకు హాజరవుతున్నారు? ఎంతమంది రెగ్యులర్‌గా కళాశాలకు వస్తున్నారు? అనే విషయాలను తెలుసుకునేందుకు ఐరిస్ హాజరును తీసుకువస్తోంది. గతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఈ విధానంలో విద్యార్థుల హాజరు నమోదుచేసినా ఇటీవల దీన్ని నిలిపివేశారు. ప్రైవేటులో ఎలాంటి వివరాలూ ఉండటం లేదు. దీంతో అన్నింటికీ ఐరిస్ హాజరు అమలు చేయాలని నిర్ణయించింది. యాప్ ద్వారా ముఖ గుర్తింపు హాజరు నమోదు చేయనుంది. ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చేరుతున్నవారిలో దాదాపు 40% మంది మధ్యలో ఆపేస్తున్నారు. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో ఉత్తీర్ణత 57% గా ఉంటోంది. ఎంబీఏ లాంటి కోర్సుల్లో 52% మంది ఉత్తీర్ణులవుతున్నారు. దీనిలో మార్పు తీసుకొచ్చేందుకు విద్యార్థులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం విద్యార్థుల ఐరిస్ హాజరును జ్ఞానభూమి పోర్టల్‌కు అనుసంధానం చేయనుంది. విద్యార్థుల ఐరిస్‌ను ఒకసారి యాప్‌లో ఆప్‌లోడ్ చేప ఆ వివరాలు మూడేళ్ల వరకు అందుబాటులో ఉంటాయి. తరగతిలో యాప్‌ఆన్ చేసి, విద్యార్థి వద్ద పెడితే వివరాలు ప్రత్యక్షమవుతాయి. వాటిని ఓకే చేస్తే హాజరు నమోదు పూర్తవుతుంది. ఒకేసారి ముగ్గురు, నలుగురి హాజరు నమోదుచేసేలా ప్రభుత్వం యాప్‌ఉ తీసుకొస్తోంది. బోధన రుసుముల చెల్లింపునకు 75% హాజరు ఉండాలనే నిబంధన కారణంగా విద్యార్థులకు ఆ స్థాయిలో హాజరు ఉండేలా ప్రైవేటు యాజమాన్యాలు చూస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. ఐరిస్ హాజరుతో బోదన రుసుముల చెల్లింపుల్లోనూ కచ్చితత్వం వస్తుంది. సక్రమంగా చదువుకునే వారికే చెల్లింపులు జరుగుతాయి.

# రోడ్డు ప్రమాదంలో తెగి పడిన బాలుడి కాలు

**గుడ్లూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం అడవిరాజుపాలెం ఎస్సీ కాలనీకి చెందిన గౌడ్ పేరు అశోక్ చక్రవర్తి(13) అనే బాలుడు బంధువులు స్నేహితుల తోటి రామాయపట్నం పోయి విహారయాత్ర ముగించుకుని తిరిగి గుడ్లూరు నుంచి రాజుపాలెం వెళ్తుండగా మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ట్రాక్టర్ వెనుక వైపు ఉండే నాగేలు తగిలి కాలు తెగి కిందిపడిపోయింది. దీంతో క్షతగాత్రున్ని 108 అంబులెన్స్ ద్వారా కావలికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు వైద్యులు సలహా మేరకు చెన్నై తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంపై విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

వార్త


విచారణకు భయపడి పారిపోయే వ్యక్తి తన నేరాన్ని తనకు తానుగా అంగీకరించినట్లే.

-వైరస్

# అధ్యక్ష ఎన్నికల్లో సైబర్ గూఢచర్యం!

అమెరికా అధ్యక్ష ఎన్నికలు రోజురోజుకూ కొత్త కొత్త ప్రచారాలతో రంగులు మారుతున్నాయి. అటు రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్, ఇటు డెమొక్రాట్ల అభ్యర్థి కమలా హ్యారిస్‌లు ప్రచారంలో పోటీపడుతుంటే కమలా దూకుడుకు కళ్లెం వేసేందుకు రిపబ్లికన్ అభ్యర్థి కొత్తకొత్త వ్యూహాలు అనుసరించాల్సి వస్తోంది. ఎన్నికల ప్రచారం సంగతి అటుంచితే ఈసారి ఎన్నికల ప్రక్రియలో ఇతర దేశాల జోక్యం పెరిగిందంటూ రిపబ్లికన్ అభ్యర్థి చేస్తున్న వాదనలు ఇప్పుడు ఎన్నికలను ప్రభావితం చేస్తున్నాయి. తన ప్రత్యర్థిని గెలిపించేందుకు ఇరాన్ హ్యాకర్లు ఆదేశ రివల్యూషనరీ గార్డ్స్ తరపున రంగంలో ఉన్నారని, ఇరాన్ తనను హత్య చేసేందుకు సైతం కుట్రలు చేస్తోందన్న ప్రచారం తెరపైకి తెచ్చారు. ఇప్పటికే రెండు పర్యాయాలు హత్యాప్రయత్నాల నుంచి తప్పించుకోగలిగిన ట్రంప్ ఇప్పుడు విదేశీ శక్తుల ప్రమేయంపై ఎక్కువ కలవరపడుతున్నట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల్లో కూడా రిపబ్లికన్లను ఓడించేందుకు డెమొక్రాట్లకు లబ్ధి చేకూర్చేందుకు రష్యా వేగులు పని చేసారని ట్రంప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. అదే రీతిలో వచ్చే నవంబరులో జరిగే ఎన్నికల్లో కూడా తన ప్రత్యర్థులకు మేలు కలిగే విధంగా చైనా, ఇరాన్, రష్యా దేశాలు పనిచేస్తున్నాయంటూ కొత్త ప్రచారానికి ట్రంప్ శ్రీకారం చుట్టారు. సహజంగానే అమెరికా ఇతర దేశాల ఎన్నికలపై ఆసక్తి చూపిస్తుంటుంది. ఆ దేశ నిఘా వ్యవస్థ ఎన్నికలు జరిగే దేశాల్లోని పార్టీల వ్యవహారశైలి, ఆపార్టీ తీరుతెన్నులు అమెరికాకు లబ్ధి చేకూర్చే అంశాలు వంటి వాటిని సేకరిస్తుంది. అదే రీతిలో రష్యా, చైనా దేశాలు కూడా ఇప్పటివరకూ ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నాయని, తాజాగా ఇప్పుడు ఇరాన్ కూడా అందుకు తోడయిందని ట్రంప్ చేస్తున్న వాదనల్లో ఎంతమేరకు బలం ఉందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ అనుమానించడానికి కారణాలు కూడా లేకపోలేదు. 2020లో ఇరాన్‌లో అత్యంత ప్రభావశీలురైన నాయకుల్లో ఒకరైన టాప్ జనరల్ ఖాసిం సులేమానీని ఇజ్రాయిల్ సాయంతో మట్టుబెట్టింది అమెరికాయే అని అందరికీ తెలిసిందే. సులేమాని హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలన్న లక్ష్యంతో అప్పటి నుంచే ఇరాన్ నిఘా సంస్థల రకరకాల ముసుగులో అమెరికాలో తిష్టవేసారని ట్రంప్ అభియోగం. అంతేకాకుండా తనకు ఇంటెలిజెన్స్ కమ్యూనిటీకి చెందిన అనేక మంది ఇరాన్ తనను హత్య చేసేందుకు కుట్రలు చేస్తోందని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాయని కూడా ట్రంప్ తన ప్రచారంలో అన్ని చోట్లా చెప్పుకుంటూ వస్తున్నారు. అమెరికా ప్రభుత్వ ఉన్నత స్థాయిలోని అధికారులు సైతం ఈ ముప్పును కొట్టిపారేయలేకపోతున్నారు. ఈ వాదనకు మరింత బలం చేకూరుస్తూ ఇరాన్‌కు చెందిన ముగ్గురిపై అభియోగాలు కూడా అమెరికా ఏజెన్సీలు కేసులు నమోదు చేసాయి. ఏడుగురు ఇరాన్ జాతీయులపై ఆంక్షలు కూడా విధించారు. సైబర్ గూఢచర్యానికి సంబంధించి వీరు అమెరికాలో తిష్టవేసి ప్రచారానికి సంబంధించిన కీలక పత్రాలను తస్కరించి తమ దేశాలకు పంపిస్తున్నారని, అలాగే ప్రత్యర్థులకు సైతం చేరవేస్తున్నట్లు దర్యాప్తు అధికారుల అభియోగాలు. ఇప్పటికే చైనా, రష్యాలు అమెరికా ఎన్నికల్లో జోక్యం చేసుకుంటున్నాయన్న ఆరోపణలు న్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు ఇరాన్‌పైనా అమెరికా ఆరోపణలు చేస్తోంది. సైబర్ గూఢచర్యం కింద కీలక పత్రాలను దొంగిలించి ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న ముఖ్య వ్యక్తులకు పంపించారని ప్రాసిక్యూటర్ల అభియోగం. జోబైడెన్‌తోపాటు ప్రస్తుత అభ్యర్థి కమలా హ్యారిస్‌కు అందించారని ట్రంప్ తరపు న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. స్పియర్ ఫిషింగ్, సోషల్ ఇంజినీరింగ్ టెక్నిక్‌లు వంటి అనేక వ్యవస్థలతో ఈ గూఢచర్యం సాగిస్తున్నట్లు ట్రంప్ ఏజెన్సీలు ఆరోపిస్తున్నాయి. అమెరికా ఉన్నతాధికారులు, రాజకీయ ప్రచారంతో సంబంధం ఉన్న వ్యక్తుల ఖాతాలను హ్యాక్ చేయడం వీరి ప్రధాన కర్తవ్యం. ఈ ఆరోపణలకు తోడు ప్రముఖ సర్చింజన్ గూగుల్ సైబర్ సెక్యూరిటీ విభాగం కూడా ఇరాన్ నుండి వచ్చిన హ్యాకర్లు ముందు జోబైడెన్ ప్రచారాన్ని కూడా హ్యాక్ చేసేందుకు యత్నించారని ప్రకటించింది. ట్రంప్ చేస్తున్న ఆరోపణలకు ఈ సంస్థ సెక్యూరిటీ విభాగం చేసిన ఆరోపణలు తోడవడంతో కేవలం డొనాల్డ్ ట్రంప్ పైనే ఇరాన్ సైబర్ గూఢచర్యం చేస్తోందా లేక బరిలో ఉన్న ఇతర అభ్యర్థులపైనా చేసిందా అన్నది నిర్ధారణ కావాల్సి ఉంది. విదేశీ ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం అనేది నిజానికి అమెరికా నుంచే వ్యాపించింది. తనకు సానుకూలం కాని దేశాల ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం, ప్రత్యర్థులు ఎన్నికైతే ఈ ఎన్నికలను తాము గుర్తించడం లేదని ప్రకటించడం వంటివి చేయడం అమెరికాకు అలవాటే. ఇప్పుడు అదే పద్ధతిని తన శత్రుదేశాలు అనుసరిస్తుండటంతో అమెరికాకు సుతరాము మింగుడు పడటం లేదు. అందుకే ఇప్పుడు ఈ మూడు దేశాలపైనా అమెరికా నిప్పులు కురిపిస్తున్నదనే చెప్పుకోవాలి. గతంలో అమెరికాపై అటు పాకిస్థాన్, ఇటు బంగ్లాదేశ్, వెనిజులా వంటి దేశాలు తమ దేశ ఎన్నికల్లో జోక్యం చేసుకుని కుట్రలు చేస్తోందని అమెరికా ఆరోపణలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అన్నట్లు ఇప్పుడు అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈ మూడు దేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉన్న అంశాలుగా పరిణమించాయని సైబర్ గూఢచర్య సంఘటనలు తేటతెల్లం చేస్తున్నాయి. ఇపుడు ఈ గూఢచర్యం నుంచి ట్రంప్ బయటపడతారో లేదో తెలియదు కాని ఆయనకు ఓటమి భయం మాత్రం వెంటాడుతున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ముందు ఇతరులు చెప్పేది మారు మాట్లాడకుండా వినడం అలవాటు చేసుకోవడం మంచి లక్షణం.



ఫ్రాన్సిస్ బేకన్

ఎక్కువగా చదవడం కాదు, ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్టతను సాధించగలడు.



వర్డ్స్‌వర్త్

# సమస్యల్ని పక్కదారి పట్టించడానికే జమిలి ఎన్నికలు!

**జమిలి ఎన్నికల విధానాన్ని అనుసరించడం అంటే ప్రజాస్వామ్య మౌలిక తత్వానికి వ్యతిరేకమే అవుతుంది. సార్వభౌమాధికారం ప్రజలకు లేకుండా ఎన్నికలను కేవలం ఒక ప్రక్రియలా, తంతులా భావించినట్టుఅవుతుంది. ఈ పద్ధతి అనుసరించడం ప్రజల బాధ్యత కేవలం అయిదేళ్లకు ఒకసారి ఓటు వేయడానికే పరిమితం చేసి ఆ తరువాత ప్రజలకు ఏ పాత్రా లేకుండా చేయడమే అవుతుంది. ఆ తర్వాత వ్యవహారం అంతా కార్యనిర్వాహక వర్గం చేతిలోనే ఉంటుంది. క్రియాశీలంగా ఉండే ప్రజలు అయిదేళ్ల పాటు వేచి ఉండలేరు అని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ప్రజా ఉద్యమాలతో పాటు రాష్ట్రాలలో మామూలు పద్ధతుల్లో ఎన్నికలు జరుగుతూ ఉంటే ప్రజాస్వామ్య భావాలు వ్యక్తం చేయడానికి వీలుంటుంది. నిజానికి ఎన్నికల నిర్వహణ అంటే ప్రజల కార్యకలాపాల, అభిప్రాయాల వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వడమే. ప్రజాస్వామ్య మనుగడకు ఇది అవసరం.**

ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ తీవ్ర వివాదాస్పదమైన జమిలి ఎన్నికల దిశగా కీలక అడుగువేసింది. దీని అమలుతీరుపై ఎన్నో సందేహాలు ఉన్నా ఇదేదో చాలా సింపుల్ వ్యవహారంగా కేంద్రం భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. వాస్తవానికి మీడియాతో మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ పదవీ కాలంలోనే జమిలి ఎన్నికలను అమల్లోకి తీసుకొస్తామని ప్రకటించారు. ఆ మరుసటి రోజే కేంద్రం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫారసులను ఆమోదించింది. అయితే ఇక్కడ సందేహమేమంటే జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు ఐదు రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాలి అని 2018లో లా కమిషన్ ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించిన పలు సవరణలు చేయాలని ఇదే బిజెపి ప్రభుత్వానికిఆనాడు సూచించింది. వాటిని ఒకసారి పరిశీలిస్తే ఆర్టికల్ 356 రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేసే అధికారం కేంద్రానికి ఉన్నది. రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ యంత్రాంగం విఫలమైనప్పుడు మాత్రమే ఈ ఆర్టికల్‌ను ఉపయోగించి కేంద్రం ఈ చర్యకు దిగాల్సి ఉంటుంది. ఒకవేళ వేరే సందర్భంలో చట్టసభ రద్దుకు నిర్ణయిస్తే అది రాజ్యాంగ విరుద్ధమే అనిపించుకొంటుంది. ఆర్టికల్ 172(1) ప్రకారం అసెంబ్లీ కాలవ్యవధి ఐదేండ్లుగా కొనసాగుతుంది. అత్యయిక స్థితిలో తప్పించి అసెంబ్లీ కాలవ్యవధిని మరే ఇతర సందర్భాల్లో పొడిగించకూడదు. సభ తొలిసారిగా సమావేశమైన నాటి నుండి కాల పరిమితి మొదలవుతుంది. ఆర్టికల్ 324 ప్రకారం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ,రాజ్యసభ, శాసనసభ, శాసన మండలి ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో జరుగుతాయి. సమయానుసారం, రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఈ ఎన్నికలు జరుగుతాయి. పార్లమెంట్, శాసనసభ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలంటే చట్టసభ కాల వ్యవధిని సహేతుక కారణాలతో సవరించాల్సిఉంటుంది. ఆర్టికల్ 83(2) ప్రకారం ప్రజా తీర్పుతో కొలువుదీరిన లోక్‌సభ కాలవ్యవధి ఐదేండ్లు. ప్రత్యేక సందర్భాల్లో మినహాయించి దిగువ సభను రద్దు చేయడానికి వీలులేదు. ఆర్టికల్ 83 ప్రకారం పెద్దల సభ కాలపరిమితికి సంబంధించి ఆర్టికల్ 83 సూచిస్తుంది. దీంతో పాటు రాజ్యాంగంలోని 2, 3 చాప్టర్స్, పార్ట్-15లోని పలు అంశాలను, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని కొన్ని నిబంధనలను జమిలి బిల్లు కోసం సవరించాల్సి ఉంటుంది. మరి ఇన్ని సవరణలు చేయాల్సిన బిజెపికి ఇప్పుడు లోక్‌సభలో సొంతంగా ఉన్నవి 240 సీట్లు మాత్రమే. అసలు సొంతంగా ప్రభుత్వాన్నే ఏర్పాటు చేసుకోలేని స్థితిలో టిడిపి, జెడియు, ఎల్‌జెపి (రాంవిలాస్) వంటి పార్టీల మద్దతు ఆధారంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అలాంటప్పుడు మరి ఈ జమిలి ఎన్నికలకు ఈ పక్షాలు మద్దతు ఇస్తాయా లేదా అన్నది ప్రశ్నార్థకం. అయితే బిజెపి మాత్రం ఈ విషయంలో ఎన్డీయే పక్షాలన్నీ బిజెపికి మద్దతుగా ఉన్నాయని, ఈ సంస్కరణల ప్రక్రియ తమకు

**నాదెండ్ల శ్రీనివాస్**

తగినంత సంఖ్యాబలం ఉన్నదని చెబుతున్నది. కేంద్రం భావిస్తున్నట్టు 2029 ఎన్నికల నాటికి జమిలి ప్రక్రియ అమల్లోకి రావాలంటే అందుకు ఏర్పాట్లు ఇప్పటి నుంచే మొదలు పెట్టాల్సి ఉంటుంది. అంటే లోక్‌సభ, అసెంబ్లీల కాలపరిమితులను పార్లమెంటు సవరించిన తర్వాత అనేక రాష్ట్రాల అసెంబ్లీలు తమ కాలపరిమితికంటే ముందే 2029లో రద్దవుతాయి. అప్పుడు వాటికి 2029లోక్‌సభ ఎన్నికలతోపాటే పోలింగ్ నిర్వహిస్తారు. గత ఏడాది 2023లో పది రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అవి మళ్లీ 2028 నాటికి ఎన్నికలకు వెళతాయి. అప్పుడు 2028లో ఏర్పడే కొత్త ప్రభుత్వాల పదవీకాలం సుమారుగా ఏడాదికి అటూ ఇటూగా మాత్రమే ఉంటుంది. వాటిలో హిమాచల్‌ప్రదేశ్,




మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ ఉన్నాయి. ఇకపోతే ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు మళ్లీ2027లో నిర్వహిస్తారు. అంటే 2027లో ఆ రాష్ట్రాల్లో ఏర్పడే కొత్త ప్రభుత్వాలు సుమారు రెండేళ్లే అధికారంలో ఉంటాయి. ఇక పశ్చిమబెంగాల్, తమిళనాడు, అసోం, కేరళ అసెంబ్లీ ఎన్నికలు 2026లోనే నిర్వహించనున్నందున వాటి పదవీకాలం మూడేళ్లకు పరిమితమవుతుంది. కాబట్టి ఇప్పుడు లోక్‌సభ, రాజ్యసభల్లో బిజెపికి ఉన్న సంఖ్యాబలం రీత్యాకీలక బిల్లులు ఆమోదం పొందడంలో ప్రతిపక్షాలనుండి తీవ్ర వ్యతిరేకతను మోడీ ప్రభుత్వం ఎదుర్కొంటుంది. ఎందుకంటే జమిలి ఎన్నికలను ప్రతిపక్షాలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. ఎందుకంటే ఇది అంతిమంగా అధ్యక్ష పాలనకు దారి తీసి సమాఖ్య స్ఫూర్తినే దెబ్బతీసే అవకాశం ఉన్నది. కాబట్టి వాస్తవంగా ఇప్పుడు కావాల్సింది ఒకేసారి ఎన్నికలు కాదు. ప్రజాస్వామ్యం మరింతగా వర్ధిల్లే విధంగా, ధన ప్రలోభాలను గణనీయంగా తగ్గించి, ప్రజాభిప్రాయానికి చట్టసభల్లో తగు ప్రాతినిధ్యం లభించేందుకు ఉన్నంతలో మెరుగైన దామాషా పద్ధతి ఎన్నికల సంస్కరణలు కావాలి. అమెరికాలో అయితే దేశాధ్యక్ష ఎన్నికల్లో 50రాష్ట్రాల్లో రెండు చోట్ల తప్ప మిగిలినచోట్ల మెజారిటీ ఓట్లు తెచ్చుకున్న పార్టీకి అధ్యక్షుడిని ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజీ ప్రతినిధులను మొత్తంగా కేటాయిస్తారు. కానీ మన దేశంలో నియోజకవర్గాల ప్రాతిపదిక విధానంలో డబ్బున్నపార్టీలే ప్రాతినిధ్యం పొందగలుగుతున్నాయి. కొన్ని పార్టీలకు వచ్చిన ఓట్ల మేరకు ప్రాతినిధ్యం ఉండటం లేదు. దామాషా ప్రాతినిధ్య విధానంలో డబ్బుతో ఓట్లు కొన్నప్పటికీ అలాంటివారు ఎన్నికయ్యే అవకాశం ఉండదు కనుక ఎవరూ డబ్బు పెట్టరు. నిజమైన ప్రజాభిప్రాయం వెల్లడి కావటానికి అవకాశాలు ఎక్కువ. ఇప్పుడు అధికారమే పరమావధిగా ఉన్న పార్టీలు, వ్యక్తులు డబ్బున్న వారికే పెద్దపీట వేస్తూ అధికారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. అందుకే ఏ పార్టీకి ఎంత శాతం ఓట్లు వస్తే అన్ని సీట్లు కేటాయించే దామాషా ప్రాతినిధ్యం గురించి ఒక్క వామపక్షాలు తప్ప మిగిలిన పార్టీలేవీ మాట్లాడవు. తరచూ ఎన్నికల వలన ప్రభుత్వాలు దీర్ఘకాలిక విధానాలను రూపొందించే అవకాశాలకు ఆటంకం కలుగుతుందని, ఒకేసారి ఎన్నికలు జరిగితే ఇలాంటి అవకాశం ఉండదనేది కేంద్రంలో బిజెపి వాదన. పాలకులు మారినా లక్ష్యాల నిర్దేశం, పథకాలు కొనసాగేందుకు ఏర్పాటుచేసిన ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసిన పెద్దలు దీర్ఘకాలిక విధానాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం, జనాన్ని తప్పుదారిపట్టించే వ్యవహారమే. అభివృద్ధి, ఖర్చు తగ్గించాలనే పేరుతో ప్రజాస్వామిక సూత్రాలకే విఘాతం కలిగించే ప్రతిపాదనను ముందుకు తెస్తున్నారు. ఇది ఫెడరల్ సూత్రాలకు, రాజ్యాంగ మౌలిక స్వభావానికే విరుద్ధం. ఇది ఏక వ్యక్తి ఆధిపత్యానికి దారి తీస్తుంది. అందువలన ఇది ఇక్కడికే పరిమితం అవుతుందన్న హామీ ఏముంది? పాలకపార్టీ, అధికార యంత్రాంగంలో జరుగుతున్న ఈ చర్చ, కదలికల కారణంగానే అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు తమ జాగ్రత్తలు తాము చేసుకుంటున్నాయి. దేశ అభివృద్ధి, ప్రయోజనాల గురించి తమకు తప్ప మరొకరికి పట్టవని, అలాగే దేశభక్తి ఇతరులకు లేనట్లుగా, దేశద్రోహులకు మద్దతు ఇస్తున్నట్లు గత 10 సంవత్సరాలుగా ఒక పథకం ప్రకారం ప్రచారం చేస్తున్నారు. కానీ జమిలి ఎన్నికల విధానాన్ని అనుసరించడం అంటే ప్రజాస్వామ్య మౌలికతత్వానికి వ్యతిరేకమే అవుతుంది. సార్వభౌమాధికారం ప్రజలకు లేకుండా ఎన్నికలను కేవలం ఒక ప్రక్రియలా, తంతులా భావించినట్టుఅవుతుంది. ఈ పద్ధతి అనుసరించడం ప్రజల బాధ్యత కేవలం అయిదేళ్లకు ఒకసారి ఓటు వేయడానికే పరిమితం చేసి ఆ తరువాత ప్రజలకు ఏ పాత్రా లేకుండా చేయడమే అవుతుంది. ఆ తర్వాత వ్యవహారం అంతా కార్యనిర్వాహక వర్గం చేతిలోనే ఉంటుంది. క్రియాశీలంగా ఉండే ప్రజలు అయిదేళ్ల పాటు వేచి ఉండలేరు అని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ప్రజా ఉద్యమాలతో పాటు రాష్ట్రాలలో మామూలు పద్ధతుల్లో ఎన్నికలు జరుగుతూఉంటే ప్రజాస్వామ్య భావాలువ్యక్తం చేయడానికి వీలుంటుంది. నిజానికి ఎన్నికల నిర్వహణ అంటే ప్రజల కార్యకలాపాల, అభిప్రాయాల వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వడమే. ప్రజాస్వామ్య మనుగడకు ఇది అవసరం. జమిలి ఎన్నికల ప్రతిపాదనను ముందుకు తోయడం అంటే జనాభిప్రాయ వ్యక్తీకరణకు అవకాశం లేకుండా చేయడమే. ●

# ‘సెమి రెసిడెన్షియల్’ ఏర్పాటు అవసరం

**కొలిపాక వెంకన్న**

పూర్వం ఆశ్రమ పాఠశాలలో గురువుల వద్ద విద్యార్థులు విద్యను అభ్యసించేవారు. గతంలో దళిత విద్యార్థులను నిరక్షరాస్యత వాతావరణం నుంచి బడి వాతావరణంలోకి రప్పించడానికి సంక్షేమ హాస్టల్స్‌ను ప్రారంభించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టలలో ఉంటూ పాఠశాలకు వెళ్లే విధంగా ఉండేవి. హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు తదానంతరం గురుకులాలుగా రూపాంతరం చెందినవి. గురుకులాలు అనేవి ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, జనరల్ అని విధంగా ఉండేది. గత ప్రభుత్వం కేజి టు పిజి కార్యక్రమంలో 700పైగా గురుకులాలను ప్రారంభించింది. మౌలిక సౌకర్యాలైన మరుగుదొడ్ల నిర్మాణం, ఆట స్థలాలు, సొంత భవనాలు, ఫ్యాన్లు సీసీ కెమెరాలు,కాంపౌండ్ వాల్స్, ఫర్నిచర్, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ఏర్పచడంలో విఫలమైంది. ఇప్పటికీ సుమారు 700పైగా అద్దె భవనాలలో గురుకులాలు నడుస్తున్నాయి. గురుకుల పాఠశాలలంటే క్యాంపస్‌లో అన్ని సౌకర్యాలు ఉండి విద్యార్థులు, ఉపాధ్యాయులు బయట నుండి రాకుండా క్యాంపస్ ఆవరణలో ఉండే విధంగా చూడాలి. కానీ ఇప్పుడు ఉన్న గురుకుల పాఠశాల ఆ విధంగా లేవు. అందుకే ఇన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గురుకుల పాఠశాలలో తరచూ జరుగుతున్న పలు సంఘటనలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కలవరపెడుతున్నాయి. పాము కాట్లకు లోనవడం, ఎలుకలు కరవడం, కాంపౌండ్ వాల్స్ లేక, పిల్లలు పారిపోవడం, అన్నంలో పురుగులు రావడం, ప్రభుత్వాలు తగిన సౌకర్యాల కల్పనలో ఆశించినంతగాలేవు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని అకారణంగా సస్పెండ్ చేస్తూ వాళ్ల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి. ఉపాధ్యాయులను కేవలం టీచింగ్‌కే పరిమితం చేయకుండా నాన్ టీచింగ్ పనులైన డిప్యూటీ వార్డెన్, సూపర్వైజర్, కేర్ టేకర్, నైట్ స్టే డ్యూటీలు, హాలిడే డ్యూటీలు, టైం టేబుల్ మార్చుడం మొదలగు డ్యూటీలతో శారీరక, మానసిక, ఒత్తిడితో ఉపాధ్యాయులు సతమతవుతున్నారు. భారతదేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా కేవలం తెలంగాణలో మాత్రమే ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీ జనరల్ అనే కులాల పేరుతో గురుకులాలు ఉండడం సమాజంలో విద్యార్థుల అంతరాన్ని పెంపొందిస్తుంది. దీన్ని రూపుమాపుటకు అన్ని విద్యాసంస్థలను ఒకే గొడుకు కిందకుతీసుకువచ్చి, సమాజంలోని అన్ని సామాజికవర్గాలను ఒకే చోటుకి తెచ్చి విద్యను అందించవలసిన తక్షణ అవసరం ఎంతైనా ఉన్నది. దానిలో మార్పులు సంస్కరణలు తప్పక తీసుకురావాల్సిఉంది. సెమీ రెసిడెన్షియల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇంటి వద్ద నుండే బస్సు సౌకర్యాన్ని కల్పించాలి. నేడు విద్యకు మంచి వాతావరణ పరిస్థితులను కల్పించవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. కానీ ఉపాధ్యాయులు విద్యార్థులు మానసిక ఒత్తిడితోఉండడం సమాజానికి అంత శ్రేయస్కరంకాదు. ప్రభుత్వం వాటిని కల్పించడంలో శ్రద్ధను కనపరిచి మంచి సమాజాన్ని నెలకొల్పాలి. పిల్లలు, తల్లిదండ్రులు పర్యవేక్షణలో మూడో తరగతి నుండి 12వ తరగతి వరకు ఇంటి వద్ద ఉండడం వల్ల వాళ్లకు మంచి చెడుల మధ్య తేడాలను చెప్పి తగు క్రమశిక్షణత మెలిగేవిధంగా తల్లిదండ్రులు వారి పిల్లల్ని తీర్చిదిద్దుతారు. కుటుంబ బాంధవ్యాలు బలపడతాయి. గురుకులాల వద్ద తల్లిదండ్రులు తమపిల్లలను చూసి వెళ్లే సందర్భంలో జైలు వాతావరణాన్ని తలపిస్తుంది. వాళ్లు ఏడవడం, వీళ్లు ఏడవడం వంటి చాలా బాధాకరమైన సంఘటనలు కనిపిస్తాయి. వీటిని నివారించడానికి సెమి రెసిడెన్షియల్ విధానాన్ని తీసుకొచ్చి పిల్లలు ఇంటి వద్దనుంచే వచ్చేవిధంగా వాళ్లకు తగిన బస్సు సౌకర్యం కల్పించినట్లయితే పిల్లల్లో మానసిక ఒత్తిడినీ, తల్లిదండ్రుల్లో అభద్రతను తొలగించి నాణ్యమైన విద్యను, భోజన సదుపాయాలను కల్పించేలా ప్రభుత్వం తక్షణమే తగిన నిర్ణయాన్ని తీసుకోవాలి. కొఠారి కమిషన్ చెప్పిన విధంగా విద్యకుబడ్జెట్లో 20శాతం నిధులు కేటా యించాలి. విద్యను రాజకీయంగా కాకుండా సామాజిక కోణంలో ఆలోచించి వెంటనే తగు నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వ నిర్ణయాలు ఆలస్యం అయ్యే కొద్దీ ఒక తరం వెనుకపడుతుందని రాజ్యమేలే పెద్దలు గుర్తించాలి. ●

# ప్రజావాక్కు



## కించపరిచే వ్యాఖ్యలు తగదు!

**తిరుమల** లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడకంపై కొంత మంది అన్య మతస్తులు, నాస్తికుల ముసుగులో వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తున్నారు. కల్తీ జరిగితే ఏమైంది, ఎవరూ చనిపోలేదుగా అంటూ మీడియా ముందుకు వస్తున్నారు. ఇది భక్తులమనోభావాలకు సంబంధించిన అంశం. ఇందులో ఇతరుల జోక్యం వ్యాఖ్యలు సబబు కాదు. అయితే కొన్నిఛానళ్లు దుర్బుద్ధితో ఇటువంటి వారిని ప్రలోభ పెట్టి ప్రభుత్వంపై బురద జల్లడం, ప్రజల మధ్య ద్వేషభావం పెంచే వికృత విన్యాసాలకు తెరలేపాయి. ప్రభుత్వం ఇలా ఉద్దేశ్యపూర్వకంగా విద్వేషాలను పెంచుతున్నవారిపై చట్టపరమైనచర్యలుతీసుకోవాలి. అలాగే ఒక్కనెయ్యి మాత్రమే కాకుండా రాష్ట్రంలోని వివిధ దేవస్థానములు కొనుగోలు చేస్తున్న అన్ని వస్తువులపై పూర్తిస్థాయిలో పరీక్షలు జరపడానికి తగిన యంత్రాంగాన్ని, నాణ్యత పరీక్షలకు ఆధునిక పరికరాలతోప్రయోగశాలలను వెంటనే ఏర్పాటు చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## జీతాలు కట్..

**దెబ్బతగిలితే** కానీ నొప్పితెలియదన్నట్టు హిమాచలం నుండి ఒక బిల్ తయారుఅయింది. అదే పార్టీఫిరాయింపుల చట్టంను ప్రతిష్టతను పెంచేదిశగా చర్యలు చేపట్టింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల జీతాలు పెన్షన్‌కట్ చేయడం, ఇంతకుముందు తీసుకున్న పెన్షన్స్ కూడా కట్ చేయాలి అని నిర్ణయం చేయడం గొప్ప ముందడుగు. స్పీకర్లు ప్రభుత్వం చేతిలో తోలు బొమ్మలుగామారడం దానివల్ల సుప్రీంకోర్టు మేమే సుమోటుగా స్వీకరించి మేమేవిచారణ చేపడుతామని చెప్పడం పరిస్థితి తీవ్రతను అద్దంపడుతోంది.

-భారత అవినాష్,జనగామ

## హుందాగా వ్యవహరించాలి

**ఇటీవల** ప్రసార మాధ్యమాల్లో పాన్ మసాలా యాడ్స్ విపరీతంగా వస్తున్నాయి. సమాజంలో హోదా కలిగిన సెలబ్రిటీలు వీటిలో నటించడం చాలా బాధాకరం. వీటి వల్ల యువత పెడదారి పట్టే అవకాశం ఉంది. సమాజ హితంకోసం ప్రభుత్వ యంత్రాంగంవీటిని నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే సమయంలో డబ్బు కోసం ఇలాంటి వాణిజ్యప్రకటనల్లో నటించకుండా సెలబ్రిటీలు హుందాగా వ్యవహరించాలి.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

## దివ్య దర్శన యాత్ర పథకాన్ని పున: ప్రారంభించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో ఆర్థిక కారణాల రీత్యా తీర్థయాత్రలకు నోచుకోని ఎస్సీ,ఎస్టీ,బిసిసామాజిక వర్గాలకు చెందిన హిందూ కుటుంబాలలో ఆధ్యాత్మిక భావన కలిగించేందుకు దేవాలయాల సందర్శన కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం అన్ని ఖర్చులు భరించి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ‘దివ్యదర్శన యాత్ర’ పథకాన్ని2017వసంవత్సరంలో అప్పటి,ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు ప్రారంభించి విజయవంతంగా అమలు చేశారు. ఈ పథకం ద్వారా సంవత్సరానికి పదివేలమంది యాత్రికులకు రూ.వంద కోట్లబడ్జెట్ కేటాయించి రాష్ట్రంలోనిప్రతిజిల్లా నుంచి మండలాల వారీగా ఒక్కో కుటుంబం నుండి అయిదుగురు చొప్పున నెలకు 200మందికి దశలవారీగా అవకాశం కల్పించారు. ఎంతో ప్రాముఖ్యతగల ఈ పథకాన్ని మళ్లీ ప్రారంభించాలి.

- అప్పన్న గొనప, విశాఖపట్నం

## గుడ్ గవర్నెన్స్‌కి నిర్వచనం..

**ఫ్రెండ్లీపోలీసు** తరహాలో అన్ని ప్రభుత్వ శాఖల వారికి కూడా వర్తింప చేయాలి. ముఖ్యంగా ఆస్పత్రులు మున్సిపల్ కార్యాలయాలుమండల ఆఫీసులు రిజిస్ట్రేషన్ ఆఫీసులు సచివాలయం, ఇన్కమ్‌టాక్స్ డిపార్మెంట్ ఇలా అన్ని రంగాలకు దీన్ని విస్తరించాలి. ప్రజలకు అవసరమైన సేవ చేయడానికి కొందరు ప్రభుత్వ ఉద్యోగులు వెనుకడుతారు. వారిని గౌరవించారు. కనీస మర్యాదలు సైతం ఇవ్వరు. పల్లెలో మరీ దారుణం. సర్కారు ఆఫీసులో ఉద్యోగులకు వొంగివొంగి సలాం కొట్టే పరిస్థితులు న్నాయి. ఇక పట్నం ఆస్పత్రుల తీరు ఘోరం. గుడ్ గవర్నెన్స్ అంటే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, అధికారులు ప్రజలకు దగ్గరవ్వాలి. వారి సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఎన్‌కౌంటర్ సబబే

**మహారాష్ట్రలోని** బద్లాపూర్లో ఇద్దరు స్కూలు విద్యార్థినులను మానభంగం చేసి ఆపై హత్య చేసిన నేరస్తుడు అక్షయ్‌షిండేను పోలీసులు ఎన్‌కౌంటర్‌చేసి చంపడం అందరూ ఆమోదించారు. దీనిని కోర్టులు హ్యూమన్‌రైట్స్ సంఘాలు తప్పుపట్టాయి. ఇవి పోయిన మాన ప్రాణాలను తిరిగి తీసుకురాలేవు. మనదేశంలో న్యాయస్థానాలలో న్యాయం జరగడం దుర్లభం. జరిగినా ఏళ్లు పడుతుంది. ఈలోగా నిందితుడు వయసైపోయిసహజ మరణం పొందుతాడు. లేదా సామాన్యశిక్షతో బయటపడతాడు. కఠిన శిక్షలు, విచారణలోజాప్యం కారణంగానేఇవి పెరిగిపోతున్నాయి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వృద్ధిరేటు సరే.. ఉపాధి కల్పనే అతిపెద్ద సవాల్

**సట్ల మురళీకృష్ణ**

దేశంలో కరోనా మహమ్మారి గాయాల తర్వాత ఇప్పుడిప్పుడే జిడిపి వృద్ధిరేటు ఆశాజనకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంక్‌తోపాటు అనేక అంతర్జాతీయ ఆర్థిక సర్వేలు ఏడు శాతానికి పెరగనున్నట్లు ప్రకటించడం శుభపరిణామం. వ్యవసాయరంగంలో రికవరీతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పుంజుకోవడం ఇందుకు కారణమని ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన తన నివేదికలో స్పష్టం చేసింది. అంతర్జాతీయ మార్కెట్ నుంచి అనేక సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ మధ్యకాలిక దృక్పథం సానుకూలంగా ఉంటుందని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థతోపాటు, ఆసియా భివృద్ధి బ్యాంకు సైతం ఇంచుమించు భారత్ ఆర్థికవృద్ధిరేటు విషయంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయి. 2024-25లో దేశవాస్తవ జాతీయోత్పత్తి (జిడిపి) 6.57 శాతానికి పెరుగుతుందని ఆర్థిక సర్వే సైతం అంచనా వేసింది. భారత రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి 7.2 శాతంగా ఉంటున్నట్లు తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ అంచనాలను ఏవైపు నుంచి చూసినా, ఏ విధంగా లెక్కగట్టినా భారత్ వృద్ధిరేటు, పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది. ఇది దేశ ప్రగతికి ఎంతో ఆశాజనకంగా ఉంటుందని చెప్పవచ్చు. దేశంలో వృద్ధిరేటు పెరుగుతున్నప్పటికీ, ఉద్యోగ ఉపాధి కల్పన విషయంలో భారత్ తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటుంది. ఈ విషయంలో పలు ఇంటర్నేషనల్ సంస్థలు, సర్వేలు ఎప్పటికప్పుడు భారత ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూనే వస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్ ఉద్యోగ ఉపాధి కల్పన విషయంలో నైపుణ్యాల అభివృద్ధి విషయంలోమరిన్ని చర్యలు తీసుకుంటేనే పరిస్థితి మెరుగవుతుందని, లేకుంటే నిరుద్యోగ సమస్య మరింత పెరిగి దేశంలో అసహనం, అశాంతి తాండవించి పరిస్థితులు అదుపు తప్పే ప్రమాదం లేకపోలేదని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశ జిడిపిలో 20 శాతం వాటా కలిగిన వ్యవసాయరంగంలో అత్యధికంగా 46శాతం మంది ఉపాధి పొందుతున్నప్పటికీ మొత్తం ఉద్యోగాల్లో తయారీ రంగం వాటా 11.4 శాతంగా ఉంది. ఈ వాటా 2018 కంటే తక్కువగా ఉందన్న విషయాన్ని పాలకులు గుర్తించి అందుకు తగిన చర్యలు చేపడితే భవిష్యత్తులో మరిన్ని ఆశాజనకమైన ఫలితాలు అందిపుచ్చుకోవచ్చన్నది ఆర్థిక నిపుణుల అభిప్రాయంగా ఉంది. కరోనా



తర్వాత ఉపాధి కల్పన రంగం ఇంకా పూర్తిస్థాయిలో పుంజుకోలేదని గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న వారివాటా కేవలం 25.7శాతం మాత్రమే. ఇది 18 సంవత్సరాల కనిష్టమని సిటీ బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. మొత్తం వర్క్‌ఫోర్సులో ఇది 21శాతం మాత్రమేనని లెక్క కట్టింది. కరోనాకు ముందు వర్క్‌ఫోర్సులో ఉద్యోగం చేస్తున్న వారు 24 శాతంగా ఉన్నారు. ప్రస్తుతం ఆ సంఖ్య క్రమక్రమంగా తగ్గుతున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య దినదినం పెరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. ఇటీవల ఎన్నికల సమయంలో వీరిలో ఉన్న సంతృప్తి పాలకపార్టీ సీట్లు తగ్గడానికి ప్రధాన కారణమని పలుసంస్థలు ఇప్పటికే తేల్చి చెప్పాయి. నిరుద్యోగ సమస్యను అధిగమించి ఉద్యోగ కల్పనకు సత్వరమే తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తయారీ రంగంలో ఉన్న అవకాశాలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్ల భారత దేశ జనాభాలో ఇప్పటికిప్పుడు ఉద్యోగం కోరుకుంటున్న వాళ్ల సంఖ్య22 కోట్లుగా ఉందంటేనిరుద్యోగ భారతం ఎంతగా పెరిగిపోతుందో అర్థంచేసుకోవచ్చు. డిగ్రీలు పూర్తయిన 42 శాతం యువతకు ఉద్యోగ అవకాశాలు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. ఉద్యోగ కల్పన విషయంలో భారతదేశం జీ-20 సభ్యదేశాలన్నింటికన్నా పూర్తిగా వెనుకబడిపోయిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీత గోపీనాథ్ ఇటీవల దేశ పర్యటన సందర్భంగా కుండబద్దలు కొట్టినట్టు తేల్చిచెప్పారు. 2030 నాటికి దేశంలో సుమారు 15కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె తన పర్యటనలో నొక్కి చెప్పారు. జీ20 దేశాలతోపాటు ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ఉద్యోగాల కల్పన అతి తక్కువగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు కూడా. ప్రభుత్వరంగంలో ఖాళీలుగా ఉన్నటువంటి 15లక్షల ఉద్యోగ ఖాళీలను సత్వరమే భర్తీ చేసి నిరుద్యోగులకు ఊరట కల్పించాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు ప్రభుత్వం భారీగా ఉపాధి కల్పన కార్యక్రమాలను ఏకీకృతం చేస్తే మెరుగైన ఫలితాలు మన కళ్లముందు ప్రత్యక్షమవుతాయి. మనదేశానికి బలమైన వృద్ధి అవకాశాలు ఎన్నో ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వాటన్నింటినీ అందిపుచ్చుకునే విధంగా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసి తమ నిబద్ధతను చాటుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి పేదరికం తగ్గించడంలో అది ఎంతో కొంత సహాయపడుతుంది. ఇలాంటి సమయంలో దేశం ప్రపంచ వాణిజ్య సామర్థ్యాన్ని అందిపుచ్చుకొని మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించి ఉద్యోగ, ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తేనే భారత్ ప్రగతి అనేదారిలో మరింతగా పరుగులు పెట్టగలుగుతోంది. ●

MN 5 PAGE-VIJ:MN 5 PAGE-VIJ 01/01/01 9:28 AM Page 1




## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : కమీషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** నేడు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన,జోనల కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు., నగరపాలక సంస్థకు సంబంధించిన ఫిర్యాదులను ఈ వేదికలలో ప్రజలు ధరఖాస్తు చేసుకోగలరని ఆయన తెలిపారు. ప్రతి సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రథమ,నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మూడు జోనల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిస్తోందని, ప్రజలు ఉదయం 10 గంటల నుండి ఫిర్యాదులను అందచేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

## ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జగ్గయ్యపేట పట్టణ శివారులోని ధనంబోడు



వరద ముంపుకు గురైన ధనంబోడు కాలనీ, విద్యానగర్‌లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

కాలనీ, విద్యానగర్‌లో ఆదివారం స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ పర్యటించారు. ఈసందర్భంగా బాధితులను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మైనేని రాధాకృష్ణ, కట్టా వెంకటనరసింహారావు, వేదులాపురి సైదా, పేరం సైదేశ్వరరావు, షేక్ అస్లాం, గింజుపల్లి కృష్ణ, రహీం, జానీ, జాఫర్,నంద, పాము బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

**బూదవాడ వరద బాధితులకు రాంకో సిమెంట్స్ దుప్పట్ల పంపిణీ :** జగ్గయ్యపేట మండలంలోని బూదవాడ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాలేరు పొంగి ప్రవహించటం వలన ఇండ్లు, ఆస్తులు కోల్పోయిన వరద బాధితులకు రాంకో సిమెంట్స్ యాజమాన్యం దుప్పట్లు పంపిణీచేసింది. స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ ముఖ్యఅతిధిగా పాల్గొని 600ల మంది బాధితులకు దుప్పట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో రాంకో సిమెంట్స్ యాజమాన్య ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకున్న ఎన్డీఏ కూటమి

**నందిగామ సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** నందిగామ మండల దాములూరు గ్రామ రైతులు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం గావించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల వచ్చి భారీగా పంట పొలాలు నీట మునిగి రైతుల పూర్తిగానష్టం వాటిల్లగా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజుల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో పదివేల రూపాయల పంట నష్ట పరిహారం అందించడం జరిగినది. దాములూరు గ్రామ రైతంగం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా రైతులకు అండగా నిలిచిన డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ ఎంపీ కేసినేని శివనాథ్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కు గ్రామ రైతులు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు చల్లా తులసీరావ్, గింజుపల్లి, శ్రీనివాసరావు, చెరుకూరు సాంబశివరావు, నేలవెల్లి సిద్దార్థ కొంకపాక వెంకట నరసయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, బృగుబండ్ల హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.




## అండర్ 19కు లక్ష్మీ అపర్ణ ఎంపిక

**నందిగామ సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అండర్ 19 స్టేట్ టీ-20 గవర్నమెంట్ కు పోపూరి లక్ష్మీ అపర్ణ ఎంపిక కావటం హర్షించదగ్గ విషయమని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం తుర్లపనాడు గ్రామానికి చెందిన పోపూరి సత్యం మనమరాలు అపర్ణ టి-20 టోర్నమెంట్లో విజయం సాధించాలని తంగిరాల సౌమ్య ఆకాంక్షించారు. ఆదివారం నాడు స్థానిక కాకాని నగర్ కార్యాలయంలో గ్రామస్తులు స్థానిక నేతలతో కలిసి అపర్ణ తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని టోర్నమెంట్లలో రాణించి లక్ష్మీ అపర్ణ ఉన్నత శిఖరాలను అధిరోమించాలని మనస్ఫూర్తిగా అభినందనలు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.



## మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లో దోపిడి దొంగల కేసులను ఎప్పుడు చేధించేనో!

**ఎ కొండూరు, సెప్టెంబర్ 29, ప్రభాత'వార్త' :** ఎన్టిఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మైలవరం, తిరువూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని



వివిధ మండలాల్లో గత పక్షం రోజుల నుండి చైన్ స్నాచర్‌లు మహిళల మెడల్లో బంగారం గొలుసులు, చైన్‌లు లాక్కుంటూ దొంగల హల్‌చల్‌తో ప్రజలు ముఖ్యంగా మహిళలు భయాందోళనలు చెందుతున్నా, నేటివరకు ఎ కొండూరు, రెడ్డిగూడెం మండల పోలీస్‌స్టేషన్ ఎస్ఐ, సిబ్బంది ఈ చైన్‌స్నాచర్ల కేసును చేధించకపోవడంపట్ల రెండు మండల ప్రాంత ప్రజలు, బాధిత మహిళలు పోలీసు శాఖ నిర్లిప్త వైఖరిని విమర్శిస్తున్నారు. గత పక్షం రోజుల క్రితం ఎ కొండూరు మండలం రామచంద్రాపురం, రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట శివారు సీతారామపురం వద్ద చైన్‌స్నాచర్లు మహిళల మెడల్లో గోల్డ్‌చైన్‌లు, చైన్ల తాళాలు లాక్కుని వెళ్ళారు. తిరిగి ఈరోజు 29న ఆదివారం ఉదయం రెడ్డిగూడెం మండలం కొత్తరెడ్డిగూడెం శివారు గ్రామంలో మహిళ ఇంటిలోకి వెళ్ళి చైన్‌స్నాచింగ్‌కు ప్రయత్నించగా మహిళ మెడలోఎటువంటి ఆభరణాలు లేకపోవడంతో, ఇంట్లో డబ్బు ఏమైనా ఉందా అని బెదిరించగా, ఆమె వేసిన కేకలకు పల్సర్‌బైక్‌పై వచ్చిన చైన్‌స్నాచర్లు విస్సన్నపేట వైపు పలాయనం చిత్తగించారు. మోటార్‌సైకిల్ రైడర్ బ్లాక్‌షర్ట్, వెనుక కూర్చున్న దొంగ బ్లూషర్ట్, ఈ ఇద్దరు చైన్‌స్నాచర్లు ఫేస్‌మాస్క్‌లు ధరించి చోరీలకు పాల్పడుతున్నారు. ఇకనైనా ఈ ప్రాంతంలో తిరుగుతున్న చైన్‌స్నాచర్లను వెంటనే పట్టుకొని, ధన, మాన, ప్రాణరక్షణ కల్పించాలని బాధితులు, ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## కీర్తిలాల్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్‌కు ఐకాన్ ఆఫ్‌ది జ్యువెలరి ఇండస్ట్రీ 2024 అవార్డు

**విజయవాడ, సెప్టెంబర్ 29, ప్రభాత'వార్త' :** కీర్తిలాల్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్‌కు ఐకాన్ ఆఫ్‌ది జ్యువెలరి ఇండస్ట్రీ 2024 అవార్డు లభించింది. నేషనల్ జ్యువెలరి అవార్డ్స్ 2024లో ఆలిండియా జెం అండ్ జ్యువెలరి డొమెస్టిక్ కౌన్సెల్ ఈ అవార్డును ప్రతిష్టాత్మక జెజెఎస్ నైట్ కార్యక్రమంలో సూరజ్ శాంతకుమార్‌కు ప్రధానం చేసింది. ఆభరణాల పరిశ్రమకు అందించిన విశేషమైన సేవలకు గుర్తింపుగా, డిజైన్, నవ్యావిష్కరణ, వ్యాపార నాయకత్వాల్లో శ్రేష్టమయిన నైపుణ్యాలకు ఈ పురస్కారం అందించామని నిర్వహకులు తెలిపారు. దీంతోపాటు స్టోర్ ఆఫ్‌ది ఇయర్(సౌత్), రింగ్ ఆఫ్ ది ఇయర్, థీమ్‌బెస్ట్ జ్యువెలరి, బ్రైడల్ జ్యువెలరి ఆఫ్‌ది ఇయర్ (కలర్‌స్టోన్) నాలుగు విభాగాల్లో కీర్తిలాల్ పురస్కారాలను పొందింది. కార్యక్రమంలో బిజెసి డైరెక్టర్లు అశోక్‌కుమార్ జైన్, సమర్‌కుమార్ డి ఈ, సాహిల్ మెహర, ఆసిస్ కొహరితో పాటు జ్యువెల్ ట్రెండ్స్ డైరెక్టర్ గోవింద్ వర్మ పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

## న్యాయమూర్తి అరుణకు ఘన సన్మానం

**నందిగామ సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ఉమ్మడి కృష్ణ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి అరుణ సారికనందిగామ పర్యటనకు ఆదివారం ఇచ్చేశారు. ఈ సందర్భంగా నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యా సాగర్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ న్యాయవాదుల కార్యవర్గం మరియు న్యాయవాదులు కృష్ణాజిల్లా డిస్టికుట న్యాయమూర్తి అరుణాసారికను కోర్టులో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి ఎక్కిరాల హనుమంతురావు, పీపీ రంగారావు, ఎర్రరం రెడ్డి బాబురావు, కాట్రా సత్యనారాయణ, బొందలపాటి రామకృష్ణ గోపు శ్రావణ్ చిరుమామిళ్ళ శ్రీనివాసరావు బొబ్బిళ్ళ పాటి భాస్కరరావు, కొమ్మినేని మౌళేశ్వరరావు, జిల్లేపల్లి రంగారావు షేక్‌సైదా ఆనందం విజయ్, రవికుమార్ రామారావు కస్తాల చరణ్ పలువురు న్యాయవాదులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అవసరం

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన,సిపి ఎస్‌వి. రాజశేఖరబాబు

విజయవాడ క్రైం,సెప్టెంబరు 29,ప్రభాతవార్త : రానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు మెరుగైన సేవలందించి త్వరగా అమ్మవారి దర్శనాన్ని కల్పించి ఉత్సవాలను విజయవంతం చేయడంలో మీడియా సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన,పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు పేర్కొన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు మీడియా ప్రతినిధుల సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఆదివారం జిల్లా కలెక్టర్ సృజన,పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు,డిసిపి గౌతమి శాలి,దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఈవో కెఎస్ రామారావు తదితరులతో కలిసి పోలీస్ కమీషనర్ సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,పోలీస్,దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలందించంలో మీడియా ప్రతినిధుల సలహాలు,సూచనలు అవసరమన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకొని ఈ ఏడాది ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే దసరా ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. దసరా సమావేశంలో పాల్గొన్న ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు దసరా ఉత్సవాల నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందచేశారు. మీడియా ప్రతినిధుల సూచనలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సామాన్య భక్తులకు సంతృప్తికరంగా ఉండేలా అమ్మవారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు,స్నాన ఘట్టాలు,మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు నిరంతరం తాగునీటి సరఫరా,పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అమ్మవారి దర్శనం త్వరితగతిన జరిపించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. భక్తుల దాహార్తిని తీర్చడానికి 27 ప్రాంతాలలో త్రాగునీటి బాటిల్స్ సరఫరా



చేసేందుకు మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించామన్నారు. భక్తుల సౌకర్యార్థం లగేజి,చెప్పులు భద్రపర్చుకునేందుకు 30 క్లాక్ రూంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అమ్మవారి దర్శనానికి విచ్చేసే వీఐపి,వివిఐపిలు,ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి దర్శనం కల్పించి సామాన్య భక్తులకు ఇబ్బంది కల్గకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమ్మవారి ఉత్సవాల నిర్వహణపై ఎప్పటికప్పుడు భక్తులకు సమాచారాన్ని అందించడంలో మీడియా పాత్ర కీలకమన్నారు. మీడియా ప్రతినిధులకవసరమైన ప్రత్యేక డ్యూటీ పాసులను జారీ చేయనున్నామని తెలిపారు. ఎప్పటిలాగే కొండపైన రాజగోపురం సమీపంలో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేసి మీడియా ప్రతినిధుల కోసం కంప్యూటర్లు,ఇంటర్నెట్,వైఫై వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మీడియా ప్రతినిధులకు ఎదురయ్యే ఇబ్బందులను సత్వరం పరిష్కరించేలా పోలీస్,దేవాదాయ శాఖ అధికారుల సమన్వయానికి సమాచార శాఖ అధికారులను లైజనింగ్ అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు,మధ్యాహ్నం ఒంటి గంట నుండ రాత్రి 9 గంటల వరకు,తిరిగి అప్పటి నుండి ఉదయం 7 గంటల వరకు మూడు షిఫ్టులలో సమన్వయ శాఖల అధికారులు,సిబ్బంది, విధుల్లో ఉండేలా ప్రతిపాదనలు రూపొందించామన్నారు.

**లోటుపాట్లను సరిచేసుకుంటూ ముందుకెళ్తాం : సిపి రాజశేఖరబాబు**

సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ గతేడాది ప్రింట్ మీడియాలో ప్రచురితమైన కథనాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గత ఉత్సవాలలో ఎక్కడైతే లోటుపాట్లు జరుగుతున్నాయి అనేది మీడియా ప్రతినిధులు కథనాల ద్వారా తెలియచేశారో అటువంటివి పునరావృతం కాకుండా చూసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య అధికంగా ఉండవచ్చునన్న అంచనాల నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. అయితే భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా వాస్తవ సమాచారాన్ని భక్తులకు అందించి దసరా ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించాలని మీడియా ప్రతినితులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనవసర గందరగోళం తలెత్తకుండా ఉండేందుకు ఈ ఏడాది యూనిఫాంతో పోలీస్ అధికారులు,సిబ్బంది అమ్మవారి దర్శనానికి అనుమతించడం లేదన్నారు. మూలా నక్షత్రం రోజున మీడియా ప్రతినిధులకు ఇబ్బంది కల్గకుండా మీడియా ప్రతినిధుల ద్విచక్ర వాహనాలను మోడల్ గెస్ట్ హౌస్ వరకు అనుమతించేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకు రాజీవ్ గాంధీ పార్క్,భవానీపురం ఫ్లై ఓవర్ వద్ద విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులకు,సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా మన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది, పోలీస్,దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి దసరా ఉత్సవాలను విజయవంతం చేసి రానున్న ఏడాదికి స్ఫూర్తిదాయకంగా నిలిచేలా కృషి చేద్దామని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిసిపిలు,ఏబిటీఎస్ ఉదయరాణి, ఎం.కృష్ణమూర్తి నాయుడు, అడిషనల్ డిసిపి జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**నందిగామ సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి ఎన్డీఏ కూటమి లక్ష్యమని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం ఎన్డీఏ కూటమి పాటుపడుతుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన



తెలియజేశారు. నందిగామ మండల పరిధిలోని చెరుకుంపాలెం , కొత్త బెల్లంకొండ వారి పాలెం. పెద్దవరం గ్రామాలలో 35 లక్షలు రూపాయల యన్ఆర్ జి.ఎస్ నిధులతో ఆయా గ్రామాలలో పక్కా డ్రైనేజీలు సిసి రోడ్లకు ఆదివారం ఎమ్మెల్యే చేతులతో శంకుస్థాపన గావించారు. కార్యక్రమం భాగంగా గ్రామాలలో త్రాగునీరు సమస్యను తీర్చేందుకు క్రాక్స్ బయోటెక్ కంపెనీ వారి సహకారంతో కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో మంచినీటి వాటర్ ప్లాంట్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ఏర్పాటు నిర్మాణానికి ముందుకొచ్చిన క్రాక్స్ యాజమాన్యం వారికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి చెందితేనే రాష్ట్ర లు వాగ్దానాలను ప్రతి ఒక్కటి తప్పక నెరవేరుస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం చెరుకుంపాలెం గ్రామం నందు వైయస్సార్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలైన వైసీపీ ఎంపీటీసీ సభ్యులు చిలకమ్మ నాగుల నాయక్ కొండ నాయక్ వెంకటరమణ నాయక్ సైదాలు వైసిపిపార్టీని వీడితెలుగుదేశం పార్టీలోకివిచ్చేశారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య టిడిపి పార్టీ కండావు గప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో నూతనంగా జాయిన్ అయిన వారు పూర్వ పార్టీ నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇంటూరు సీతయ్య వీరంకి వీరస్వామి ఎం లక్ష్మీనరసింహ జమ్మలమడుగు విష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అనధికార వాటర్‌ప్లాంట్‌తో నీటివ్యాపారం

### - పట్టించుకోని అధికారులు

**ఎ కొండూరు, సెప్టెంబర్ 29, ప్రభాత'వార్త' :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రైస్‌మిల్లు లీజుకు తీసుకున్న వ్యాపారి పక్కనే అనధికార వాటర్‌ప్లాంట్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూ నీళ్ళ వ్యాపారం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నా, ప్రభుత్వఅధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని మండల ప్రాంత ప్రజలు ఆరోపించారు. ఈ అనధికార వాటర్‌ప్లాంట్ ప్రక్కనే మరుగుదొడ్డి, దానికి సంబంధించిన బావి వున్నా సంబంధిత అధికారులు ఈ వాటర్‌ప్లాంట్ యాజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అధికారుల నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు. ఇకనైనా ఈ అనధికార వాటర్‌ప్లాంట్‌ను వెంటనే సీజ్‌చేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## వరదబాధితులకు బ్రాహ్మణ సంక్షేమ సేవాసంఘాల సమైఖ్య చేయూత

**విజయవాడ, సెప్టెంబర్ 29, ప్రభాత'వార్త' :** విజయవాడలో వచ్చిన వరదముంపు బాధితుల కు ఆదివారం విజయవాడలోని గాయత్రి కన్వెన్షన్ హాల్లో అందించారు. ఎంపిక చేసిన బ్రాహ్మణ కుటుంబాలవారికి రు.50,000 లను నగదును దుర్గాప్రసాద్ సారధ్యంలో అందించారు. సీతారాం శాస్త్రి సహాయ సహాయాలతో సుమారు 6 ప్రాంతాల్లోని వరదబాధిత 50 బ్రాహ్మణ పేద కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం చేశామన్నారు. కార్యక్రమంలో గాయత్రి హాల్ ప్రెసిడెంట్ జగన్మోహనరాజు, ఎలిట్ బ్రాహ్మణ సంఘం వారు తదితరులు పాల్గొన్నారు.



## చోరి కేసులో 9మంది నేరస్తుల అరెస్టు

### -పది లక్షల విలువ గల చోరీ సొత్తు స్వాధీనం

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లాలో జరుగుతున్న చోరీలను నివారించడంతో ప్రత్యేక దృష్టి సారించి నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సిపి ఎస్‌వి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు క్రైం ఏడిసిపి ఎం.రాజారావు,నార్త్ డివిజన్ ఏసిపి డాక్టర్ కె.స్రవంతిరాయ్‌ల పర్యవేక్షణలో,సిసిఎస్ సిఐలు పి.శ్రీనివాసరావు,ఎస్‌వివి లక్ష్మీనారాయణ వారి సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘాను ఏర్పాటు చేశామన్నారు.ఏసిపి స్రవంతిరాయ్ మాట్లాడుతూ చోరీ కేసులను చూసే సిసిఎస్ బృందారి ఇ కాబడిర సమాచారం మేరకు లా అండ్ ఆర్డర్ సిబ్బంది సహకారంతో ఈ నెల 29 ఉదయం నున్న పోలీస్ స్టేషన్ పరిధి లోని డిస్నీ ల్యాండ్ సమీపంలో అనుమానంగా తిరుగుతున్న 9 మందిని సిసిఎస్ సిఐ పి.శ్రీనివాసరావు,ఎస్‌వివి లక్ష్మీనారాయణ వారి సిబ్బంది,నున్న,అజిత్‌సింగ్‌నగర్,గుణదల పోలీస్ స్టేషన్ వారి సిబ్బందితో కలిసి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా వారిలో 7 గురు మేజర్లు,ఇద్దరు మైనర్లు ప్రస్తుతం ఖాళీగా ఉంటూ చెడు వ్యసనాలకు లోనై సులువుగా డబ్బులు సంపాదించాలని చోరీలు చేద్దామనే ఉద్దేశ్యంతో విజయవాడ లోని



వాంబే కాలనీ,అజిత్‌సింగ్‌నగర్,గుణదల లెనిన్ నగర్,రామవరప్పాడు,కృష్ణాజిల్లా మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో గ్రూపులుగా ఏర్పడి రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడేవారు. ఈ క్రమంలో గత సంవత్సర కాలంగా విజయవాడ లోని నున్న పోలీస్ స్టేషన్-6,అజిత్‌సింగ్‌నగర్-1,భవానీపురం పోలీస్‌స్టేషన్-1, గుణదల పోలీస్‌స్టేషన్-4,పటమట-1,కృష్ణాజిల్లా,చిలకలపూడిలో -3,మొత్తం 16 నేరాలు చేసినట్లు గుర్తించారు. ఆ చోరీల్లోని దొంగ సొత్తును పంచుకోడానికి ఆదివారం నున్న పోలీస్ స్టేషన్ పరిధి లోని డిస్నీ ల్యాండ్ సమీపంలో గుమిగూడి ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకొని సదరు కేసులకు సంబంధించి 232 గ్రాముల బంగారు ఆభరణాలు,సుమారు 1729 గ్రాముల వెండి వస్తువులు సుమారు 10 లక్షల రూపాయల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారని తెలిపారు.కేసును చేధించడంలే పాల్గొన్న అధికారులు,సిబ్బందిని సిపి రాజశేఖరబాబు ప్రత్యేకంగా అభినందించారు.

## ఉపాధ్యాయునికి పలువురి అభినందనలు

**నందిగామ సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** సాధారనంగా ప్రస్తుత కాలమానంలో పక్కవారికి తోడ్పడాలనే భావన నుండి సొంతవారికి సహకరిద్దాం అనే ఆలోచన కూడా లేని ఈ రోజుల్లో మన నందగామ కె.వి,ఆర్ కళాశాల పూర్వపు లెక్చలర్ ఉప్పుటూరి వాసుదేవరావు చేసిన ఈ పనికి పలువురు ఆయనను అభినందిస్తున్నారు. అసలు విషయానికి వెళ్తే గత రెండు రోజులుగా ఒక గోమాత తన మాతృత్వాన్ని చాటుకునే అందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గమనించిన సదరు లెక్చలర్ కెవిఆర్ కళాశాల ప్రాంగణంలోకి గోమాతను తరలించి అక్కడ సపర్యాలు చేయడం మొదలుపెట్టారు. శనివారం రాత్రి సదరు గోవు ప్రసన్న వేదన పడుతున్న విషయాన్ని గమనించిన ఆయన తెల్లవారుజాముల మేల్కొని ఉండి గోవును సంరక్షించారు. ఎట్టకేలకు గోవు మరియు లేదూడను సంపూర్ణ ఆరోగ్యంతో కాపాడగలిగిన మహోత్తర కార్యక్రమం ఆయన నిర్వహించారని పలువురు ఆయనను అభినందిస్తున్నారు. సదరు గోవు ప్రెస్వ వేదన పడుతున్న సమయంలో పూర్తిస్థాయిలో పలువురు సహాయం తీసుకుని గోవుకు వచ్చే మాయను కాపాడుతూ దాని వెంట వచ్చిన నేతిని మరల గోవు కడుపులోకి పంపించినందుకు ఆయన పడ్డ శ్రమ ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ విషయాన్ని గమనించిన పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తూ ఇటువంటి మహోత్తర కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వాసుదేవరావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఏది ఏమైనప్పటికీ హిందూ మతంలో అత్యంత ప్రసిద్ధ ఆత్మకంగా పూజింపబడే గోమాతకు ఆయన చేసిన సేవలు మరువలేనివని అంటున్నారు. సదరు గోవును గోశాలకు తరలించే కార్యక్రమాన్ని గో సేవకులు చూస్తున్నారు.

## వృద్ధులకు, పేద మహిళలకు దుప్పట్ల పంపిణీ

**నందిగామ సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** పునీత విన్సెంట్ దేపాల్ పండుగను పురస్కరించుకొని నందిగామ ఆర్సిఎం చర్చి నందు సంఘ కాపరులు 36 మంది వృద్ధులకు పేద మహిళలకు దుప్పట్లు టవల్స్ ప్లేట్లు గ్లాసులను ఉచితంగా అందజేయడం జరిగినది. అనంతరం ఫాదర్ పి విజయ్‌కుమార్ మాట్లాడుతూ పునీ విన్సెంట్ దేపాల్ కడు పేదకలు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏరియా సంఘ నాయకులు హనుమంత రాజు కౌన్సిల్ సభ్యులు బి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 8:29 AM Page 1



# గుండె ఆరోగ్యం కోసం డాక్టర్ కారసాని నిర్వహించిన 5కె వాక్ విజయవంతం

## -పాల్గొన్న అధికారులు, ప్రముఖులు, వైద్యులు

నరసరావుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త : గుండె ఆరోగ్యం కోసం, గుండె వ్యాధులపై అవగాహన కొరకు మహాత్మాగాంధీ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వరల్డ్ హార్ట్‌డే ని పురస్కరించుకుని నిర్వహించిన 5కె వాక్



పట్టణంలో జరిగిన భారీ వాక్‌లో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, డిఎస్‌పి, ప్రముఖులు

విజయవంతమైంది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డిఎస్‌పి కె నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు, ప్రభుత్వ అధికారులు, వివిధ వర్గాల ప్రజలు 3వేల మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న వారికి టీ షర్ట్‌లు, క్యాప్‌లు అల్పాహారం అందించారు. అదే విధంగా 10 విలువైన సైకిల్స్‌ను లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి విజేతాలకు అంద చేసారు. సత్తెనపల్లి రోడ్డులోని స్టేడియంలో ప్రత్యేకంగా వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా గుండె ఆరోగ్యం గురించి వివరాలు తెలిపే భారీ హార్ట్ ఏర్పాటు చేసారు. హాజరైన వారు హార్ట్‌తో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. పట్టణంతో పాటు సమీప గ్రామాల నుండి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి 5కె వాక్‌లో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలో ప్రతి ఏడాది కోట్లాదిమంది వయస్సుతో నిమిత్తం లేకుండా గుండె వ్యాధులతో మరణించటం తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. బిపి, షుగర్, మానిసిక వ్యాధులు, వత్తిడి, వ్యాయమం లేక పోవటం, నిద్ర లేక పోవటం, సోషల్ మీడియా, ఆర్ధిక సమస్యలు తదితర కారణాలతో గుండె వ్యాధులకు బలి అవుతున్నారని వివరించారు. అదే విధంగా తీసుకునే ఆహారం అత్యధికంగా జంక్ ఫుడ్ కావటం, ఫాస్ట్‌ఫుడ్‌లు పెరగటంతో శరీరంలో కొవ్వు



పేరుకుపోవటంతో 20-30 సంవత్సరాలు ఉన్న యువత హార్ట ఎటాక్‌లతో తమ జీవితాలను ముగించే ప్రమాదం ఉంటుందన్నారు. ఖచ్చితంగా ఆహారంలో సమతుల్యత ఉండటం, కనీసం ప్రతి రోజు 30నిమిషాలు వ్యాయామం చేయటం, నడకకు ప్రాధ్యనత ఇవ్వటం ద్వారా గుండె ను కాపాడుకోవచ్చని డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు డాక్టర్ గజ్జెల బ్రహ్మారెడ్డి, డాక్టర్ నాగోతు ప్రకాష్, డాక్టర్ పి శ్రీనివాసరెడ్డి, డిఎస్‌పి కె నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హృదయ దినోత్సవ వేడుకలు

**వినుకొండ, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** ప్రపంచ హృదయ దినోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ దత్త హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్యులు గార్లపాటి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో 2 కే వాక్ నిర్వహించారు. పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో కాలినడకలో పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజి నుంచి ప్రారంభమైన నడక






కార్యక్రమం స్తూపం సెంటర్, ఏనుగుపాలెం రోడ్డు మీదుగా శ్రీ దత్త హాస్పిటల్ వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సభ కార్యక్రమం లో పలువురు వైద్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం శ్రీ దత్త హాస్పిటల్ యాజమాన్యం వారు శారదాంబ సమావేశ మందిరంలో గుండె ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించగా ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. ప్రతి రోజు నడక, శారీరక శ్రమ గుండెకు ఆరోగ్యమని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మద్య పానం, ధూమపానం వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని వైద్యులు తెలిపారు. మానసిక ఒత్తిడి తగ్గించుకునేలా జీవన అలవాట్లు మార్చుకోవాలని, ప్రతి రోజూ యోగా, ధ్యానం చేయడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చన్నారు. అలాగే గుండె పనితీరు గురించి డాక్టర్ కృష్ణకాంత్ గార్లపాటి, జ్ఞానేశ్వరి గార్లపాటి ఎంతో చక్కగా వివరించారు. ఈ అవగాహన సదస్సుకు సుమారుగా కొన్ని వేల మంది హాజరై వారి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ పూర్ణిమ, డాక్టర్ అన్న మణికంఠ సురేష్, డాక్టర్ ఎల్ఎన్‌రావు, డాక్టర్ ఆనంద్‌కుమార్, డాక్టర్ ప్రసన్న పాల్గొన్నారు.

# కాశీ అన్నపూర్ణ వాసవి ఆర్యవైశ్య వృద్ధాశ్రమంకు రూ.10లక్షల విరాళం అందజేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ కాశీ అన్నపూర్ణ వాసవి వృద్ధశ్రమం, నిత్య అన్నదాన సత్రంకుఆదివారం రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, అర్యవైశ్య రాష్ట్ర నాయకులు కపలవాయి విజయకుమార్ భారీ విరాళం అందించారు. తిరుపతిలో జరిగిన సత్రం నూతన కార్యవర్గం కమిటి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హజరయ్యారు. ఈ సందర్భంగా రూ.10లక్షలను సత్రం నిర్వహణకు ప్రకటించారు. సభలో కపలవాయి దంపతులను ఘనంగా సత్కారించారు. సేవ



కార్యక్రమాలలో అణిముత్యాలుగా వారిని ప్రకటించి కమిటి సభ్యులువారిని గౌరవించారు. అనంతరం విజయకుమార్ మాట్లాడుతూ తమ మేనల్లుడు నంద్యాల భవనాసి శ్రీనివాసరావు నూతన అధ్యక్షునిగా ఎంపిక కావటం సంతోషమన్నారు. వారి అధ్యర్వంలో తిరుపతి, కాశీ, షిర్డీ, హరిద్వార్, నూతనంగా శ్రీశైలం పట్టణాలలో విజయవంతంగా అన్నదాన కార్యక్రమాలు, వసతి కల్పించటంజరుగుతుందన్నారు. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా 36వేల మంది సభ్యులు ఉన్న సత్రం భవిష్యత్తులో నిర్వహించే సేవలకు తమ వంతు సహకారం అందిస్తామని సన్మాన గ్రహీతలు కపలవాయి విజయకుమార్ తెలిపారు.

# వైద్యులను నియమించకపోవడం బాధాకరం

## -సీపీఐ మాచర్ల ఏరియా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి

**మాచర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః** కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన హెల్త్ సెంటర్లకు ప్రభుత్వం డాక్టర్లను నియమించడంలో నిర్లక్ష్యం వహించడం బాధాకరమని సీపీఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతల శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని 4వ వార్డు, పాత మాచర్లలోని జెండాచెట్టు, 10వ వార్డులో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్లకు డాక్టర్లు లేక సంవత్సరం కాలమైందన్నారు. నాటి జగన్ ప్రభుత్వం నాడు - నేడు పనుల ద్వారా కార్పోరేట్ స్థాయిలో వైద్యశాలలను తీర్చుదిద్దు తున్నామంటూ గొప్పలు చెప్పిందన్నారు. కానీ పేదలకు వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లను మాత్రం నియమించడం విస్మరించిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విషజ్వరాలు వ్యాప్తి చెంది అధిక సంఖ్యలో ప్రజలు అనారోగ్యం భారిన పడ్డారన్నారు. కానీ వైద్య సేవలు అందించేందుకు హెల్త్ సెంటర్లలో డాక్టర్లు లేకపోవడం



తో పట్టణం లోని ప్రైవేటు వైద్యశా లలకు రోగులు క్యూ కట్టార న్నారు. ఇదే అదునుగా బావించిన ప్రైవేటు వైద్యశాలలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ భారిన పడిన రోగుల నుంచి లక్షలాది రూపాయలు దండుకున్న మాట వాస్తవమన్నారు. వైద్యశాలలో ఉన్నతాధికారు ల పర్యవేక్షణ లోపంతోనే పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా యన్నారు. సంవత్సరాల తరబడి హెల్త్ సెంటర్లకు డాక్టర్లు లేక పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నాటి వైసీపీ ప్రభుత్వం పాలకులు మాత్రం తమకేమీ పట్టలేదంటూ కాలం గడిపారన్నారు. కనీసం కొత్త ప్రభుత్వంలోనైనా పాలకులు దృష్టి సారించి హెల్త్ సెంటర్లకు డాక్టర్లను కేటాయిం చాలని ఆయన కోరారు.

# కోన గోవింద రావు మృతి

**బాపట్ల, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** మాజీ గౌవర్నర్, మంత్రి కోన ప్రభాకరరావు పెద్ద కుమారుడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విశ్రాంత పిడి కోన గోవింద రావు అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు.కోన గోవింద రావు గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందుతు మృతి చెందారు.బాపట్ల మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి సోదరుడు కోన గోవింద రావు మృతి చెందడంతో బాపట్లలోని పలు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.కోన గోవింద రావు రచయితగ,ఎంతో గుర్తింపు సాధించారు.అద్భుతమైన కళాకారుడు గా కూడా రాణించారు.అనేక సినిమాలలో ఆయన నటించారు.భావమే అంగీకంగా ఆత్మవిశ్వాసమే ఆహార్యంగా ఆయన ఊహ తెలిసిన దగ్గర నుంచి ఊపిరి పోస్తున్న గోవింద రావు సేవ చిరస్మరణీయమైనది.నాటకం సజీవ కళా అని పెర్కోని గోవింద రావు



సినిమా రంగంలో కూడ తన ప్రతిభను చాటారు.ఉత్తమ స్ధాయి రచనలను నాటక రంగానికి అందించారు.పలు నాటక సమాజాలను ప్రోత్సహిస్తూ ఆర్ధికంగా వారిని ఆదుకుంటూ నాటక కళ మనుగడకై నిర్విరామంగా కృషి చేసిన వ్యక్తి గోవిందరావు.సంచలనాలకు మారుపేరైన బాపట్ల నాటకరంగంలో విప్లవాత్మకమైన సంచలనం కోన గోవిందరావు ఆ రోజుల్లో పేర్కోనేవారు.ఆయన రచించిన రాజీనామ నాటిక ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో కొన్ని సంవత్సరాలు పాటు ఎన్నో సంచలనాలు కేంద్ర బిందువైంది.మంచి రచియిత ,దర్శకుడు అయిన గోవిందరావు తన అక్షింతలు అనే మరో నాటిక ద్వార మరో సంచలనానికి దారితీసారు.తన కుటుంబ సభ్యుల సహకారంతో తన తండ్రి దివంగత కోన ప్రభాకరావు పేరుతో కోన నాటక కళా పరిషత్ ను స్ధాపించి ప్రతి ఏటా బాపట్లలో ఆహ్వాన సాంఘీక నాటిక మరియు నాటక పద్య నాటక పోటీలను నిర్వహిస్తూ పరిషత్తును అత్యుత్తమ పరిషత్తుగా కీర్తింపబడే స్ధాయికి చేరుకునేందుకు కృషి చేస్తున్నారు.ఆయన రచించిన రాజీనామా నాటికలో ప్రముఖ సినీ నటుడు చిరంజీవి కూడా నటించటం విశేషం,హైదరాబాదులో కోన గోవిందరావు అంత్యక్రియలు నిర్వహించారు.గోవిందరావు మృతి పట్ల అనేక మంది పురప్రముఖులు కళాకారులు సాహిత్య ప్రముఖులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# బ్రాహ్మణులకు అన్ని రంగాలలో ప్రాధన్యత ఇవ్వాలని పల్నాడు సంఘాల సమావేశం

**నరసరావుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని రంగాలలో బ్రాహ్మణులకు ప్రాధన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంఘాల నాయకులు ఆదివారం సమావేశం నిర్వహించారు. జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు ముత్తనపల్లి శివకృష్ణ ప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. దేవాలయాలపై, బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులను వారు ఖండించారు. దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం కావాలని వారు కోరారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలలో బ్రాహ్మణులకు ఇచ్చిన వాగ్దనాలు అమలు చేయాలన్నారు. దేవాలయాల్లో నామినేటేడ్ పోస్టులను ఇవ్వాలని వేద విద్యార్ధులకు నెలకు రూ.10వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మాచర్ల, వినుకొండ, చిలకలూరిపేట, గురజాల, సత్తెనపల్లి బ్రాహ్మణ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్‌పీఎఫ్ రైజింగ్ డే

**పిడుగురాళ్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః** పట్టణంలోని ఆర్‌పీఎఫ్ స్టేషన్‌లో ఆదివారం ఆర్‌పీఎఫ్ 40వ రైజింగ్ డే సందర్భంగా ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ ఏడుకొండలు రైలు ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైలు ప్రయాణంలో భద్రతా పరమైన



ఇబ్బందులు తలెత్తితే 139 కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ రామాంజినేయులు, పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ, పేద, మైనార్టీ క్రీడాకారునికి ప్రశంస

**వినుకొండ, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన యువ పరుగుల వీరుడు షేక్ అబ్దుల్లా సీఎం చంద్రబాబు నాయుడును కలిశారు. లండన్, ఒలంపిక్స్ గేమ్స్ నందు పాల్గొనేందుకు ప్రభుత్వం ఆర్ధికంగా సాయం అందించాలని కోరుతూ సీఎంకు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు అబ్దుల్లాకు అన్ని విధాలుగా అండగా ఉంటామని క్రీడాల్లో రాణించేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ కమ్యూనిస్టు ఉద్యమాలలో ఏచూరి చెరగని ముద్ర

## - సీతారాం సంతాప సభలో వక్తలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** భారతీయ కమ్యూనిస్టు ఉద్యమాలలో సీతారాం ఏచూరి తనదైన చెరగని ముద్ర వేసారని ఎమ్మెల్యే డాక్టర్‌చదలవాడ అరవిందబాబు అన్నారు. అదివారం స్ధానిక ఎస్ఎస్అండ్ఎన్ కళాశాల ఆడిటోరి



యంలో సీతారాం ఏచూరి సంతాప సభను నిర్వహించారు.సిపియం, సిపిఐ, వివిధ కమ్యూనిస్టు పార్టీల అనుబంధ సంఘాల నాయకులు యంఏ గఫూర్, విజయకుమార్, వి కృష్ణయ్య, మారుతీ వరప్రసాద్, బాషా, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జిల్లా నాయకులు పాల్గొ న్నారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు పాల్గొని మాట్లాడారు. ఏచూరి వంటి నాయకులు రాజకీయాలలో లేక పోవటం లోటుగా తెలిపారు. అన్ని రాజకీయా పార్టీలకు ఆయన ఆదర్శ నాయకునిగా ఉన్నారని పేర్కొన్నారు. రాజకీయా లకు అతీతంగా స్నేహపూర్వక పలకరింపు ఆయనకు ప్రత్యేక గౌరవం తెచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నాయకులు మాట్లాడుతూ పేదరికం లేనిసమాజం కోసం ఆయన చేసిన పోరాటం గొప్పదన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అనేక సమస్యలు మాట్లాడి ప్రజా నాయకునిగా ముందు కు వెళ్లారనిపేర్కొన్నారు. ఎన్నో సమస్య లకు పరిష్కారం చూపి పుస్తకాలు రాశారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని తీసుకుని వెళ్లటంప్రస్తుత పరిస్దితులలో అవసరమని కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. తొలుత సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు.

# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**మాచర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః** పట్టణంలో ఆదివారం అల్లం రామిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యాన నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ కోటిరెడ్డి



మాట్లాడుతూ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, చెన్నకేశవస్వామి దేవాలయం సమీపంలోని 20 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ నిరుపేదలకు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ అల్లం వెంకటేశ్వరరెడ్డి, వాసవీక్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్ష, కార్యదర్శులు ఒరుగంటి చెన్నకేశవరావు, చుండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ప్రతి రోజు ఒక గంటపాటు వ్యాయామం చేయడం ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు రోడ్లపై, కాలువల్లో పారవేయకుండా మీ ఇంటి ముందుకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. పట్టణ ప్రజల సహకారంతోనే అభివృద్ధి అనేది సాధ్యమవుతుందన్నారు




సూచించారు. ఆదివారం పట్టణంలో 3కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. అంతేకాక ప్రతి నిత్యం కొద్దిసేపు యోగాసనాలు, వ్యాయామానికి కేటాయించాల న్నారు. ప్రతి ఒక్కరూ కొద్దిసేపు నడక నడిస్తే షుగర్, బిపి కంట్రోల్‌లో ఉంటాయమ న్నారు. పట్టణాన్ని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయమన్నారు. అందుకు పట్టణ ప్రజల సహాయ సహకారాలు అవసరమన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పట్టణాన్ని సుందరం తీర్చిదిద్దేం దుకు కృషి చేయాలని చెప్పారని, అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారన్నారు. పట్టణ ప్రజలు కూడా ఇంటి పరిసరాలన శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి, పొడి చెత్తలను . పురపాలక సంఘం సిబ్బంది, అధికారులు పట్టణాన్ని నందన వనంగా తీర్చిదిద్దేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అందుకు పట్టణ పౌరులు సహకరిస్తే మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్ళేందుకు అవకాశం ఉంటుందన్నారు. మునిసిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ 3కె రన్ తెలగపాలెం, తాలూకా, గాంధీబొమ్మసెంటర్, కూరగాలయ మార్కెట్, ఐలాండ్ సెంటర్ మీదుగా ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా నిడుబ్రోలు పెద్దన్న చెరువు వరకు సాగింది. ఈ 3కె రన్‌ను ఉద్దేశించి పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో షేక్ యాసిన్‌బాబా, నాయకులు షేక్ బాజిసాహెబ్, మాదల వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణచౌదరి, ఆర్ప్రసాద్, పఠాన్ పిరోజ్‌ఖాన్, ఆకుల సాంబశివరావు, షేక్ కరీముల్లా, జాగర్లమూడి సుధీర్, గురుబాలు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చోరీ కేసును చేదించిన పోలీసులు

**యడ్లపాడు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో పట్టపగలే అదీను పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో ఉన్న గృహంలో చోరీ జరిగిన సంఘటనకు సంబంధించి ఎట్టకేలకు పోలీసులు చేదించారు. సంఘటనకు సంబంధించి స్ధానిక ఎస్సై వి బాలకృష్ణ వివరిస్తూ గత జులై మాసం 23వ తేదిన పట్టపగలే గృహంలోకి వెళ్లి బీరువా పగలు కొట్టి బంగారాన్ని అపహరించటం జరిగిందని, ఇందులో భాగంగా పిటివారెంట్ పై ముద్దాయిని కస్టడిలోకి తీసుకొని విచారించగా వస్తువులను కీర్తన గోల్డ్ లోన్స్ నందు పెట్టినట్లు తెలపగా వెంటనే ముద్దాయిని తీసుకొని ప్రత్యేక టీమ్ అతను తెలిపిన వివరాల ప్రకారం కీర్తనా గోల్డ్ లోన్సు యాజమాన్యం వారిని సంప్రదించగా వారు చూపిన బంగారు నాన్తాడు 24గ్రాములు, లక్ష్మీదేవి ఉంగరం 4.85గ్రాములు, వెంకటేశ్వరస్వామి ఉంగరం 3.8గ్రాములు, ముద్దాయికి చూపగా ఇవే నేను తాకట్టుపెట్టినట్లు తెలపటంతో వాటిని స్వాదీనం పర్చుకొని తదుపరి ముద్దాయిని సబ్ జైల్లో అప్పగించటం జరిగిందని తెలిపారు. ఎంతో సమయస్పూర్తితో చాకచక్యంగా వ్యవహరించి చోరీ బంగారాన్ని గుర్తించిన ఎస్సైని రూరల్ సిఐ సుబ్బనాయుడు అభినందనలు తెలిపారు.

# ప్రాయచిత్త దీక్షకు సంఘీభావంగా బగళాముఖీ అమ్మవారి ఆలయంలో పూర్ణహుతి హోమం

**పిట్టలవానిపాలెం, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండలం,చందోలు గ్రామంలోని బగళాముఖి అమ్మవారి దేవస్ధానం నందు బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వ యకర్త నామన వెంకట శివన్నారాయణ ముఖ్యఅతిథిగ పాల్గొని తిరుమలలోని శ్రీవారి లడ్డు విషయంలో జరిగిన అపరాధానికి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన 11రోజుల ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం తెలుపుతు



బగళవాముఖి అమ్మవారి ఆలయంలోన పూర్ణాహుతి హోమం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల బిజెపి సభ్యులు కొట్రా రామకృష్ణ,గంటా నాగమల్లేశ్వరరావు,విష్ణుమొలకల చంద్రమోహన్,పడమటి ధర్మారావు,చిల్ల సత్యనారా యణ, పిట్టలవానిపాలెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు హుస్సేన్ బేగ్,జనసేన నాయకులు రత్న కుమార్,నామన శ్యామ్,విశ్వహిందూ పరిషత్ బాపట్ల పట్టణ కార్యదర్శి బండ్రెడ్డి రజిని,జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన చింతాయపాలెం విద్యార్థులు

**కర్లపాలెం, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** ఉమ్మడి గుంటూరు జిల్లా చిలకలూరిపేట నందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు కర్లపాలెం మండలం చింతాయపాలెం కి చెందిన ఇరువురి విద్యార్థులు ఎంపికైట్లు ప్రధానోపాధ్యాయులు తోట వెంకట రాజు తెలిపారు.అండర్ 14బాలుర విభాగంలో వసంత పూర్ణ సాయి,అండర్19 బాలుర విభాగంలో పిట్టు చైతన్య రెడ్డి 68వ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు శ్రీకాకుళంలో జరిగే వాటికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల పిఈటి గోపిని ఉపాధ్యాయులు సిబ్బంది గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.



# పేద వృద్ధులకు నిత్యావసరాలు,వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** స్థానిక కొత్తపేట డి.ఎస్.కళ్యాణమండపం వేదికగా కీ.శే.దోగిపర్తి సుబ్బారావు 121వ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు దోగిపర్తి అనంత సాంబశివరావు, శివమోహనరావు, సుబ్బారావుల ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు, వదర బాధితులకు సుమారు వందమందికి దుస్తులు ,నిత్యావసరాలను పంపిణీ చేశారు.20మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్‌ను పంపిణీచేశారు.పంపిణీ కార్యక్రమంలో వారి మనుమలు,మనుమరాళ్ళు పాల్గొన్నారు.



# శ్రద్ధాసక్తులతో సామూహిక పితృతర్పణ కార్యక్రమం

**వినుకొండ, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** మహాలయ పక్షాల సందర్భంగా సామూహిక పితృతర్పణ కార్యక్రమం పురోహితులు యడవల్లి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో పట్టణంలోని గుంటి ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలోని ఆరామక్షేత్రం నూతన అపరకర్మల భవనం నందు ఆదివారం ఏర్పాటు చేశారు.



కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ చుండూరి శ్రీమన్నారాయణ, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్, గజవల్లి నాగపవన్ తదితరులు పాల్గొన్నారు.

# లయోలా స్కూల్‌లో రెండవ రోజు క్రీడాపోటీలు

**వినుకొండ, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** పట్టణంలోని లయోలా స్కూల్ నందు జరుగుతున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్బాల్ పోటీలు ఆదివారం రెండవ రోజు కొనసాగాయి. బాలుర విభాగంలో గుంటూరు, ప్రకాశం, కడప, తూర్పుగోదావరి, అనంతపురం, చిత్తూరు, విశాఖపట్నం, బాలికల విభాగంలో కర్నూలు, చిత్తూరు, విశాఖపట్నం, గుంటూరు, అనంతరం, కడప, క్వార్టర్స్ ఫైనల్స్‌కు వచ్చినట్లు స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఎస్. సురేష్‌కుమార్ తెలిపారు.



# తెనాలి డివిజన్ జెంసి ఎస్సీ, ఎస్టీ, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**తెనాలి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త) :** తెనాలి డివిజన్ జెఎసి ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఐతానగర్ శ్రీ పొట్టి శ్రీరాములు కమ్యూనిటీ హాల్లో ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు వెలువడించిన తీర్పును వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఐకమత్యంగా మెలుగుతున్న మాల, మాదిగలను వర్గీకరణ పేరుతో విడదీయడం అన్యాయమని



మాలమహానాడు జేఏసీ నేతలు, సీనియర్ కౌన్సిల్, హైకోర్టు అడ్వకేట్ బి.శశిభూషణ్, కారుమంచి రవికుమార్, పంతగాని రమేష్, దాసరి చెన్నకేశవులు, పొందుగుల చైతన్యలు ప్రసంగించారు. కుట్రపూరిత రాజకీయాలతో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలను వర్గీకరణ చేస్తే తగిన మూల్యం చెల్లించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో దళితులు ఉద్యమకారులుగా కాకుండా రాజకీయ నాయకులుగా ఉద్భవిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో తొలుత పిల్లి విద్యాసాగర్, గెడ్డేటి సుందర్ సునీల్ సభాధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బండికల్ల బుల్లయ్య, బొనిగల ప్రదీప్, కంచర్ల కోటేశ్వరరావు, అక్కిదాసు కిరణ్‌కుమార్, కనపర్తి అబ్రహం లింకన్, కారుమంచి సునీల్ సందీప్, గోవతోటి మనోజ్, యంద్రపాటి అశోక్‌కుమార్, సమత, కారుమంచి భానుప్రకాశ్, కంచర్ల అజయ్‌కుమార్, మధిర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక యాజమాన్య పద్ధతులతో అత్యధిక లాభాలు

**యడ్లపాడు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితులలో అధునాతన శాస్త్రీయ పద్ధతులలో యాజమాన్యం పద్ధతులు చేపట్టి కొద్దిపాటి మెలుకువలు పాటించినచో అత్యధిక లాభాలు సాధించవచ్చునని యడ్లపాడు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ.

**దూడల మరణాలు తగ్గించడం :** దూడ తల్లి గర్భంలో వుండగానే జాగ్రత్త పాటించి తల్లికి సరియైన పోషకాలు అందించాలి. తల్లికి డ్రై పిరియడ్‌లో పూర్తి విశ్రాంతినిచ్చి సరియైన మేత, పోషకాలు అందించాలని, దూడ పుట్టిన మూడు గంటలలోపే ముర్రుపాలు త్రాగించాలి. దీనివలన రోగనిరోధక శక్తి పెంపొందించుకొని దూడల మరణాలు తగ్గుతాయని, అదియేకాక పుట్టిన 7-10రోజులకు మొదటి సారి మరియు ప్రతినెలకు ఒక్కసారి చొప్పున 6నెలల వరకు నట్టల నివారణ మందులు త్రాగించాలి. అంతేకాక పేలు, గోమార్లు, పిడుదల బారిన పడకుండా జాగ్రత్తలు, మందులు వాడాలి. దూడలకు శుభ్రమైన పాలు, గడ్డి, పరిసరాలలో ఏర్పాటు చేయాలి. అదేవిధముగా దూడలకు ప్రత్యేక దాణా తయారు చేయించి, మినరల్ బ్రిక్స్ ఏర్పాటులో ప్రత్యేక శ్రద్ధ వహించి తినిపించాలి. నిర్ణీత కాలవ్యవధిలో టీకా మందులు ముందు జాగ్రత్తగా వేయించినట్లైతే ప్రమాదకర వ్యాధులను అరికట్టి దూడల మరణాల శాతం తగ్గించవచ్చునన్నారు.

**మొదటి ఈత వయస్సు :** ఈ వయస్సు 4సంవత్సరాల నుంచి 3 సంవత్సరాలకు సాధించుట దూడ దశలోనే శాస్త్రీయ పద్ధతులలో పెంచువిధానం ప్రారంభించాలి. దీనికి అనగా 3నెలల వయస్సు వరకు శరీరబరువులో 1/10వ వంతు పాలు త్రాగించుతూ తర్వాత సమీకృత



దూడల దాణా ఇస్తూ పచ్చిగడ్డి, ఎండుగడ్డి తగు మోతాదులో అందిస్తూ లవణ మిశ్రమాలు అందించినట్లైతే త్వరగా బరువు పెరిగి సరైన సమయంలో ఎదకు వచ్చి కట్టి, తక్కువ వయస్సులోనే దూడను పెడుతుందన్నారు.

**ఈతకు ఈతకు మధ్య వ్యవధి :** ఇప్పుడు ఉన్న 2సంవత్సరాల వ్యవధిని అత్యల్పంగా ఒక సంవత్సరం వరకు సులువుగా తగ్గించవచ్చునని, మనం సాధారణంగా పశువుల జీవనానికి,మేత మరియు దాణా ఇస్తాం. పాడి పశువు ఒకసారి ఈనిన తరువాత 2నెలలలో తిరిగి కట్టి చూడి మేయాలంటే అపశువు పునరుత్పత్తి కొరకు అదనంగా దాణా ఇవ్వాల్సి ఉంటుంది. వాటితో పాటు లవణ మిశ్రమాలు కూడా ఇస్తే సకాలంలో ఎదకు వచ్చి 2నెలల్లో కట్టి ఈనిన ఒక సంవత్సరము వ్యవధిలోనే మళ్ళీ ఈనుతుందని, అందువలన ప్రతి పశువు ఈనిన 45రోజుల నుండి 60రోజులలోపు తప్పక చూడి కట్టించే ఏర్పాటు చేయాలని, ప్రతి రైతు పశువు యొక్క ఈనిన చూడు కట్టిన వివరాలను నమోదు చేయలన్నారు. మూడు నెలలైనా చూడి నిలువకపోతే వెంటనే సరైన చికిత్స చేయించాలన్నారు.

**రోజూ పాల దిగుబడి :** ప్రతి పశువుకు ముక్కలు చేసే గడ్డి పచ్చి గడ్డిని లేదా ఎండు గడ్డిని సమపాళ్లలో మేపుతూ, సమీకృత దాణాను గేదె 2 లీటర్ల పాలకు ఒక కిలో దాణా మరియు ఆవుకు 2.5 లీటర్ల పాలకు ఒకకిలో దాణాయిస్తూ అదనంగా ఒక కిలో సాధారణ జీవనానికి యిచ్చినట్లైతే ప్రతి పశువు నుంచి దాని పూర్తి సామర్థ్యం మేర పాలను పొందవచ్చునన్నారు. అంతేకాక పరిశుభ్రమైన నీటిని తగినంత అందుబాటులో వుంచి సక్రమమైన యాజమాన్య పద్ధతులను పాటించినట్లైతే జాతి పాడి పశువు నుండి ప్రస్తుతం పొందుచున్న 3లీటర్ల నుండి 8లీటర్ల పాలను రోజు వారి దిగుబడిని పొందవచ్చునన్నారు.



యడ్లపాడు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రాధాకృష్ణ

**సగటు ఈతలు :** ఒక పశువు నుండి అత్యధికంగా 6 ఈతలలో పాలను, దూడలను పొందుటకు ఈత ఈతకు మధ్య వ్యవధిని పైన తెలిపిన ప్రకారం తగ్గించుకున్నట్లైతే అపశువు యొక్క జీవితకాలంలో దాని పూర్తి సామర్థ్యమును ఉపయోగించుకొనవచ్చునన్నారు. పై విధముగా సరియైన శాస్త్రీయ మేలైన యాజమాన్య పద్ధతులు, మంచి అనుభవం వున్న పశువైద్య నిపుణుల సలహాలను పాటించి పాడి పశువుల పెంపకం చేపట్టినట్లయితే రైతులకే కాక రాష్ట్ర అదాయానికి, దేశానికి మేలు చేసిన వారవుతారన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**కొల్లూరు, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త) :** వరద ముంపు పరిధిలో ఉన్న కొల్లూరు మండలంలోని లంక గ్రామాల్లో వరదల్లో నష్టపోయిన 200మందికి ఒక్కొక్క కిట్ రూ.800విలువ గల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం చేశారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి, సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.వి.నరసింహారావు, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయ్యా రమాదేవి, 108ఉద్యోగుల సంఘం బాపట్ల డివిజన్ ఇన్‌చార్జి ఆలూరి రవి, జిల్లా నాయకులు గీతా దేవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.ఝాన్సీ, ఆశావర్కర్లు జిల్లా అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ, అన్ని



సంఘాల వారు కలసి నిత్యావసర వస్తువులు అందించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ కృష్ణానది తీర ప్రాంతంలో కొల్లూరు లంక గ్రామాల్లో వివిధ పధకాల్లో పని చేస్తున్న కార్మికులు ఇతర అనేక మంది అసంఘటిత రంగంలో, భవన నిర్మాణం, ముఠా కార్మికులు వరద వల్ల సర్వం కోల్పోయారు. బాధ్యత కలిగిన సియుటు కార్మికులకు అన్ని సందర్భాల్లో అండగా ఉంటుందని, ఆ నేపధ్యంలో బాపట్ల జిల్లా పరిధిలో 200మంది కార్మిక కుటుంబాలకు నిత్యావసరాలు దుస్తులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. నిత్యం పోరాటంలో ముందుండే సిఐటియు వరదల్లో అనేక మందికి వేల మందికి విజయవాడ కేంద్రంగా అన్నదానాలు అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు గ్రామాల్లో ప్రజలను ఆదుకోవాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా వివిధ ప్రజా సంఘాల నాయకులు టి.కృష్ణమోహన్, బి.అగస్టిన్, టి.సురేష్, జి.సుధాకర్, బి.సుబ్బారావు, పి.నాగమల్లేశ్వరరావు, కృపానందం, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలసిన చిలకలూరిపేట బిసి సంఘ నాయకులు

**చిలకలూరిపేట, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీకి చెందిన బిసి సీనియర్ నాయకులు రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ అధినేత కంచర్ల శ్రీనివాసరావు, టిడిపి మాజీ కౌన్సిలర్ తెల్లబాటి మోహనకృష్ణ, టిఎన్‌టియుసి



రాష్ట్ర నాయకుడు కంచర్ల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు గుడిపల్లి సాంబశివరావులు ఆదివారం కేంద్ర పార్టీ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న పలు కార్పోరేషన్ల నామినేటెడ్ పదవులలో టిడిపి బిసి నాయకులు గుడిపల్లి సాంబశివరావుకు రాష్ట్ర డైరక్టర్‌గా స్థానం కల్పించాలని కోరారు. చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకుతాము రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలసినట్లు వారు తెలిపారు.

# కార్యకర్తలకు తెదేపా అండగా ఉంటుంది : ఎమ్మెల్యే ఆనందబాబు

**కొల్లూరు, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త) :** ఇటీవల మరణించిన కొల్లూరు గ్రామానికి చెందిన జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి గుళ్ళపల్లి అరుణకుమారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి వారికి ధైర్యం చెప్పి తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని అని తెలియజేసి మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు, కొల్లూరు మండల తెలుగుదేశం



పార్టీ అధ్యక్షులు, మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్, మున్నంగి హనుమంతరావు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రతి గ్రాడ్యుయేట్ ఓటును నమోదు చేయించాలి : ఎమ్మెల్యే అరవిందబాబు

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ



ఓటర్ వెరిఫికేషన్‌తో పాటు క్లస్టర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటును నమోదు చేయించాలని వారు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్నికలలో ముందుకు వెళ్లాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రికి బహుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ పిలుపునిచ్చారు. క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జిలు, యూనిట్‌కు సంబంధించిన నాయకులు గ్రాడ్యుయేట్స్‌ను ఖచ్చితంగా కలిసి వారికి ఓటు ప్రాధ్యన్యత తెలిపి సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ విజయం సాధించే విధంగా పార్టీ ప్రతిష్ఠత పెంచే విధంగా ఎన్నికలలో విజయం ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆయా విభాగాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# తేజ నర్సింగ్‌హోం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం

**చిలకలూరిపేట, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** మండలంలోని గోపాళంవారిపాలెం గ్రామంలో నరసరావుపేట తేజ నర్సింగ్‌హోం ఆధ్వర్యంలో ప్రముఖ ఎముకలు, కీళ్లు, నరముల వైద్య నిపుణులు బొట్ల రఘుప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న స్త్రీల వ్యాధులు ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ బొట్ల పార్వతి, జనరల్ మెడిసిన్ వైద్యనిపుణులు




డాక్టర్ బొట్ల రంగతేజ, స్త్రీలవ్యాధులు, ప్రసూతి వైద్యనిపుణులు డాక్టర్ కర్నాటి శ్రావణి, వ్యాధి నిర్ణయశాస్త్ర వైద్యులు డాక్టర్ వి రాధిక బృందం గ్రామంలోని 450మంది రోగులకు వివిధరకాల పరీక్షలు



నిర్వహించారు. అనంతరం వారికి 2లక్షల రూపాయిలు విలువచేసే మందులను ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, చిలకలూరిపేట రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులు ముత్తినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని తమ సహయ సహకారాలు అందించారు.

# మురళీకృష్ణ విశ్రాంత జీవనం ఆదర్శ వంతం కావాలి : మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త) :** విధి నిర్వహణలో నిబద్ధతతో సేవలు అందించిన మురళీకృష్ణ విశ్రాంత జీవనం ఆదర్శ వంతం కావాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆకాంక్షించారు. విద్యుత్‌శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఆవుల మురళీకృష్ణ యాదవ్ పదవీ విరమణ సందర్భంగా తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం తెనాలి డివిజన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఘనంగా వీడ్కోలు సత్కార సభ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గౌతమ్ గ్రాండ్ హోటల్ నందు జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆత్మీయ అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడ రాజీ పడకుండా సేవలందించిన వ్యక్తి మురళీకృష్ణ యాదవ్ అని ప్రశంసించారు. రిటైర్ అయిన



మురళీకృష్ణ దేవుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్యుత్ శాఖలో అనేక పదవుల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన మురళీకృష్ణ ఆదర్శంగా నిలవడం సంతోషకరమన్నారు. సత్కార గ్రహీత రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఉన్నత అధికారిగా కాకుండా సాధారణ ఉద్యోగిగా వ్యవహరిస్తూ, సిబ్బందికి చేరువగా ఉంటూ విధులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మురళీకృష్ణ యాదవ్ దంపతులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ సూపరిండెంటెండ్ ఇంజనీర్ డాక్టర్ ప్రత్తిపాట విజయ్‌కుమార్, తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు ఎన్.రాజశేఖర్, మోటుపల్లి శ్రీరామ్‌మూర్తి, నాగోతు అర్లయ్య, నార్ని శివరామకృష్ణప్రసాద్, పరుచూరి పవన్‌కుమార్, పలువురు పాల్గొన్నారు.

# వన్‌టౌన్ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణం

**నకరికల్లు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** నరసరావుపేట వన్‌టౌన్ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోని ప్రమాణ స్వీకారా మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా పాల్గొన్నారు. ఎమ్మెల్యే



డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ నూతన కార్యవర్గనికి శుభకాంక్షలు తెలిపారు. వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి వినియోగదారులకు మంచి సేవలందించాలని సూచించారు. ప్రభుత్వపరంగా, అధికారులకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కారిస్తామని తెలిపారు. వ్యాపారులు స్వచ్ఛగా తమ వ్యాపారాలు చేసుకోవచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తాను వన్‌టౌన్ కిరణ్‌మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు ఘనంగా సత్కారించారు.

# రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్‌సి కమీషన్ చైర్మన్‌ను నియమించాలి

## -రాష్ట్ర ఎస్‌టియు ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు

**చిలకలూరిపేట, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 12వ పిఆర్‌సి కమీషనర్ చైర్మన్‌ను నియమించాలని ఎస్‌టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు



అన్నారు. ఆదివారం ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయంలో చిలకలూరిపేట ఎస్‌టియు ప్రాంతీయ శాఖల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఏరియా కార్యదర్శి వినుకొండ అక్కయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు మాట్లాడుతూ కమీషన్ చైర్మన్‌ను నియమించే లోపు దసరా పండుగ కానుకగా 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి ప్రాథమిక పాఠశాలల విలీనం వచ్చే విద్యాసంవత్సరం నుంచి విరమించుకుంటామని తెలియచేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర డైరీకమిటీ కన్వీనర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలపై దృష్టి సారించాలని కోరారు. గత ప్రభుత్వం పాఠశాలలకు మేనేజ్‌మెంట్ గ్రాంటును విడుదల చేయలేదని, ఈ ప్రభుత్వమైనా ఈ విద్యాసంవత్సరంనుంచి ఎస్‌ఎంసి గ్రాంటు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌టియు నాయకులు మేకల కోటేశ్వరరావు, వడ్లాన జయప్రకాష్, షేక్ ముగ్బుల్‌భాషా, దుర్గాప్రసాద్, జి కోటేశ్వరరావు, సతీష్‌కుమార్, బొంతా రవి, మస్తాన్‌వలి, చావలి మల్లేశ్వరరావు, యం శారదా, నాగూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సభ్యుల సేవా దృక్పధం స్ఫూర్తిదాయకం : కొత్త సుబ్రహ్మణ్యం

**తెనాలి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త) :** సామాజిక సేవా దృక్పదంతో సంస్థ సభ్యులు అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమని మానవతా సంస్థ రీజనల్ ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఇటీవల వరదలకు నష్టపోయిన లంక గ్రామాలకు చెందిన 1250కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, టవల్స్ పంపిణీకి షుమారు 5లక్షల మేర ఆర్థిక సహాయం అందజేసిన మానవతా సభ్యులను ఆదివారం జరిగిన మానవత సర్వసభ్య సమావేశంలో సాదరంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ రీజనల్ ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నాయని ఇందుకు సహకరిస్తున్న సభ్యులు అభినందనీయులని అన్నారు. ఇదే



స్ఫూర్తితో సంస్థ కమ్యూనిటీ హాల్ నిర్మించే ప్రయత్నం చేద్దామని సూచించారు. సంస్థ ఛైర్మన్ కొలసాని రామ్‌చంద్ మాట్లాడుతూ సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఒక మంచి వేదిక ఉంటే దాతలు ముందుకు వస్తారు అనేందుకు ఇదో నిదర్శనమని అన్నారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఓంకార్ ప్రసాద్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు పెంచే కార్యచరణను చేపట్టినట్లు తెలిపారు. ఇదే కార్యక్రమంలో కూరపాటి రవీంద్రనాధ్, కళ్యాణి దంపతులు, ఇంటర్మీడియట్ విద్యార్థిని తుళ్ళూరి తేజస్వినికి రూ.10,000, డిగ్రీ విద్యార్థి జనార్ధనరావుకి అన్నాబత్తుని శ్రీధర్ రూ.12,000లు ఆర్థిక సహాయం మానవత సంస్థ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి, పి.వెంకట్, పరిమి వాసు, డి.సోమయ్యశాస్త్రి, ఎస్.వి.శర్మ, వెంపటి సత్యనారాయణ, ఎం.రవీంద్రనాధ్, వై.రోహిణి మానవత సభ్యులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ నూతన కమిటి ఎన్నిక

**పొన్నూరు, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల యుటిఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా కె.విజయరాజు, పి.పార్థసారథి, సహాధ్యక్షులుగా ఎం.శ్రీనివాసరావు, షేక్ పర్వీన్, గౌరవాధ్యక్షులుగా ఐ.శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా కె.శ్రీనివాసరావుతోపాటు మరో తొమ్మిది మంది కార్యదర్శులు, ఏడుగురు కౌన్సిలర్లు, 20మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటి అధ్యక్షుడు కె.విజయరాజు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందున యుటిఎఫ్ శాఖ బలోపేతానికి, సభ్యులకు సేవలందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ



నూతన కమిటి సభ్యులను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులకు, ఇతర సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎయంజి పాఠశాలలో ముగిసిన బాక్సింగ్ పోటీలు

**చిలకలూరిపేట, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** ఉమ్మడి గుంటూరుజిల్లా స్కూల్‌గేమ్స్ బాక్సింగ్‌పోటీలు ఎయంజి పాఠశాలలో ఆదివారంతో ముగిసాయి. ఈ పోటీలలో పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాలనుంచి 190మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనపరిచిన క్రీడాకారులను గుంటూరుజిల్లా



బాక్సింగ్ జట్టుకు ఎంపికచేశారు. కాగా ఆదివారం బాక్సింగ్‌పోటీల ముగింపు శిబిరంలో పల్నాడుజిల్లా కార్యదర్శి సురేష్‌కుమార్, నరసింహరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎయంజి హైస్కూల్ హెచ్‌యం కృపాదానం, బాపట్ల జిల్లా స్పోర్ట్స్ అధారిటి బాక్సింగ్ కోచ్ విశ్వనాధ్, జిల్లా పిఈటి అసోసియేషన్ అధ్యక్షులు ఖాదర్‌మస్తాన్, జోన్ అధ్యక్షులు ఖాసీం బుడే వ్యాయామ ఉపాధ్యాయులు సాంబశివరావు, సరళ, రమాదేవి, ఇమ్మానియేల్, వెంకటేశ్వరరెడ్డి, రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త : నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారంపర్యటించారు. పట్టణంలోని 12వార్డులో వైకాపా నాయకులు షేక్ యూనస్ మాతృమూర్తి షేక్ జానీబేగం మృతి చెందారు. సమాచారం తెలుసుకుని వారి మృత దేహానికి పూలమాలలు వేసి డాక్టర్ గోపిరెడ్డి నివాళి అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు భూమిరెడ్డి కొండారెడ్డి, మౌలానా, జిలాని, పాలపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రొంపిచర్ల



మండలం కొత్తపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ జక్కిరెడ్డి పెద్ద తిప్పారెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. స్వయంగా భౌతికకాయంతో ఉన్న ట్రాక్టర్‌ను నడిపారు. అంతిమయాత్రలో పాల్గొని నివాళి అర్పించారు. వారి సేవలను గుర్తు చేసారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. కార్యక్రమంలో డాక్టర్‌గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట నాయకులు పచ్చవరవి, రంగారెడ్డి, వెంకటరావు, బి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యనిర్వహణాధికారిగా నిడమానూరి శ్రీనివాసరావు

**పొన్నూరు, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా నిడమానూరి శ్రీనివాసరావు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో బ్రాహ్మణకోడూరు గ్రూపు టెంపుల్స్ కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ములుకుదురుకు బదిలీ అయ్యారు. సూపరింటెండెంట్‌గా పల్నాడు జిల్లా ఇసప్పాలెం మహంకాళి అమ్మవారి దేవాలయంలో విధులు నిర్వహించారు. అంతకు ముందు పొన్నూరు లోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో వివిధ హోదాల్లో పనిచేశారు. ములుకుదురులో బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు దేవాలయం అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.



ఎమ్మెల్యే ధూళిపాళ్ళ సహాయ సహకారంతో దేవాలయంలో శిథిలావస్థకు చేరిన వాహనశాలను ఆధునీకరించడం, దేవాలయం ప్రాంగణంలో ఫ్లోరింగ్ లెవల్ పెంచడం, విద్యుత్‌కు సంబంధించిన వైరింగ్ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ దృష్టికి ఈ పనులను తీసుకెళ్ళి ఆయన సూచనలు, సలహా మేరకు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దేవాలయం మేనేజర్‌గా పనిచేసిన రమేష్ నుండి బాధ్యతలను స్వీకరించారు.

# కారు ఢీకొని వృద్ధుని మృతి

**చిలకలూరిపేట, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** మండలంలోని గంగన్నపాలెం గ్రామానికి చెందిన గుంజి రామారావు(70) పాలవ్యాపారం చేస్తూ ఉంటాడు. దీనిలోబాగంగా ఆదివారం ఉదయం తమ గ్రామంనుంచి పాలు సేకరించి ద్విచక్రవాహనంపై పాలక్యానులు పెట్టుకొని చిలకలూరిపేట పట్టణంలో ఖాతా దారులకు పాలుపోసి తిరిగివస్తుండగా కావూరు- కోమటినేనివారిపాలెం గ్రామాల మధ్య అతను ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని కారు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న గుంజి రామారావు తీవ్ర గాయాలై సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. స్థానికులు కారు డ్రైవర్‌ను పట్టుకొని పోలీసులకు అప్పచెప్పారు. చిలకలూరిపేట రూరల్‌పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# గ్రాండ్‌గా ఐఫా - 2024 అవార్డులు



**నేచురల్ స్టార్** నాని ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అరుదైన ఘనతను సాధించారు, ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం 'దసరా'లో తన అద్భుతమైన నటనకు మూడు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు (తెలుగు), సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఐఎమ్ఎ) అందుకున్న నాని ఇప్పుడు ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డు(ఐఐఎఫ్ఎ) ఉత్తమ నటుడు (తెలుగు) అవార్డుని అందుకున్నారు. ఐఫాలో దసరా సినిమాకిగానూ ఉత్తమ చిత్రం అవార్డును నిర్మాత సుధాకర్ చెరుకూరి అందుకున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన 'దసరా' అద్భుతమైన కథాంశం, పెర్ఫార్మెన్స్‌లతో ప్రశంసలు అందుకుంది. ధరణి పాత్రలో నాని ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్‌తో విమర్శలు, ప్రేక్షకులని ప్రశంసలని పొందారు. అవార్డ్ అందుకున్న

## ఉత్తమ నటుడు నాని, ఉత్తమ చిత్రం దసరా, ఉత్తమ దర్శకుడు అనిల్ రావిపూడి

సందర్భంగా నాని మాట్లాడుతూ.. 'దసరాకు లభించిన ప్రేమ, గౌరవం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఈ అవార్డులు మొత్తం నటీనటులు, టీం కృషి,అంకిత భావానికి నిదర్శనం. అందరికీ కృతజ్ఞతలు' తెలిపారు.

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'భగవంత్ కేసరి' సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఐఎమ్ఎ) 2023లో ఉత్తమ చిత్రం అవార్డు అందుకుంది. ఇప్పుడు డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎఐఎఫ్ఎలో భగవంత్ కేసరి చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా అవార్డు అందుకున్నాడు. ఎంటర్‌టైన్మెంట్, యాక్షన్ సినిమాలు చేసే అనిల్ రావిపూడి 'భగవంత్ కేసరి'లో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కాన్సెప్ట్‌తో బిగ్ హిట్ కొట్టారు. గొప్ప కథాంశంతో విమర్శకులు, ప్రేక్షకులు ప్రశంసలు అందుకొని ఇప్పుడు ఐఐఎఫ్ఎలో ఉత్తమ దర్శకుడు అవార్డ్‌ని అందుకున్నారు. ఫైన్ స్కీన్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన భగవంత్ కేసరి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లోని యూనిక్ ఎలిమెంట్స్‌తో సీరియస్ సబ్జెక్ట్‌ను బ్లెండ్ చేయడం డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎబిలిటీ నిదర్శనంగా నిలిచింది.

ప్రతిష్ఠాత్మక ఐఫా (ఐఐఎఫ్ఎ-2024) అవార్డుల ఉత్సవం అబుదాబి వేదికగా ఘనంగా జరిగింది. హీరో తేజ సజ్జా, రానా హోస్ట్ చేసిన ఈ వేడుక కన్నుల పండుగగా సాగింది. ఈ వేడుకలో తేజ సజ్జా ఎనర్జిటిక్ హోస్టింగ్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచింది.

# 'జిగ్రా' మూవీని తెలుగులో విడుదల చేస్తున్న రానా దగ్గుబాటి..

సినిమాకు భాషతో, హద్దులతో సంబంధం లేదు. అందుకు ఉదాహరణగా నిలుస్తోంది 'జిగ్రా' మూవీ. ఆలియా భట్, వేదంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రంపై బాలీవుడ్‌లో మంచి అంచనాలున్నాయి. ఇప్పుడు ఈ అంచనాలు దక్షిణాదికి వ్యాపించనున్నాయి. మంచి సినిమాలకు తనవంతు ఆదరణను ఎప్పుడూ తెలియజేసే హీరో రానా దగ్గుబాటి. ఈ సినిమాను తెలుగులో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. 'జిగ్రా' చిత్రాన్ని తెలుగులో ఏషియన్ సురేష్ ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా.. ధర్మ ప్రొడక్షన్స్ సి.ఇ.ఒ అపూర్వ మెహతా మాట్లాడుతూ 'ప్రతిష్ఠాత్మక చిత్రమైన బాహుబలి, ఘాజి ఎటాక్ వంటి సినిమాలతో ధర్మ ప్రొడక్షన్స్‌తో రానా దగ్గుబాటికి మంచి అనుబంధం ఏర్పడింది. ఇప్పుడు 'జిగ్రా' తెలుగులో విడుదల కోసం రానాతో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ సంస్థతో చేతులు కలపటం గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకకులకు మంచి సినిమాలు అందించాలనే మా అంకితభావం మరోసారి దీంతో స్పష్టమవుతోంది. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మాండంగా విడుదల చేయడానికి సమాయత్తమవుతున్నాం.ఇండియన్ సినిమాలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుకోవటానికి మరో ముందడుగుగా మేం భావిస్తున్నాం' అన్నారు.

రానా దగ్గుబాటి మాట్లాడుతూ, 'జిగ్రా' కథలో మంచి సోల్ ఉంది. భాషతో సంబంధం లేకుండా ఎవరికైనా ఇది కనెక్ట్ అవుతుంది. ఇలాంటి వైవిధ్యమైన కథతో రూపొందిన ఈ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించాలని భావించాం. అందుకనే ధర్మ ప్రొడక్షన్స్‌తో కలిసి నేను, ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్నామని గర్వంగా తెలియ జేస్తున్నాం. ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం భాష, సరిహద్దులతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుందనటంలో సందేహం లేదు' అన్నారు.

ఆలియా భట్‌ను ఇప్పటి వరకు ఎన్నడూ చూడనటువంటి ఓ సరికొత్త యాక్షన్ ప్యాక్ట్ రోల్‌లో చూడబోతున్నాం అన్నారు. ధర్మ ప్రొడక్షన్స్ సమర్పణలో విడుదలైన బాహుబలి ఫ్రాంచైజీ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌ను సాధించిన సంగతి తెలిసిందే. అదే జోరుని ఘాజీ ఎటాక్‌తోనూ ఈ సంస్థ కొనసాగించింది. తాజాగా ఎన్టీఆర్, జాన్వీకపూర్ జంటగా నటించిన దేవర పార్ట్1ను కూడా హిందీలో విడుదల చేసింది సంస్థ. వయాకామ్ 18 స్టూడియోస్, ధర్మ ప్రొడక్షన్స్, ఎటర్నల్ షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ సమర్పణలో కరణ్‌జోహార్, అపూర్వమెహతా, ఆలియాభట్, షాహిన్ భట్, సోమెన్ మిశ్రా నిర్మాతలుగా రూపొందిన 'జిగ్రా' చిత్రం అక్టోబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదలవుతుంది.



## కర్ణాటక ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్‌లోకి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ



**పీపుల్స్ మీడియా** ఫ్యాక్టరీ అంటే కచ్చితత్వానికి, ఓ క్వాలిటీ ప్రొడక్ట్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ తన విజన్‌తో నిర్మిస్తున్న చిత్రాలు, ముందుకు వెళ్తున్న తీరుతో టాలీవుడ్‌లో ఓబ్రాండ్‌ఏర్పడింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఓ స్థాయిలో ఉంటున్నాయి. భారీబడ్జెట్ చిత్రాలకు టీజీ విశ్వప్రసాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు. ఓవర్సీస్‌లో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీకి ఉన్న పట్టు గురించి అందరికీ తెలిసిందే.ఇప్పటి వరకు టాలీవుడ్‌లో సత్తా చాటిన పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఇకపై శాండిల్ వుడ్ ఏలేందుకు సిద్ధమైంది. కన్నడ డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి టీజీ విశ్వప్రసాద్ అడుగు పెట్టబోతున్నారు. కేఆర్‌జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్స్ మీడియాఫ్యాక్టరీ ఇకపై అక్కడ సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేయనుంది.

# 'స్వాగ్'లో మహారాణి రుక్మిణీదేవిగా రీతువర్మ



పలు క్రేజీ ప్రాజెక్ట్స్ చేస్తోంది రీతు వర్మ. ఆమె అప్ కమింగ్ రిలీజ్ 'స్వాగ్'తో మరోసారి ప్రేక్షకుల్ని అలరించబోతోంది.

స్వాగ్ సినిమాలో వింజామర వంశ మహారాణి రుక్మిణి దేవి పాత్రలో రీతూ వర్మ కనిపించనుంది. మహారాణి రుక్మిణీదేవి పాత్రతో ఆమె అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్వాగ్‌లో రీతువర్మ క్యారెక్టర్ హైలెట్ కానుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేసేందుకు ఇష్టపడే రీతు వర్మ. మహారాణి రుక్మిణీదేవి పాత్ర కోసం ప్రత్యేకంగా సన్నద్ధమైంది. ఆమె ఎఫర్ట్ స్కీన్ మీద కనిపించబోతోంది. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది.

**అందం, ప్రతిభగల** అతితక్కువ మంది తెలుగు హీరోయిన్స్‌లో ఒకరు రీతువర్మ. పెళ్లి చూపులు, టక్ జగదీశ్, వరుడు కావలెను, కనులు కనులు దోచాయంటే వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీతు వర్మ, పిలిం మేకర్స్‌లో ప్రామిసింగ్ యంగ్ యాక్ట్రెస్‌గా పేరు సంపాదించుకుంది. తెలుగుతో పాటు తమిళంలో

## దేవరలో అందంతో ఆకట్టుకున్న లత విశ్వనాథ్




**మన తెలుగు అమ్మాయి** లత విశ్వనాథ్ దేవర సినిమాలో కనిపించినంతసేపు తన అపూర్వమైన నటన శైలితో, అందం అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ అమ్మడు ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా యాక్టివ్‌గా ఉంటుంది మంచి ఫాలోయింగ్ కూడా ఉంది. రెగ్యులర్‌గా అప్డేట్స్‌తో పాటు గ్లామర్ ఫొటో షూట్‌లు కూడా షేర్ చేస్తుంది.

## హీరోయిన్ హేమలత రెడ్డికి గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు



**నిన్నా చానన్నా** సినివనాతో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హేమలత రెడ్డి నేడు గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు - బెస్ట్ టాలెంట్, బెస్ట్ ఫొటో జెనిక్ ఉపశీర్షికలు మీద అవార్డు అందుకున్నారు. కిరీటం గెలిచిన తర్వాత హేమలత రెడ్డి తన గ్లోరీ కిరీటంతో అంతర్జాతీయ షూట్ చేసారు, గ్లామన్ డైరెక్టర్ మన్‌దువా కూడా అక్కడ ఉత్సాహంగా తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ నెల 28న హైదరాబాద్‌కి తిరిగి వచ్చిన తర్వాత గచ్చిబౌలిలోని డెక్కన్ సరై గ్రాండ్‌లో గ్రాండ్ సెలబ్రేషన్స్ చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ హేమలతా రెడ్డి మాట్లాడుతూ, నేను ఎప్పటి నుండో ఇండస్ట్రీలో ఉన్నాను. జెమిని టీవిలో ఒక యాంకర్‌గా మొదలు పెట్టి సీరియల్స్ చేశాను. ఆ తరువాత ప్రొడక్షన్ మీద ఇంట్రెస్ట్‌తో ప్రొడ్యూసర్ కావాలి అనుకుని ఒక సినిమా తీశాను. ఆ తర్వాత కోవిడ్ టైంలో ఫ్యాషన్ సైడ్ ట్రై చేశాను. సెలెక్ట్ అయ్యి రౌండ్స్ అన్ని వర్చువల్స్ కంప్లీట్ చేశాను. ఫైనల్ సెలక్షన్స్‌కి మలేషియా వెళ్లాను. దక్షిణాది నుండి నేను మాత్రమే వెళ్లగలిగాను. చివరిగా గెలిచాను. మన మాతృభాష తెలుగులోనే నేను అక్కడ ప్రశ్నలకు ఏ సమాధానాలు ఇచ్చాను. అక్కడ నార్త్ అండ్ సౌత్ అనే పార్షియాలిటీ లేదు.అటు నటన, అలాగే ఇటు గ్లామర్ రెండు కష్టమైన పనులే.నేను ప్రొడ్యూసర్‌గా హీరోయిన్‌గా చేసిన సినిమా నిన్ను చూస్తూ ఆ సినిమాలో సుహాసిని, సుమన్, సయాజి షిండే లాంటి సీనియర్ నటులతో నటించాను. వాళ్ల దగ్గర నుంచి ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా సుహాసిని ఎన్నో మంచి టిప్స్ ఇచ్చారు.అలాగే నా కుటుంబం నుండి మంచి సపోర్ట్, ముఖ్యంగా మా నాన్నా నాకు చాలా సపోర్ట్‌గా నిలిచారని అన్నారు.గ్లామన్ డైరెక్టర్ మన్ దువా మట్లాడుతూ, గ్లామన్ మిస్ అండ్ మిస్సెస్ ఇండియా పోటీని నిర్వహించడం చాలా ఆనందంగా వుంది. హేమలతా రెడ్డి గెలిచారు అన్నారు.




**గ్లోబల్ స్టార్** రామ్‌చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్,ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా మూవీ నుంచి సెకండ్ సాంగ్ 'రా మచ్చా మచ్చా..' సాంగ్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. తెలుగు, తమిళంతో పాటు 'రా మచ్చా మచ్చా..' అంటూ సాగే ఈ పాట హిందీలో 'ధమ్ తు దికాజా ..' అంటూ అలరించనుంది. రామ్‌చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా తెరకెక్కిన ఈ పాట సెప్టెంబర్ 30న పాట రిలీజ్ అవుతుంది. కాగా శనివారం ప్రోమో విడుదలైంది. రా మచ్చా మచ్చారా.. అంటూ సాగుతున్న ఈ పాటను ఇండియన్ సినీ హిస్టరీలో నెవ్వర్ బి ఫోర్ అనేలా స్టార్ డైరెక్టర్ శంకర్ తన మార్క్‌ను చూపిస్తూ తెరకెక్కించారని ప్రోమో చూస్తుంటే అర్థమవుతుంది. ఎనర్జిటిక్, స్టైలిష్ లుక్ రామ్‌చరణ్ ఆకట్టుకుంటున్నారు. ఇక గ్రేస్‌తో ఆయన వేసిన హుక్ స్టెప్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. ఈస్టెప్ నెట్టింట ఓ రేంజ్‌లో వైరల్ అవుతుందనటంలో సందేహం లేదు. ఇందులో ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు రామ్‌చరణ్‌తో కలిసి డాన్స్ చేయటం విశేషం. అది కూడా భిన్నత్వానికి ఏకత్వమైన మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు ఇందులో భాగమవటం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృతులను బేస్ చేసుకుని పాటను శంకర్ వినూత్నంగా తెరకెక్కించారు. ఏపీలో గుసాడి, కొమ్ము, కోయ, తప్పెట గూళ్ల వంటి జానపద నృత్యాలతో పాటు వెస్ట్ బెంగాల్‌కు చెందిన చౌ, ఒరిస్సాకు చెందిన గుమ్రా, రానప్ప, పైకా దరువ వంటి వాటితోపాటు కర్ణాటకకు చెందిన హాలారి, ఒక్కలిగ, గౌరవర, కుణిత వంటి నృత్యరీతులను కూడా భాగం చేశారు. గ్రాండియర్ లుక్, డిఫరెంట్ సౌండింగ్‌తో పాటు పల్లవి వింటుంటేనే డాన్స్ వేయాలనేంత ఎనర్జిటిక్‌గా వుంది. గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో మ్యూజిక్ సెన్సేషన్ తమన్ సంగీత సారథ్యంలో పాట రూపుదిద్దుకుంది. తెలుగు, తమిళం, హిందీలో నకాష్ అజీజ్ పాడిన ఈ పాటను తెలుగులో అనంత్ శ్రీరామ్ రాయగా, తమిళంలో వివేక్, హిందీలో కుమార్ రాశారు. ప్రోమోతో ఇక పూర్తి పాట వినాలనే ఆతృత అందరిలోనూ మరింతగా పెరిగింది.

# 30న 'గేమ్ చేంజర్' నుంచి 'రా మచ్చా మచ్చా..' సాంగ్ రిలీజ్



సెప్టెంబరు 30న పూర్తి విడుదల కానుంది. రామ్ చరణ్, కియారా అద్వానీ.. గేమ్ ఛేంజర్‌లో అలరించ డానికిరెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడి సిల్వర్ స్క్రీన్ చూడాలనే ఉత్సాహం అందరి లోనూ కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ టు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గేమ్ ఛేంజర్ రెడీ అంటోంది. లార్జర్ దెన్ లైఫ్ చిత్రాలను అబ్బుర పరిచే రీతిలో తెరకెక్కించే శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను రూపొందిస్తున్నారు.

గేమ్ ఛేంజర్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తుండగా తిరుణావుక్కరసు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# 'మా నాన్నసూపర్ హీరో' వేడుకలో సాంగ్ రిలీజ్

**నవదళపతి** సుధీర్ బాబు అప్ కమింగ్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో'లో ఎమోషనల్ ప్యాక్డ్ రోల్‌లో కనిపించనున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిఎఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి సెల్యూలాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ మూవీ టీజర్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ 'మా నాన్న సాంగ్' చార్ట్ బస్టర్ హిట్‌తో మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేసిన మేకర్స్ ఈ రోజు సెకెండ్ సింగిల్ వేడుకలో సాంగ్ రిలీజ్ చేశారు. జై క్రిష్ ఈ పాటని పర్ఫెక్ట్ వెడ్డింగ్ సెలబ్రేషన్ సాంగ్‌గా కంపోజ్ చేశారు. సేనాపతి భరద్వాజ్ పాత్రుడు రాసిన బ్యూటీఫుల్ మీనింగ్ ఫుల్ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. ఐశ్వర్య దరూరి, బృందా, చైతు సత్సంగి, అఖిల్ చంద్ర తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు.

ఈ సాంగ్‌లో సుధీర్ బాబు కూల్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఎలిగెన్స్ డ్యాన్స్ మూమెంట్స్ అదరగొట్టారు. సుధీర్‌బాబు, సాయిచంద్ ఆన్ స్కీన్ కెమిస్ట్రీ హైలైట్‌గా నిలిచింది. విజువల్స్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. వేడుకలో ఇన్సంట్ చార్ట్ బస్టర్ సెలబ్రేషన్స్ సాంగ్‌గా నిలిచింది. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో సాయిచంద్,రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సమీర్ కళ్యాణి సినిమాటోగ్రాఫర్ కాగా, అనిల్‌కుమార్ ఎడిటర్ ఝాన్సీ గోజాల ప్రొడక్షన్ డిజైనర్. మహేశ్వర్‌రెడ్డి గోజాల క్రియేటివ్ ప్రొడ్యూసర్. ఎమ్ విఎస్ భరద్వాజ్, శ్రవణ్ మాదాల, అభిలాష్ రెడ్డి కంకర ఈ చిత్రానికి కో రైటర్స్. మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11న గ్రాండ్‌గా విడుదల కానుంది.



30-9Pg5.qxd:30-9Pg5.qxd 01/01/01 6:20 AM Page 1



## ప్రతీకార దాడులకు రంగంలోకి

# హెజ్బుల్లా 'బ్లాక్ యూనిట్'

### అప్రమత్తమైన ఇజ్రాయెల్

**జెరూసలేం, సెప్టెంబరు 29:** హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లాను మట్టుబెట్టడంతో ఇప్పుడు ఆ సంస్థ ప్రతీకారం ఎలా తీర్చుకొంటుందనే అంశాన్ని ఇజ్రాయెల్ వ్యూహకర్తలు జాగ్రత్తగా గమనిస్తున్నారు. గతంలో ప్రపంచ వ్యాప్తంగా ఇజ్రాయెలీలను లక్ష్యంగా చేసుకొన్న ఓ యూనిట్ మళ్లీ రంగంలోకి దిగొచ్చని నిపుణులు చెబుతున్నారు. అదే యూనిట్ 910. దానిని బ్లాక్ యూనిట్ లేదా షోడో యూనిట్‌గా చెబుతుంటారు. ఆ ఉగ్ర సంస్థలో యూనిట్ 910 ఓ కోవర్ట్ విభాగం. గతంలో అమెరికా, ఐరోపా, ఆఫ్రికా, ఆసియాలో ఇజ్రాయెల్ వాసులను లక్ష్యంగా చేసుకొని పలు దాడులు చేసింది. దాదాపు 32 యేళ్ల క్రితం కూడా నాటి హెజ్‌బొల్లా నాయకుడు అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు చంపిన సమయంలో ఈయూనిట్ ప్రతీకార దాడులు చేసింది. హెజ్‌బొల్లా వద్ద ఉన్న అత్యంత రహస్య, ప్రమాదకర యూనిట్లలో దీనిని ఒకటిగా భావిస్తారు. తలాల్ హమియా అలియాస్ అబు జాఫర్ దీనికి నాయకత్వం వహిస్తున్నాడు. లెబనాన్ బయట హెజ్‌బొల్లా దాడులను ఇదే నిర్వహిస్తుంది. ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్ కోరుతో కలిసి పనిచేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా దీనికి టెర్రర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందని రీసెర్చర్ తాల్ బారీ పేర్కొన్నారు. వాటి సాయంతో ఇది వేగంగా దాడులు చేస్తుందన్నారు. గతంలో 1992లో ఈ యూనిట్ బ్యూనస్ ఎయిర్స్‌లో ఇజ్రాయెల్ దౌత్యకార్యాలయంపై బాంబు దాడి చేసింది. 1994లో అర్జెంటీనాలో యూదు కమ్యూనిటీ సెంటర్‌పై, 2012లో ఇజ్రాయెలీ పర్యాటకుల బస్సుపై ఆత్మహుతి దాడి చేసింది. కొన్నేళ్ల నుంచి ఈ యూనిట్ దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలో కార్యకలాలు నిర్వహిస్తోంది. అమెరికా, ఐరోపాలో కూడా దీని కదలికలు గుర్తించారు. పశ్చిమ దేశాలపై పరోక్ష యుద్ధానికి ఈ యూనిట్ ఇరాన్‌కు బాగా ఉపయోగపడుతోంది బారీ అన్నారు. ఇటీవల కాలంలో యూనిట్ 910 అమెరికాలోని జెకెఎఫ్ ఎయిర్‌పోర్టుపై దాడికి ప్రణాళిక సిద్ధం చేయగా చివరి నిమిషంలో భగ్నం చేశారు. దాని ఆపరేటివ్ అలీకౌరానిని అరెస్టు చేయడంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా కుట్ర వెలుగుచూసింది.



### ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హెజ్బుల్లా కీలకనేత హతం



లెబనాన్ ఉగ్రవాద గ్రూపు హెజ్‌బొల్లాకు మరోసారి ఊహించని దెబ్బ తగిలింది. ఇజ్రాయెల్ ఆదివారం జరిపిన వైమానిక దాడుల్లో హెజ్‌బొల్లా కీలక నేత నబిల్‌కౌక్ హతమయ్యాడు. హెజ్‌బొల్లా సెంట్రల్ కౌన్సిల్‌లో డిప్యూటీ హెడ్‌గా ఉన్న నబిల్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ ధ్రువీకరించింది. అయితే, దీనిపై హెజ్‌బొల్లా నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. గత కొన్ని వారాలుగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ కొనసాగిస్తోన్న భీకర దాడుల్లో హెజ్‌బొల్లాకు చెందిన పలువురు సీనియర్ కమాండర్లు హతమైన సంగతి విదితమే. శుక్రవారం జరిగిన దాడిలో హెజ్‌బొల్లా అధినేత హసన్ నస్రల్లా (64) మృతి చెందడం ఆ గ్రూపునకు శరాఘాతంలా మారింది. ఈ సమయంలో మరో కీలక నేతను కోల్పోవడం గమనార్హం. నబిల్ 1995 నుంచి 2010 వరకు దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సైనిక కమాండర్‌గా పనిచేశాడు. 2020లో అతడిపై అమెరికా ఆంక్షలు విధించింది.

## దివ్యాంగ పిల్లల సమస్యల్ని న్యాయవ్యవస్థ అర్థం చేసుకోవాలి

### సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** పోలీస్‌స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయవ్యవస్థ మొత్తం దివ్యాంగ పిల్లల సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కారంపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. చైల్ ప్రొటెక్షన్‌పై తొమ్మిదో జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ డివై చంద్రచూడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు శారీరక సవాళ్లతో పాటు, సమాజంలో ప్రబలంగా ఉన్న పక్షపాతం, మూస పద్ధతులు, అపోహలను ఎదుర్కోవాల్సి ఉందన్నారు. దివ్యాంగ పిల్లల సమస్యలను న్యాయ వ్యవస్థ అర్థం చేసుకోవాలన్నారు. పోలీసుస్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయ వ్యవస్థ ఈ పిల్లల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించేలా దృష్టి నిలపాలన్నారు. సమస్యల పరిష్కారానికి 'రెస్టొరేటివ్ జస్టిస్ విధానం' ప్రవేశపెట్టడ ఓ మార్గమన్నారు. న్యాయ సమస్యలను ఎదుర్కొంటున్న పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వడం, చదువు చెప్పడం, వృత్తి శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని జువెనల్ జస్టిస్ చట్టం చెబుతుందన్నారు. దివ్యాంగ పిల్లలు అభివృద్ధి కోసం ఆయా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగ పిల్లల గురించి మాట్లాడే సమయంలో ఇంటర్ సెక్షనాలిటీ భావనను తోసిపుచ్చలేదన్నారు. లింగం, కులం, జాతి సామాజిక ఆర్థిక హోదా వంటి గుర్తింపునకు వైకల్యం అడ్డుగీత గీస్తుందన్న ఆయన దాంతో దివ్యాంగ పిల్లలు మరింత వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

ఈ పరిణామాలు భవిష్యత్‌లో భయంకరమైన ప్రభావం చూపుతుందని ఈ క్రమంలో వారి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వ్యవస్థలు ఆ బాలలకు సాధికారత కల్పించేలా ఉండాలని జస్టిస్ డివై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అవసరాలను చాలా సందర్భాల్లో వ్యక్తిగత అవసరాలుగానే చూస్తున్నామన్న ఆయన.. సామాజిక బాధ్యతగా చూడడం లేదన్నారు. వ్యవస్థలు వారి అవసరాలను తీర్చలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగ పిల్లలకు అదనపు రక్షణ లభించేలా రాష్ట్రాలు చూడాలన్నారు. యూనిసెఫ్ ఇండియా సహకారంతో సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఈ జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది.



## బెంగాల్ వరదలకు కేంద్ర సాయం శూన్యం

### సిఎం మమతా బెనర్జీ ధ్వజం

**కోల్‌కత్తా, సెప్టెంబరు 29:** పశ్చిమబెంగాల్‌లోని ఉత్తరాది జిల్లాల్లో వరదలపరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తంచేసారు. ఈ ప్రకృతి విపత్తులో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎలాంటి సాయం అందడంలేదని ఆరోపించారు. తీవ్ర వరద ప్రభావాన్ని ఎదుర్కొంటున్న ఉత్తరాదిజిల్లాలను పరిశీలించిన ముఖ్యమంత్రి సహాయ చర్యలకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటుంద న్నారు. ఉత్తర బెంగాల్ వరదలతో కొట్టుమిట్టాడుతోందని కూచ్‌బెహార్, జల్పాయిగురి ఇతర జిల్లాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కోశినది పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల ఇతర జిల్లాలుకూడా అతలాకుతలం అవుతున్నాయని ఆమె అన్నారు. విపత్తును ఎదుర్కొనడానికి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సాయం అందించట్లేదన్నారు. ఫరక్కాబ్యారేజి నిర్వహణ పనులు సైతం చేపట్టలేదని దానివల్ల అందులో నీటినిల్వ సామర్థ్యం తగ్గిపోతున్నదని ఆగ్రహం వ్యక్తంచేసారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ డ్యామ్‌ల వద్ద డ్రెడ్జింగ్ చేయడంలో విఫలం అయిందని, అందువల్లనే బెంగాల్‌లోని పలు జిల్లాల్లో వరదలు సంభవించాయని ఆరోపించారు. మానవప్రమేయంతో వచ్చిన ఈ వరదలకు డివిసిదే బాధ్యత అని అన్నారు. జార్ఖండ్ బెంగాల్ సరిహద్దుల్లో మైథాన్, పంచేత్‌లవద్ద డివిసి డ్యామ్‌లు ఉండగా డివిసి ఈ ఏడాది 5.5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదలచేయడం వల్లనే తాజా వరదల పరిస్థితికి కారణమయిందని ఆమె ఆరోపించారు.

## హెజ్బుల్లా తదుపరి చీఫ్ హాషీం సైఫుద్దీన్



**బీరూట్, సెప్టెంబరు 29:** ఇజ్రాయిల్ నిర్వహించిన న్యూఆర్డర్ ఆపరేషన్‌తో హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లా, సంస్థ ఆపరేషన్స్ చీఫ్ ఇబ్రహీం అకీల్, టాప్ కమాండర్ ఫౌద్ షుక్ర్ ఇపుడు సెంట్రల్ కౌన్సిల్‌డిప్యూటీ హెడ్ నబిల్‌కౌక్‌లు ఇలా ఒకరివెంట ఒకరిని హతమార్చడంతో ఒక్కసారిగా హెజ్‌బొల్లాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఈ వాతావరణంలో హెజ్‌బొల్లా చీఫ్‌గా దివంగత చీఫ్ నస్రల్లాకు వరుసకు సోదరుడయ్యే హాషీం సైఫుద్దీన్ పేరు వినిపిస్తోంది. హాషీం ప్రస్తుతం హెజ్‌బొల్లా రాజకీయ వ్యవహారాల చీఫ్‌గా ఉన్నాడు. హెజ్‌బొల్లాప్రధాన కార్యాలయంపై ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో ఆతడు సైతం మరణించినట్లు వార్తలు వచ్చాయి. కానీ అదేమీ లేదని ఇతర వార్తాసంస్థలు తర్వాతప్రకటించాయి. హాషీం ప్రస్తుతం హెజ్‌బొల్లా రాజకీయ వ్యవహారాల చీఫ్‌గానే కాక సంస్థ జీహాద్ కౌన్సిల్‌లో కీలక సభ్యుడు. 2017లోనే అమెరికా ఆతడిని ఉగ్రవాదిగా నిషేధిత జాబితాలో ప్రకటించింది. హెజ్‌బొల్లాకు కొమ్ముకాసే ఇరాన్‌తో ఆతడికి అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. 2020లో అమెరికా మట్టుపెట్టిన ఇరాన్ సైనిక జనరల్ ఖాసిం సులేమాని కూతురు జైనబ్‌కు హాషీం మామ అవుతాడు. నస్రల్లా మాదిరిగానే ఇతడు కూడా మతాధికారి. తలపాగతో అచ్చం నస్రల్లాను తలపించేవిధంగా కనిపిస్తాడు. 1964లో దక్షిణ లెబనాన్‌లో పుట్టాడు. 1990ల్లో ఇరాన్‌లో ఉన్నత చదువులు చదువుతుండగానే హెజ్‌బొల్లా ఆతన్ని వెనక్కు పిలిపించింది. తర్వాత ఏడాదికే నస్రల్లా హెచ్‌బొల్లాకు చీఫ్ అయ్యాడు. రెండేళ్లకే హాషీం సంస్థ కార్యనిర్వాహక మండలి సారథి అయ్యాడు. అప్పటినుంచే దివంగత నస్రల్లా వార సునిగా గుర్తింపు పొందుతూ వస్తున్నాడు. విద్యావ్యవస్థ, ఆర్థిక వ్యవహారాలు తదితరాలు చూసుకుంటున్నాడు. మారినపరిస్థితుల్లో హెజ్‌బొల్లాకు సారథి కావాలంటే సంస్థ ఇతర అగ్రనేతలతో పాటు ఇరాన్ మద్దతునూ హాషీం కూడగట్టుకోవాల్సి ఉంటుందని హెజ్‌బొల్లాకేడర్ భావిస్తోంది. ఇప్పటివరకూ నస్రల్లా హెజ్‌బొల్లాను తిరుగులేని సాయుధశక్తిగా నడిపించాడు. ఇపుడున్న కష్టకాలంలో హెజ్‌బొల్లాకు హాషీం వంటి నాయకులే ఉండాలన్న వాదన బలంగా వినిపిస్తోంది.

## నేపాల్ వరదల్లో పెరిగిన మృతుల సంఖ్య

### హిమాలయ దేశంలో 112 మంది మృతి



**ఖాట్మండు, సెప్టెంబరు 29:** నేపాల్ దేశాన్ని భారీ వర్షాలు వరదలు సతమతం చేస్తున్నాయి. గడచిన మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో వరదలు వెల్లువెత్తాయి. ఈ వరదలకు రాజధాని ఖాట్మండుతోపాటు ఎనిమిది జిల్లాల్లో భారీ సంఖ్యలో చనిపోయారు. ఆదివారం ఉదయానికి నేపాల్ వరదల్లో మృతుల సంఖ్య 112 కు చేరుకుంది. మరో 68 మంది ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదు. మృతుల్లో కావ్రే పాలన్‌చౌక్ ఏరియాకు చెందినవారు 34 మంది, లలిత్‌పూర్‌కు చెందినవారు 20 మంది దాడింగ్‌కు చెందినవారు 15 మంది, ఖాట్మండుకు చెందినవారు 12 మంది మక్వాన్‌పూర్‌కు చెందినవారు ఏడుగురు, సింధ్‌పాల్‌చౌక్‌కు చెందినవారు నలుగురు, డోలఖ్‌కు చెందినవారు ముగ్గురు, పంచ్‌తర్ భక్తపూర్ జిల్లాలకు చెందినవారు ఐదుగురు చొప్పున ఉన్నారు. వరదనీరంతా సమీపంలోని గ్రామాల్లోకి పోటెత్తింది. దాంతో అనేకప్రాంతాలు వరద గుప్పిట్లో చిక్కుకుపోయాయి. దాదాపు 1244 ఇళ్లు పూర్తిగా నీటమునిగాయి. దేశంలోని 44 జిల్లాల్లో వరదలు భీభత్సం సృష్టించాయని నేపాల్ మీడియాలో కథనాలు వచ్చాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడటం లాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. రోడ్లు ధ్వంసం అయ్యాయి. వరదల కారణంగా అధికారులు 39 జిల్లాల్లో రహదారులనుపూర్తిగా మూసివేసారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలుచేపట్టినట్లు స్థానిక మీడియా తెలిపింది. సుమారు మూడువేలమంది భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు వెల్లడించింది. ఇప్పటివరకూ వెయ్యిమందికిపైగా బాధితులను సురక్షితప్రాంతాలకు తరలించారు. సహాయక చర్యలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

## బస్సు, ట్రక్ ఢీ: ఆరుగురు మృతి, 24 మందికి గాయాలు



**భోపాల్, సెప్టెంబరు 29:** మధ్యప్రదేశ్‌లోని మైహార్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ప్రయాణీకులతో వెళుతున్న బస్సు రోడ్డుపక్కన ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. దీనితో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో 24 మంది గాయపడ్డారు. మృతుల్లో నాలుగేండ్ల చిన్నారి కూడా ఉంది. ప్రయాగరాజ్‌నుంచి నాగ్‌పూర్ వెళుతుండగా ఈప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 45మంది ప్రయాణీకులున్నారు. ఈ ఘటనలో బస్సు పూర్తిగాధ్వంసం అయింది. జెసిబి, గ్యాస్ కట్టర్ సాయంతో బస్సు డోర్ కట్‌చేసి ప్రయాణీకులను బయటకు తీసుకువచ్చారు. ప్రయాణీకుల్లో కొందరు కిటికీలోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. గాయపడినవారిని సమీప ఆసుప్రతులకు తరలించామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## సిరియాలో అమెరికా దాడులు

# 37 మంది ఉగ్రవాదులు హతం



**డమాస్కస్, సెప్టెంబరు 29:** పశ్చిమాసియాలో పెరిగిపోయిన ఉద్రిక్తపరిస్థితులకు తోడు ఇపుడు అమెరికా బలగాలు సిరియాలో కూడా వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ వరుస దాడులుతో ఈ ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. అమెరికా చేసిన వైమానిక దాడుల్లో 37 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అగ్రరాజ్యం వెల్లడించింది. వారంతా కూడా ఇస్లామిక్ స్టేట్‌గ్రూప్, అల్‌ఖైదా అనుబంధ సంస్థలకు చెందిన వారేనని తెలిపింది. మృతుల్లో ఇద్దరు కీలక నేతలు కూడా ఉన్నట్లు తెలిపింది. అల్‌ఖైదా అనుబంధ హుర్రాస్ ఆల్‌దీన్‌గ్రూప్‌నకు చెందినొక సీనియర్ ఉగ్రనేతతోపాటు మరో ఎనిమిది మంది లక్ష్యంగాచేసుకుని వాయవ్య సిరియాపై దాడి చేసినట్లు అమెరికా సెంట్రల్‌కమాండ్ తెలిపింది. ఆ సీనియర్ ఉగ్రవాది స్థానికంగా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. అంతకుముందు మధ్యసిరియాలోని ఐసిసి శిక్షణ స్థావరంపై పెద్ద ఎత్తున వైమానిక దాడి నిర్వహించి 28మంది ఉగ్రవాదులను అంతమొందించినట్లు చెప్పింది. తాజా దాడులతో ఐసిస్ శక్తిసామర్థ్యాలు క్షీణించాయని అమెరికా తెలిపింది. తమ ప్రయోజనాలకు విఘాతం కలిగించే మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించేవారిని సహించబోమని తెలిపింది. ఇదిలా ఉండగా గతంలో స్థానికంగా పెద్ద ఎత్తున భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకున్న ఐసిస్‌గ్రూప్‌మళ్లీ పంజా విసరకుండా అడ్డుకునేందుకుగాను సిరియాకు అమెరికా ప్రస్తుతం సుమారు 900 మంది భద్రతా సిబ్బందిని పంపించింది.

## మనతో మంచిగా ఉంటే పాక్‌కు ఐఎంఎఫ్‌కంటే మంచి ప్యాకేజి ఇచ్చే వాళ్లం

### జమ్ముకాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**శ్రీనగర్, సెప్టెంబరు 29:** పొరుగుదేశం పాకిస్థాన్ భారత్‌తో సత్సంబంధాలుకొనసాగించి ఉంటే ఐఎంఎఫ్‌కంటే పెద్ద ఆర్థిక ప్యాకేజి ఇచ్చేవాళ్లమని కేంద్రమమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. జమ్ముకాశ్మీర్‌లో మూడో విడత ఎన్నికలకోసం ప్రచారంనిర్వహించిన రక్షణమంత్రిరాజ్‌నాథ్‌సింగ్ పాక్‌తీరుపై ధ్వజమెత్తారు. భారత్‌తో మంచి సంబంధాలు కొనసాగిస్తున్న దేశంగా ఉంటే ఐఎంఎఫ్‌కంటే మంచి ప్యాకేజి ఇచ్చేవారమని అన్నారు. 370వ అధికరణం రద్దుపై అక్కసుతో జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తోందని ఇక్కడ ప్రజాస్వామ్యం వేళ్లూనుకోవడం ఆదేశానికి ఇష్టంలేదన్నారు. 2014-15లోనే జమ్ముకాశ్మీర్‌కు ప్రధాని మోడీప్రత్యేక ప్యాకేజి ఇచ్చారని, ఆప్యాకేజి ఇపుడు 90 వేల కోట్ల రూపాయలకు చేరిందన్నారు. ఐఎంఎఫ్‌నుంచి పాకిస్థాన్ కోరిన బెయిల్ ఔట్ ప్యాకేజికంటే మాప్యాకేజి ఎంతో పెద్దదని ఒకవేళ ఆదేశం స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించి ఉంటే ఐఎఉంఎఫ్‌కంటే ఎక్కువే సాయం చేసేవారమని గురేజ్ ఎన్నికల సభలో రాజ్‌నాథ్ ప్రకటించారు. పొరుగుదేశం చాలాకాలంగా ఆర్థికసాయం దుర్వినియోగంచేస్తోందని, తనభూభాగంపై ఉగ్రకార్యకలాపాల నిర్వహణకు ఇతరదేశాలనుంచి సొమ్ములు అడుగుతోందని ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ ఇపుడు దాని మిత్రదేశాలు కూడా వదిలేసాయని, అంతర్జాతీయ వేదికలపై ఒంటరిగా మారిందన్నారు. పాక్‌కు మద్దతుగా నిలిచే తుర్కియే ఇటీవల యుఎన్‌జిఎలో కాశ్మీర్‌గురించి ప్రస్తావించలేదని గుర్తుచేసారు. భారత్‌పై ఎవరైనా దాడికి పాల్పడితే వాళ్లభూభాగంపైనే గుణపాఠం చెపుతామన్నారు. ఇదిలా ఉండగా తీవ్ర ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటున్న పాకిస్థాన్ సాయంకోసం ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలను ప్రాధేయపడుతున్న సంగతి తెలిసిందే.



## ప్రశాంత్‌కిశోర్ కొత్తరాజకీయ పార్టీ

# 'జన్‌సురాజ్'

**పాట్నా,సెప్టెంబరు 29:** జన్‌సురాజ్ నేత ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. కొత్త పార్టీపేరు నాయకత్వం తదితర వివరాలను అక్టోబరు రెండో తేదీ ప్రకటిస్తామని తెలిపారు. 2022 అక్టోబరు రెండున జన్‌సురాజ్‌పేరుతో ఆయన ప్రారంభించిన యాత్ర రెండేళ్లు పూర్తికానున్న సందర్భంగా పాట్నాలో ఆయన ఆదివారం మాట్లాడారు. ప్రజలు నాయకత్వ బాధ్యతలుచేపట్టేందుకు సిద్ధంకావాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తపార్టీకి తాను నాయకుడిని కాదని అలా ఉండాలని తాను ఎన్నడూ అనుకోలేదని ప్రశాంత్‌కిశోర్ మరో ట్విస్ట్ ఇచ్చారు. ప్రజలే నాయకత్వ బాధ్యతలు స్వీకరించడానికి ఇదే సరైన తరుణమని అన్నారు. 2022 మే 5న జన్‌సురాజ్ జర్నీ మొదలవుతోందని తానుప్రకటించానని, మూడు ప్రధాన ఉద్దేశ్యాలతో జన్‌సురాజ్ యాత్ర చేపట్టానని, ప్రజలతో చర్చించానని అన్నారు. రెండున్నరేళ్లపాటు సాగినప్రయాణం అక్టోబరు రెండోతేదీ కీలకమైలురాయికి చేరుకుంటున్నదన్నారు. ఇప్పటివరకూ సాగించిన ప్రయత్నాలతో జన్‌సురాజ్ అక్టోబరు రెండున కొత్త రాజకీయపార్టీగా అవతరిస్తుందన్నారు. రాష్ట్రప్రజలు వారి చిన్నారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడం మొదటిదని ఇందుకోసం గ్రామగ్రామానికి వెళ్లి వారిని చైతన్యవంతులను చేసామని, తప్పుదారి పట్టించే నేతలకు ఓటు వేయరాదని ప్రజల్లో అవగాహన కల్పించడం రెండవ లక్ష్యం అన్నారు. బీహార్ ప్రగతికి పనిచేయడం మూడోలక్ష్యమన్నారు. విద్య, వ్యవసాయం ఉద్యోగితపై దృష్టిపెట్టి 8500 పంచాయతీల అభివృద్ధికి వ్యూహాలను రూపొందించడం తమ ఉద్దేశ్యమని చెప్పారు.

## ఎన్నికల సభలో సొమ్మసిల్లి పడబోయిన ఖర్గే

### ఆస్పత్రికి తరలింపు



**శ్రీనగర్, సెప్టెంబరు 29:** ఎన్నికల సభలో ప్రసంగిస్తుండగా ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే అస్వస్థతకు లోనయ్యారు. కళ్లుతిరిగి కిందపడపోబోయారు. ఖర్గేపరిస్థితిని గమనించిన కాంగ్రెస్‌నేతలు వెంటనే ఆయన్ను పట్టుకుని ఆస్పత్రికి తరలించారు. ఈ విడియోక్లిప్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆదివారంనిర్వహించిన ఎన్నికల ప్రచాసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకూడా పాల్గొన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం చేసారు. కేంద్ర ప్రభుత్వం బిజెపిపై నిప్పులుకురిపించే విమర్శలుచేసారు. ఈ వ్యక్తులు ఎన్నడూ ఎన్నికలు నిర్వహించాలని కోరుకోలేదని, సుప్రీంకోర్టు ఆదేశం తర్వాతనే ఎన్నికలకు సిద్ధం అయ్యారని వారికి ఎన్నికలు అవసరం లేదని, లెఫ్టినెంట్ గవర్నర్లతో రిమోట కంట్రోల్‌తో ప్రభుత్వం నడిపేద్దామనుకుంటున్నారని ధ్వజమెత్తారు. ప్రధానిమోడీ పదేళ్లలో భారతీయ యువతకు ఏమీ ఇవ్వలేదన్నారు. పదేళ్లలో మీశ్రేయస్సును తిరిగి తీసుకురాలేని వ్యక్తిని మీరెందుకు విశ్వసిస్తారని బిజెపినేత మీముందుకు వస్తే ముందు మీశ్రేయస్సు మాటేమిటని అడగాలని ఆయన కోరారు. మాట్లాడుతూనే ఖర్గే కళ్లుతిరిగి కిందపడిపోతుంటే కాంగ్రెస్‌నేతలు ఆయన్ను పట్టుకున్నారు. అయినా కూడా ఖర్గే ప్రసంగించారు. నాకు 83 ఏళ్లు నేను అంత త్వరగా చనిపోను, ప్రధాని మోడీని అధికారంనుంచి తొలగించేంత వరకూ నేను బతికే ఉంటానని అన్నారు. అనంతరం ఖర్గేను కాంగ్రెస్ నాయకులు ఆయన సీటువద్దకు తోడ్కొని వెళ్లారు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదాను తీసుకువస్తామని, అందుకోసం పోరాడుతూనే ఉం టామని ఖర్గే ప్రకటించారు. చివరి విడతగా అక్టోబరు ఒకటవ తేదీ జరిగే పోలింగ్ కోసం జమ్ముకాశ్మీర్‌లో రాజకీయ పార్టీలు పోటీపడుతూ ప్రచారం చేస్తున్నాయి.

## తమిళనాట సన్‌రైజ్, డిప్యూటీ సిఎంగా ఉదయనిధి స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 29:** తమిళనాట డిఎంకె రాజకీయాల్లో పుత్రోత్సాహం ఊపందుకుంది. డిఎంకె గుర్తు ఉదయించే సూర్యుడి తరహాలోనే వారసుడిని డిఎంకె అధినేత క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశపెట్టారు. తమిళనాడు యువజన క్రీడలశాఖ మంత్రి ఉదయనిధిస్టాలిన్ ఆదివారం ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. మంత్రవర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా మొత్తం నలుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేసారు. మనీలాండరింగ్‌కేసులో జ్యుడిషియల్ కస్టడీలో గడిపి బెయిల్‌పై వచ్చిన మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ కూడా మంత్రిగా ప్రమాణంచేయడం గమనార్హం. గోవి చెళియన్,ఎస్ఎం నాజర్, ఆర్.రాజేంద్రన్‌లు మంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసారు. సెంథిల్‌కు విద్యుత్ ఎక్సైజ్‌శాఖ, చెళియన్‌కు విద్యాశాఖ నాజర్‌కు మైనార్టీ వ్యవహారాలు రాజేంద్రన్‌కు పర్యాటక శాఖలను కేటాయించారు. పునర్వ్యవస్థీకరణ సాధారణమైనదే అయినప్పటికీ ఈసారి ఉదయనిధికి డిప్యూటీ సిఎంగా బాధ్యతలు అప్పగించడంతోప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే రాష్ట్రమంత్రిగా కొనసాగుతున్న ఉదయనిధి ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మళ్లీ ప్రమాణం చేయలేదు. ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి వెళ్లేముందు మాట్లాడిన ఉదయనిధి ఉపముఖ్యమంత్రి అనేది తనకు పదవికాదని, ఒక పెద్ద బాధ్యత అని అన్నారు. మరోవైపు ఉదయనిధికి డిప్యూటీసిఎం బాధ్యతలు అప్పగించడంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. కాగా గతకొంతకాలంగా ఉదయనిధికి డిప్యూటి సిఎం బాధ్యతలు అప్పగిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే సీఎం స్టాలిన్ వీటికి చెక్‌పెడుతూ కాలక్రమంలో పార్టీ నిర్ణయాలు అమలవుతాయని చెప్పుకుంటూ వచ్చారు. రాజకీయాల్లో పరిణతి సాధిస్తే ఏదైనా సాధించవచ్చని నర్మగర్భంగా మాట్లాడుతూ దాటవేస్తూ వచ్చినా చివరకు ఆదివారం డిప్యూటి సీఎంగా పదోన్నతి కల్పించడంతో ఆప్రచారం నిజం అయింది.

## పట్టణ ఓటర్లలో పోలింగ్ పట్ల పెరుగుతున్న అనాసక్తి

### సమీక్షలో సిఇసి రాజీవ్‌కుమార్



**ముంబయి, సెప్టెంబరు 29:** పట్టణ ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనడానికి అనాసక్తత చూపడం ఆందోళనకరమని మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గరిష్ట ఓటింగ్ జరిగేలా చూస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. శాసనసభ కాలపరమితి ముగిసే నవంబరు 26 లోపు జరగనున్న ఎన్నికలు ఏర్పాట్లను పరిశీలించడానికి సహా ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూలతో కలిసి మహారాష్ట్రలో పర్యటించారు. నగరానికి చుట్టుపక్కల కొలాబా, కల్యాణ్‌ప్రాంతాల్లో ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో అతి తక్కువ పోలింగ్ నమోదయినట్లు తెలిపారు. అసంఘటిత రంగంలోని రోజువారి కూలీలకు పోలింగ్‌ర ఓజు వేతనంతో కూడిన సెలవు లభిస్తుందనిఅధికారులు ప్రచారం చేయాలని సూచించారు. మూడేళ్లకు మించి ఒకే చోట, సొంతజిల్లాల్లో పనిచేస్తున్న ప్రభుత్వాధికారులను బదిలీచేసి రెండుమూడు రోజుల్లో తమకు నివేదిక ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించామన్నారు. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు, ఇతర కానుకలు ఇవ్వడానికి హెలికాప్టర్లను ఉపయోగించకుండా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. ఎన్నికల వేళ సామాజిక మాధ్యమాల ద్వారా బోగస్ వార్తలు, డీప్‌ఫేక్ విడియోలు వ్యాపింపచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకోసం 1,00,186 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేస్తామని సిఇసి తెలిపారు. ఎన్నికల సన్నద్ధతపై రాజకీయ పార్టీలు అధి కారులు సహా అందరితో సమావేశం అయి చర్చించినట్లు వెల్లడించారు. అభ్యర్థులకు నేరచరితరత ఉంటే రాజకీయ పార్టీలు ఆ విషయాన్ని ఓటర్లకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు.



లెనిన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# సమ సమాజం కోసం పాలక వర్గం స్వభావంలో మార్పు రావాలి

## దేశంలో గత రెండేళ్లలో 94 మంది బిలీనియర్లు పుట్టుకొచ్చారు

## ఆర్థిక అసమానతలు రూపుమాపే దిశలో సిపిఎం అడుగులు

## లెనిన్ శతవర్ధంతి సభలో ప్రొఫెసర్ వి.కె.రామచంద్రన్

**అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో:** అధికార మార్పిడి జరిగినంత మాత్రాన సమ సమాజ స్థాపన సాధ్యం కాదు.. పాలక వర్గ స్వరూపంలోనే మార్పు రావాల్సి ఉంది అని కేరళ ప్రభుత్వ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసరు వికె.రామచంద్రన్ పేర్కొన్నానరు. లెనిన్ శతజయంతి సందర్భంగా అనంతపురం నగరంలోని అలేఖ్య ఫంక్షన్ హాల్‌లో సిపిఎం అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సందర్భంగా రాజ్యం విప్లవం అన్న అంశంపై సదస్సు జరిగింది. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వికె.రామచంద్రన్ మాట్లాడుతూ.. నేటి పెటుబడిదారి వ్యవస్థలో పేద, ధనికుల మధ్య అంతరాలు అనివార్యమని మార్క్స్, లెనిన్‌లు ఇద్దరూ ఆనాడే తమ రచనల ద్వారా తెలిపారన్నారు. ఈ సమాజంలో పాలకవర్గాన్ని కూడా పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకే పని చేస్తాయని చెప్పారు. అందుకే ఈ సమాజంలో ఆర్థిక అసమానతలు అధికమని వివరించారు. రష్యాలో సోవియట్ పతనమైన 1991 తరువాత పెట్టుబడి దారి వ్యవస్థ మరింత బలపడిందన్నారు. భారతదేశంలోనూ స్వాతంత్రానికి పూర్వం సమసమాజ భావనలే అధికంగా ఉండేవని తెలిపారు. అయితే క్రమంగా వారు మారుతూ బడాపెట్టుబడి, పెట్టుబడి, భూస్వామ్య లక్షణాలు పెరిగాయని పేర్కొన్నారు. 1991లో సరళీకరణ ఆర్థిక విధానాలు దేశంలో అమలు చేయడం ప్రారంభించాక మరింత వేగవంతమయ్యాయన్నారు. దీనికి మతత్వం కూడా తోడైందని చెప్పారు. అప్పటి నుంచి ఆర్థిక అంతరాలు మరింత పెరుగుతున్నాయన్నారు. దేశంలో 271 మంది బిలియనీర్స్ ఉన్నారన్నారు. ఇందులో 94 మంది గడిచిన రెండేళ్లలో కొత్తగా పుట్టుకొచ్చారన్నారు. మరోవైపు పేదరిక, దారిద్ర్యం పెరుగుతోందన్నారు. ప్రతి నలుగురు చిన్నారుల్లో ముగ్గురికి సరైన పౌష్టికాహారం లభించడం లేదని వివరించారు. ఇది యునెస్కో చెబుతున్న గణాంకాలేనని వివరించారు. కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ అంశాలు పోవాలంటే పాలకవర్గం యొక్క స్వభావం మారాల్సి ఉంటుందన్నారు. స్వభావం మారడమంటే సమాజ మార్పు జరగాల్సి ఉందన్నారు. ఈ లక్ష్యంతోనే 1964 తరువాత సిపిఎం ఏర్పాటైందన్నారు. ఆ దిశగా దేశంలో ఆర్థిక అసమానతలను రూపుమాపే దిశగా ప్రభుత్వాలు సాగుతున్నాయన్నారు.

ఈ కార్యక్ర మంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో లెనిన్ యొక్క ఆలోచనలను మరోమారు పునరుచ్ఛరణ చేసుకోవాల్సి ఉందన్నారు. అందుకోసమే ఆయన శత వర్ధంతి సభలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు, డాకట్ర భానుకిరణ్, ఎస్ఎం.బాషా, గోవిందరాజులు, సత్యబోస్, రాజ్‌మోహన్, రమణయ్య, లాయర్స్ సతీష్, రంగనాయకులు, సత్యనారాయణరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.సావిత్రి, ఒ.నల్లప్ప, బాలరంగయ్య, నాగేంద్ర, శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు రామాం జినేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటనారాయణ, నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, పరమేష్, విద్యా సంస్థల ప్రతినిధులు జయచంద్ర, శ్రీదేవి, రామ కృష్ణారెడ్డి, మనోహర్, ఇర్ఫాన్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో దసరా ఉత్సవాలు విజయవంతం చేస్తాం: మంత్రి ఆనం, ఎమ్మెల్యే సుజన



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి, క్యూలైన్ల ద్వారా దుర్గమ్మను దర్శించుకుంటున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్స వ ఏర్పాట్లపై రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 3 నుండి 12 వరకు జరిగే దసరా ఉత్స వాల ఏర్పాట్లను 13 శాఖలను సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తిచేస్తున్నామన్నారు. సామాన్యభక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. విఐపిలకు, వివిఐపిలకు ప్రత్యేక సమయాన్ని కేటాయించడం ద్వారా సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దర్శనమయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. 250 సిసి కేమేరాలతో భద్రతాచర్యలు, నిఘా ఏర్పాట్లు చేశామన్నారు. విఐపిలకు ఉదయం 8 నుండి 10 గంటలవరకు, మధ్యాహ్నం 2 నుండి 4 వరకు దర్శనం వుంటుందని తెలిపారు. విఐపి దర్శనాలు సమయంలో సామాన్య భక్తుల క్యూలైన్లు ఆపకుండా చర్యలు తీసుకున్నామన్నారు. వృద్దులు, వికలాంగులకుసాయంత్రం 4 నుండి 5 వరకు దర్శనం ఏర్పాట్లు చేశామన్నారు. అక్టోబర్ 9న మూలా నక్ష త్రం సందర్భంగా దుర్గమ్మకు ముఖ్యమంత్రి పట్టువస్త్ర సమర్పణ జరుగుతుందన్నారు. తిరిగి అక్టోబర్ ఒకటవ తేది సమీక్ష నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షిస్తామన్నారు. కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ దుర్గమ్మ ఆలయంలో 2024లో జరిగే దసరా ఉత్స వాలను అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పలు సమీక్షలు నిర్వహించామని, ఉత్స వాల విజయ వంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సి పల్ సెక్రటరి ఎస్‌సత్యనారాయణ. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**దసరా ఉత్సవాల్లో సామాన్యభక్తులకు పెద్దపీట :** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్స వ ఏర్పాట్లపై ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ దసరాఉత్స వాలను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దసరా ఉత్స వాల్లో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు పూర్తిసా యి సౌకర్యాలందించి త్వరితగతిన శ్రీ అమ్మవారి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, మీడియా ప్రతినిధుల సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఈ సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే దసరా ఉత్స వాల ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయన్నారు. క్యూలైన్లు, స్నానఘాట్లు, మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు నిరంతరం తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. 27 చోట్ల తాగునీరు బాటిల్స్ ను 24గంటలు 3 షిఫ్టుల్లో భక్తులకు అందించేలా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. లగేజి, చెప్పులకు 30 క్లాక్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తునా న్నమన్నారు. విఐపి, వివిఐపిలు, ప్రజాప్రతి నిథులకోసం ప్రత్యేక సమయం కేటాయించి వారికి ఆయా సమయాల్లో దర్శనం ఏర్పాటు చేసి, సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటు న్నామన్నారు.

**లోటుపాట్లు సరిచేస్తు ముందుకెళ్తాం: సిపి**

గతేడాది దసరా ఉత్స వాల్లో జరిగిన లోటుపాట్లను దృష్టిలోవుంచుకుని వాటిని సరిచేస్తూ ఎవరికి ఎటువంటి ఇబ్బందితలెత్తకుండా సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తూ త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని నగర పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు తెలిపారు. గతేడాది కంటే ఈ ఏడాది ఎక్కువమంది భక్తులు వచ్చే అవకాశముందని ఆ మేరకు ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. వివిధ శాఖలకుచెందిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఉత్స వాల విజయవంతం అవడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, వైదిక ఆగమ సలహాదారులు, డిసిపిలు, ఏడిసిపిలు, పలు శాఖల అధికారులు, దేవదాయశాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**దుర్గమ్మ ఆలయానికి విరాళాలు:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116 ల విరాళాన్ని ఆదివారం విజయవాడకుచెందిన డి కాంతి లక్ష్మి అందించారు. అలాగే దుగ్గిరాలకు చెందిన కె శివనాగేశ్వరరావు శ్రీ అమ్మవారి స్వర్ణ తాపడం పనులకు రు.1లక్ష విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, తదుపరి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**కూచిపూడి నృత్యంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మకు కూచిపూడి నృత్యంతో కళాకారులు నీరాజనాలర్పించారు. ఆదివారం శ్రీ కృష్ణవేణి కళానిలయం నాట్యాచార్యులు సముద్రాల కాంచన శిష్యబృందం పలు కీర్తనలకు అనుగుణంగా నృత్యరీతులను ప్రదర్శించారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా ఆదివారం సూర్యోపాసన సేవను నిర్వహించారు.

# ధర్మవరంలో ఏం జరుగుతోంది?

## మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను మంత్రి సత్యకుమార్ వెనకేసుకు రావడానికి కారణమేమిటి?

## ధర్మవరం పట్టణంపై అనువణువు పట్టు ఉండడమేనా?

## బిజెపి పాగా వేయడానికి వ్యూహం రచిస్తున్నారా?



**అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురంజిల్లా ధర్మవరం పట్టణంలో రానున్న రోజుల్లో బిజెపి బలాన్ని పెంచుకునేందుకు ఆ పార్టీ నేత, మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యూహంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. విశ్వహిందూ పరిషత్‌కు చెందిన కొందరు నాయకులను తన అంతరంగికులుగా పెట్టుకుని ధర్మవరంలో పట్టు సాధించేందుకు మంత్రి సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగానే మున్సి పల్ కమిషనర్‌గా వైసీపీ హయాంలో పనిచేసిన మున్సి పల్ కమిషనర్ మల్లికార్జునను మంత్రి ఏరి కోరి తెచ్చుకున్నారని అభిప్రాయం ఉంది. 2021-2023 మధ్య కాలంలో వైసిపి హయాంలో ధర్మవరం మున్సి పల్ కమిషనర్‌గా మల్లికార్జున పని చేశారు. ధర్మవరం మున్సి పాలిటీలను అన్ని వార్డుల్లో వైసిపి, టిడిపి కార్యకర్తలు, నాయకుల బలాలు బలహీనతలపై మల్లికార్జునకు మంచి అవగాహన ఉందని, వాళ్లని ప్రస్తుతం కట్టడి చేయాలన్నా, బిజెపి వైపు తిప్పుకోవాలనుకున్నా మున్సి పల్ కమిషనర్ మల్లికార్జున అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ధర్మవరం పట్టణంలో టిడిపి వారిని కట్టడి చేసి బిజెపి వారు వార్డుల్లో బలము పెంచుకోవాలని అంటే మున్సి పల్ కమిషనర్ మల్లికార్జున వ్యూహాలను తమకు అనుకూలంగా మలుచుకోవాలని బిజెపి భావిస్తోంది. విశ్వహిందూ పరిషత్‌లో ఇతర ప్రాంతాల్లో కీలకంగా పనిచేసిన కొందరు నాయకులను మంత్రి స్థానికంగా తన అంతరంగికులుగా నియమించుకుని ధర్మవరంలో పట్టు కోసం వ్యూహాలు రచిస్తున్నట్లు తెలియ వచ్చింది. రాబోయే రోజుల్లో ఇతర నేతలపై ఎక్కువ ఆధారపడకుండా ఉండాలని బిజెపి వారి ఆలోచన, అందులో భాగంగా వైసిపి హయాంలో ధర్మవరం మున్సి పల్ కమిషనర్ మల్లికార్జున, టిడిపి వర్గీయులు ఇక్కట్ల గురి చేశారు. అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చెప్పిందే విధంగా నడుచుకున్నాడని అలాంటి అధికారిని మళ్లీ ఇప్పుడు ఎలా నియమించారని టిడిపి నేత పరిటాల శ్రీరామ్, ఇతర టిడిపి వర్గీయులు ప్రశ్నిస్తున్నారు.

మున్సి పల్ కమిషనర్‌గా మల్లికార్జున వద్దని మంత్రి కాన్వాయ్‌ని టిడిపి వర్గీయులు అడ్డుకున్నప్పటికీ మంత్రి తన పట్టు విడువటం లేదు. మున్సి పల్ కమిషనర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో అన్నది వేచిచూడాలి. అయితే మున్సి పల్ కమిషనర్ మల్లికార్జున విషయంలో సత్యకుమార్ మాటాడుతూ కమిషనర్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నట్లు కనిపిస్తోంది. అధికారిని అధికారిగా మాత్రమే చూడాలి, ఏ ఎమ్మెల్యే ఉ ంటే వారికి కొద్దోగొప్పో అనుకూలంగా చేస్తారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కొత్త అధికారుల్ని సృష్టించలేం కదా అని మంత్రి వివరణ ఇస్తున్నారు. ఇదే సమయంలో ధర్మవరం నియోజకవర్గంలో తన మద్దతుదారులకు, బిజెపి సానుభూతిపరులకు 50 శాతం కోటాను నామినేటెడ్ పోస్టులను, స్టోర్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర పోస్టులు ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ వర్గీయులు పట్ల పడుతుండడం టిడిపి స్థానిక నాయకులకు, కార్యకర్తలకు మింగుడు పడలేదు.

ధర్మవరం నియోజ కవర్గంలో స్థానికంగా టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు ఉన్నారు. నియోజకవర్గంలో మెజార్టీ కార్యకర్తలు, నాయకులు, టిడిపి వారే ఉన్నందున ఎక్కువ నామినేటెడ్ పోస్టులు టిడిపి వారికే తగ్గాలని టిడిపి వాళ్లు పట్టుబడుతున్నారు. ఇదే సమయంలో బిజెపి వారు కూడా ఎక్కువ పోస్టులు అడుగుతున్నారు. స్టోర్ డీలర్లు, తదితర నామినేటెడ్ పోస్టుల్లో విషయంలో కూటమి నేతల మధ్య పంచాయితీ కుదరడం లేదు. అందుకే స్టోర్ డీలర్లుగా ఇంకా ఎక్కువగా వైసీపీ వారు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో గత ఎ న్నికల్లో మంత్రి సత్యకుమార్ విజయం కోసం పని చేసిన ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు కూడా స్థానిక పరిస్థితులను మింగుడు పడటం లేదు. మంత్రి సత్యకుమార్, యువ నేత పరిటాల శ్రీరామ్ మధ్య గ్యాప్ పెరిగే అవకాశం కనిపిస్తోంది. టిడిపి కార్యకర్తలు, టిడిపి నాయకులు ఎన్నో ప్రశ్నలు స్పందిస్తున్న మంత్రి సత్యకుమార్, ఆయన మద్దతుదారులు సమాధానం ఇస్తూనే మీరే కాదు మేము కూడా జగమొండి అనే రీతిలో ముందుకు సాగుతున్నారు. ము న్సి పల్ కమిషనర్ విషయంలో ఎవరి మాట అని అడుగుతుందో వేచి చూడాల్సిందే. టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో ధర్మవరం నుంచి బజిఎపి తరపున గెలుపొందిన సత్యకుమార్ యాదవ్ కూడా రాష్ట్ర క్యాబినెట్‌లో ధర్మవరం నుంచి బిజెపి తరపున గెలుపొందిన సత్యకుమార్ కూడా క్యాబినెట్‌లో ఉన్నాడు. బిజెపి తరుపున ఒకే ఒక్కడున్నట్లు ఒకరేక్యాబినెట్‌లో ఉన్నారు.

కేంద్రంలో బిజెపి అధికారంలో ఉం డగానే గతంలో వివిధ రాష్ట్రాలకు బిజెపి తరపున పరిశీలకునిగా, ఇన్‌చార్జ్‌గా సత్యకుమార్ పని చేసి బిజెపి అధిష్టానం వద్ద మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అందుకే ధర్మవరం సీటును బిజెపి కోటా కింద మాజీ ఎమ్మెల్యే గోనుగుట్ల సూర్యనారాయణ తెచ్చుకునేందుకు గట్టి ప్రయత్నం చేసిన ఫలితం దక్కలేదు. ఒకవైపు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ మరోవైపు బిజెపి పెద్దల అండదండలతో వ్యాపార రంగంలోకి కోట్లకు పడగలెత్తిన గోనుగుంట్ల సూర్యనారాయణ కాదని సత్యకుమార్‌కు బిజెపి టికెట్ ఇచ్చారు. ఎన్నికల్లో సత్యకుమార్ గెలిచి మంత్రి కూడా అయి ఇప్పుడు తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు.

# చిరుతపులి జింకల వద్దకే వెళ్లిందా?

## కడియం ప్రాంతంలో జింకలు ఎక్కడ ఉంటాయో తెలుసా?

## చిరుత ఆచూకీ మూడు రోజులుగా లేదు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కడ చూసినా చిరుత పులి గురించే చర్చ జరుగుతుంది. పాతిక రోజులుగా దివాన్ చెరువు అభయారణ్యం, కడియం నర్స రీ ప్రాంతాలలో సంచరించి ఆయా ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. మూడు రోజులుగా ఎక్కడా కనిపించకుండా కూడా భయభ్రాంతులకు గురిచేస్తుంది. చిరుత కదలికలు ఉంటే ఆ ప్రాంతంలోనే కలవరపెడుతుంది. కాని అది ఎక్కడా కనిపించకపోతే మొత్త ం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ఆందోళన కల్గి స్తుంది.

'చిరుత కదలికలు మూడు రోజులుగా లేవు'

ఈనెల 6న దివాన్‌చెరువు అభయారణ్యంలో ఈ చిరుత కదలికలు ప్రారంభమయ్యాయి. దాన్ని పట్టుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. ఈ పరిస్థితుల్లో ఈనెల 24న కడియం మండలం కడియపులంక దోసాలమ్మ కాలనీ ప్రాంతం నర్స రీలో మళ్లీ కనిపించింది. ఆ మరుసటి రోజు కడియపులంక గ్రామం చెంతకు చేరింది. చెక్కపల్లి వారి వీధి సమీపంలో చిరుత కదలికలు స్పష్ట ంగా ఉన్నాయి. అక్కడి నుంచి ఓ నర్స రీలో ఉండిపోయింది. దాన్ని పట్టుకోవడానికి 25వ తారీఖున అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. అరవై మంది అటవీ శాఖ అధికారులు పది బృందాలుగా విడిపోయి నాలుగు బోన్లు, 20 ట్రాప్ సీసీ కెమెరాలు, నాలుగు మేకపిల్లలు వంటి ఎన్నో ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ చిరుత చాకచక్యంగా తప్పించుకుని పోయింది. శుక్ర, శని, ఆదివారాల్లో దీని జాడ ఎక్కడా కనిపించలేదు. ఆలమూరు మండలం చొప్పెల్ల లాకులు వద్ద, మండపేట శశి కాలేజీ వద్ద కనిపించింది అంటూ శనివారం పుకార్లు రాగా అటవీశాఖ అధికారులు అక్కడకు వెళ్లి వాస్తవం కాదని తేల్చారు. అయితే ఆదివారం రావులపాలెం బ్యారేజీ వద్ద చూసినట్లు పలువురు చెబుతున్నప్పటికీ అక్కడ అటవీ శాఖ అధికారులకు ఎక్కడా ఆనవాళ్లు కనిపించలేదు. అందువల్ల చిరుత అక్కడ ఉన్నట్లు వారు నిర్ధారించలేకపోతున్నారు.

'చిరుత జింకల ప్రాంతానికి వెళ్లి ఉంటుందా...

ఇటువంటి పరిస్థితుల్లో శనివారం రాజమహేంద్రవరంలో అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఫారెస్ట్ అధికారి ఎంఈ ప్రసాదరావు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతానికి చిరుత జాడ ఎక్కడా కనిపించలేదని వెల్లడించారు. కడియపులంక సమీపంలో గల జింకలు ఉండే పులస లంక ప్రాంతానికి వెళ్లి ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అప్పటినుంచి కడియం ప్రాంతంలో జింకలు ఉండడం వెంటనే చర్చ విపరీతంగా జరుగుతుంది. అయితే ఆ ప్రాంతంలో వందలాది జింకలు ఉంటాయి. ధవళేశ్వరం బ్యారేజీ దిగువన బుర్రిలంక, వేమగిరి ఏటిగట్టు సమీపంలో ఎత్తుగా లంక ఏర్పడింది. ఆ ప్రాంతంలో పులస చేపలు ఎక్కువగా దొరకడం వల్ల పూర్వకాలం నుంచి దాన్ని పులసల లంకగా పిలుస్తుంటారు. వందలాది ఎకరాల విస్తీ ర్ణంలో ఈ లంక విస్తరించి ఉంటుంది. అక్కడ వ్యవసాయ భూములు కూడా ఎక్కువగా ఉన్నాయి. దశాబ్దాల కాలంగా ఈ జింకలు ఇసుక తిన్నెలుపై ఉండే పచ్చిక బయళ్ళు చిగుర్లు తింటూ చెంగుచెంగున ఎగురుతూ జీవిస్తూ ఉంటాయి. 2022లో వచ్చిన వరదలకు అనేక జింకలు గోదావరి వరద నీటిలో కొట్టుకుపోయాయి. అయినప్పటికీ అక్కడ జింకల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఆ ప్రాంతానికి చిరుత వెళ్లి ఉంటుందని ఫారెస్ట్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**'గోదావరి లంకలో చిరుతను పట్టుకోవడం కష్టమే..**

జింకలు ఉండే గోదావరి లంక ప్రాంతానికి చిరుత వెళ్లి ఉంటే దాన్ని పట్టుకోవడం చాలా కష్టమనే చెప్పాలి. ఎందుకంటే అక్కడ ఎలాంటి చెట్లు, నివాస షెడ్‌లు ఉండవు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా అది స్వేచ్ఛగా తప్పించుకుని పారిపోయే అవకాశం ఉంటుంది. ఇక ఆహార విషయంలో ఎలాంటి ఢోకా ఉండదు. జింకలతో పాటు వందలాది గొర్రెలు, మేకలను ఆ ప్రాంతంలో పెంచుతూ ఉంటారు. మందలు మందలుగా గొర్రెలు మేకలు ఉండడం వల్ల చిరుతకు ఆహారం సమస్య తలెత్తదు. అలాంటి ప్రదేశంలో చిరుతను పట్టుకోవడం కష్టంతో కూడుకున్నది. అసలు అక్కడికి వెళ్ళడానికి పడవలపై వెళ్లాల్సి ఉంటుంది. కాని డ్రోన్ కెమెరా ద్వారా చిరుత కదలికలను గుర్తించడం సులువుగానే ఉంటుందది. జన సాంద్రత తక్కువగా ఉండే అక్కడ చిరుత సంచరిస్తే ఆ ప్రాంతంలో ఉండే కొద్దిపాటి రైతులకు, గొర్రెల, మేకల కాపరులకు తప్ప పెద్దగా ప్రమాదం ఉండదని చెప్పవచ్చు.


**'చిరుతను సజీవంగా పట్టుకోవాలి..** పాతిక రోజులుగా చిరుత పులిని పట్టుకోకపోవడంతో అటవీ శాఖ అధికారులపై పలువురు విమర్శలు చేస్తున్నారు. చిరుత కనిపించిన వెంటనే కాల్చిపాడేస్తే సరిపోతుంది అంటూ అవగాహన లేని అభి ప్రాయాలను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. కాని చట్టరీత్యా అధికారులు అలా చేయడం కుదరదు. సజీవంగానే పట్టుకోవాలి. ఒకవేళ పరిస్థితులు ప్రమాదకరంగా మారి చిరుత ప్రజలకు హాని చేసే పరిస్థితులు ఉంటే తుపాకి ద్వారా మత్తు ఇంజక్షన్ ఇవ్వాలి. అలా ఇవ్వడానికి కూడా ఎంతో అనుభవం ఉన్న వారు కావాలి. అందుకే విశాఖపట్నం నుంచి ఆ బృందాన్ని కూడా ఫారెస్ట్ అధికారులు ఇక్కడకు తీసుకొచ్చారు. ఆ చిరుత బరువు వయస్సు ను బట్టి మత్తు మోతాదు ఉండాలి. తక్కువ ఉంటే తిరగబడి దాడి చేసే ప్రమాదం ఉంటుంది. అలాగని ఎక్కువ ఉంటే దాని ప్రాణానికి హాని జరిగే అవకాశం ఉంటుంది. అంతేకాదు మత్తు ఇచ్చిన తర్వాత దానిని బంధించి మళ్లీ విరుగుడు ఇవ్వడానికి వెంటనే వైద్య బృందం కూడా అక్కడే ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ చిరుత సజీవంగానే పట్టుకుని తిరిగి అడవుల్లో వదిలి వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా చట్టం చెబుతున్న మాట. కాని ఇవన్నీ తెలియక చాలా మంది అధికారులు అసమర్థుల వల్ల అది తిరుగుతుందనే విమర్శలు చేస్తున్నారు. ఇవన్నీ అవగాహన లేని ఆరోపణలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. వాస్తవానికి అటవీ శాఖ అధికారులు శక్తి వంచన లేకుండా దాన్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# స్వర్ణముఖి ఆనకట్ట పనులకు జైకా గ్రీన్ సిగ్నల్

## పనుల నిర్వహణకు సన్నాహాలు, పరిశీలించిన కమిటి

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని జీవనది స్వర్ణముఖి నదిపై ఆనకట్ట వద్ద ఆధునీకరణ పనులకు గత ప్రభుత్వంలో అనుమతించింది. రూ.54కోట్లతో టెండర్లు పిలిచారు. టెండర్లను ఖరారు చేసారు. అయితే కాంట్రాక్టర్ పనులును ఎన్నికల కోడ్ రావటంతో చేపట్టలేదు. ఎన్నికల్లో అప్పటి ప్రభుత్వం ఓడిపోవటంతో కొత్త ప్రభుత్వం విధి విధానాలేమిటో తెలియక కాంట్రాక్టర్ మౌనం వహించారు. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో సాగునీటి పనులకు సంబంధించి సమీక్షించిన ఉమ్మడి ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత 25శాతం కన్నా తక్కువగా జరిగి చేపట్టని పనులను ఆపివేయాలని అలాగే దాని కన్నా అధికంగా జరిగిన పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**కమిటి ప్రత్యేక పరిశీలన:** శ్రీకాళహస్తి పట్టణంలోని స్వర్ణముఖి ఆనకట్ట వద్ద ఆధునీకరణ పనులతో పాటు హైదరాబాదులోని ట్యాంక్ బండ్‌లా తీర్చి దిద్దుటకు ప్రణాళిక రూపొందించారు. ఈ పనులకు సంబందిచి నిధులు మంజూరు చేసినజైకా కమిటి పనుల పరిస్థితిని ఆదివారం పరిశీలించారు. కమిటిలో నిపుణులు ఎస్ సాబ జాన్, శ్రీనివాసులు రెడ్డిలు ఆకస్మికంగా పర్యటించారు. శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాల్లోని స్వర్ణముఖి ప్రాజెక్ట సత్యవేడు నియోజకవర్గంలోని ఆరణియార్,కాళంగి రిజర్వాయర్లలను పరిశీలించారు.ఈ సందర్భంగా జైకా కమిటి ప్రతినిధులకు ఇరిగేషన్ ఇఇ మదన గోపాల్ వివరించారు.స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు సంబంధించి వివరిస్తూ ఇక్కడ పురాతన కాలం నాటి ఆనకట్టలను ఆధునీకరించటంతో పాటు ఎస్ ఎస్ కెనాల్ నుంచి నీటిని స్వర్ణముఖి నదిలో అనుసంధానం చేసి శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో బోట్ క్లబ్‌ను నిర్వహించే రీతిలో పనులు చేపట్టనున్నట్లు వివరించారు. అంతేకాక ఆనకట్ట వద్ద అభివృద్ధి పరచి సాగు నీటికి ప్రాధాన్యత కల్పించనున్నట్లు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు.ఇక కాళంగిరిజర్వాయర్ వద్ద సుమారు 6 సంవత్స రాల నుంచి అంచనా ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఒకటి రెండు రోజుల వర్షాలకే కాళంగి రిజర్వాయర్ నిండి మిగిలిన నీరు సముద్రం పాలౌతుందని రిజర్వాయర్‌ను ఆధునీకరించాల్సి ఉందని వివరించారు. మూడు సంవత్స రాల క్రితం ప్రాజెక్టుకు సంబందించిన షట్టర్లు దెబ్బతిన్నాయని మరమ్మత్తులకు రూ.10లక్షలతో టెండర్లు పిలిచామన్నారు.



ఆరణియార్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న జైకా బృందం

**రూ.2కోట్లతో టెండర్లు:** శ్రీకాళహస్తి నీటిపారుదల శాఖ సబ్ డివిజన్‌లో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2కోట్ల నిధులతో అత్యవసరంగా పనులు చేయాల్సి న14చెరువులకు సంబందించి టెండర్లు పిలిచినట్లు ఇఇ మదనగోపాల్ ప్రభాతవార్తకు తెలిపారు.ఈ టెండర్లు పనులు వర్షాకాలానికి ముందే చేసి చెరువులను పటిష్టం చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇక తెలుగుగంగ నుంచి కండలేరు వద్ద 1200 క్యూసెక్కుల నీటిని విడుదల చేసారన్నారు. ఇందులో 400 క్యూసెక్కుల నీటిని చెన్నై తాగునీటి కోసం తిరుపతి,శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంకటగిరిల ప్రజల దాహార్తిని తీర్చటానికి ఉపయోగిస్తున్నట్లు వివరించారు. ఇంకా వ్యవసాయానికి ప్రభుత్వం నుంచి అనుమతి రాలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

MN 11 PAGE-GNTv:MN 11 PAGE-GNTv 01/01/01 9:24 AM Page 1



# ఎన్‌హెచ్(30) రహదారి మార్గం అస్తవ్యస్తం!

**ఎ కొండూరు, సెప్టెంబర్ 29, ప్రభాత'వార్త' :** ఇబ్రహీంపట్నం –జగదల్‌పూర్– తిరువూరు జాతీయ రహదారి (30) నిర్వహణ అస్తవ్యస్తంగా తయారవటంతో ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణీకులు, ద్విచక్ర వాహన చోదకులు రహదారి ప్రమాదాలకు గురవతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం ఎ కొండూరు, కంభంపాడు, పోలిశెట్టిపాడు గ్రామాల్లో జాతీయ రహదారి వంతెనల వద్ద, ర్యాంప్‌ల వద్ద తుమ్మ చెట్లు పెరిగి జాతీయ రహదారి మార్జిన్లను ఆక్రమించుకోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలను సైడ్ ఇచ్చే సమయంలో ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు తుమ్మ చెట్లు తగిలి ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఈ జాతీయ రహదారి రామచంద్రాపురం మలుపును విస్తరించి రోడ్డు నిర్మాణ పనులు గత పది సంవత్సరాల నుండి పూర్తి చేయకపోవటంతో ఒక కి.మి. దూరం జాతీయ రహదారి గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ గ్రామంలో జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తి చేయడంలో ఎన్‌హెచ్ (30) అధికారులు మీనమేషాలు లెక్కేస్తున్నారు. ఈ జాతీయ రహదారి విస్తరణ పనులకు సంబంధించిన ఫైలు ఎన్‌టిఆర్ జిల్లా






జాయింట్‌కలెక్టర్ వద్ద పెండింగ్‌లో వుందని, సార్వత్రిక ఎన్నికల సమయంలో అదికారులు చెప్పడం గమనార్హం, ఇకనైనా ఈ జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తిచేయడంతో పాటు పై గ్రామాల్లో వంతెనల వద్ద, ర్యాంప్‌లవద్ద పెరిగిన తుమ్మ చెట్లను వెంటనే తొలగించే విధంగా బాడవ టోల్‌ప్లాజా (30) అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జాతీయ రహదారిపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలి

### -లగడపాటి వేణుగోపాల్

**పొన్నూరు, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని లగడపాటి సీతారామయ్య ట్రస్ట్ ఛైర్మన్ లగడపాటి వేణుగోపాల్ సూచించారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలో పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ గుంటూరు, కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గానికి మార్చిలో ఎన్నికలు జరుగనున్నందున అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు కావచ్చున్నారు. నారాకోడూరులో పట్టభద్రుల ఉపయోగార్థం హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. గతంలో ఓటరు లిస్టు అంటూ ఏమీ లేదన్నారు. ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటరుగా నమోదు కావాల్సి ఉందేనన్నారు. ఫారం-18 పూర్తి చేసి అందుకు సంబంధించిన జిరాక్సు కాపీలను తమ కార్యాలయంలో అందజేస్తే ఇక్కడి నుంచి కూడా ఓటరుగా నమోదు చేసుకొనేందుకు అవకాశం



ఉందన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసినవారందరూ అర్హులేనన్నారు. గ్రాడ్యుయేట్ డిగ్రీ ప్రొవిజనల్ జిరాక్సు అటిస్టేషన్ కాపీ, ఆధార్ జిరాక్సు కాపీ, ఓటర్ ఐడి జిరాక్సు కాపీ, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు అవసరమన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తుతోపాటు అవసరమైన జిరాక్సు కాపీలు తమ కార్యాలయంలో అందజేస్తే తమ కార్యాలయం ద్వారా నమోద చేస్తామని వేణుగోపాల్ సూచించారు. హెల్ప్‌లైన్ ప్రారంభ కార్యక్రమంలో టిడిపి బిసిసెల్ నాయకులు తాటి శంకర్, తోట శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, వెలగా పవన్, లగడపాటి సూర్యనారాయణవర్మ, దేవాడి శ్రీనివాసరావు, శ్రీహరి, యలమంచిలి శ్రీహరి, వెలగా జయకృష్ణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాంఘీక ఆర్థికి అభ్యున్నతిలో బ్యాంకుల పాత్ర కీలకం

**గుంటూరు విద్య,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త** :పేద,బడుగు,బలహీన వర్గాల సామాజిక సాంఘిక అభు ్యన్నతిలో బ్యాంకులు వివిధ రూపాల్లో రుణాలు అందిస్తూ కీలకపాత్ర పోషిస్తున్నాయని లీడ్ బ్యార్ మేనేజర్ ఆర్.మహిపాల్‌రెడ్డి అన్నారు.రాష్ట్రీయ మహాజన సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు గురించి అవగాహన సదస్సు మదర్ థెరిస్సా కమ్యూనిటీ హాల్లో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కంభం ఆనందకుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.సామాజిక అభివృద్ధి ఎలా




సాధించాలి అనే విషయంపై కులంకుషంగా ఆయన అవగాహన పరిచారు.కారి ్మకశాఖ అసిస్టెంట్ కమీషనర్ కార్యక్రమంలో హాజరయ్యారు.కార్యక్రమంలో గర్నేపూడి యోహాను,పందిపాటిఅశోక్,కంభంపాటి వెంగళరావు,పిల్లి రాంబాబు,గొల్లపూడి జ్యోతిబాబు, ఎం.నాగేశ్వరరావు,బండి అమర్,చిల్లర గోపినాయుడు,దాసరి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు దండా లక్ష్మీనారాయణ

**పొన్నూరు, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ అనుసరిస్తున్న విభజన, విద్వేష రాజకీయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు దండా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ సిపిఎం అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ఇసుక వెంటనే అందుబాటులోకి తేవాలన్నారు. పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలన్నారు. చిన్న ఉద్యోగులను రాజకీయ కారణాలతో తొలగించడాన్ని ఆపాలని హెచ్చరించారు. విశాఖ ఉక్కు కాపాడుకోవడానికి పార్టీలకు అతీతంగా పోరాట కమిటీని ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. మహాసభకు ఎన్.రమేష్‌బాబు అధ్యక్షత వహించారు. అనంతరం సీపిఎం పొన్నూరు శాఖ కార్యదర్శిగా గోనిగల ప్రభుదాసును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిపిఎం ఆధ ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఇసుక అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అక్టోబరు నాలుగున జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.మహాసభ ప్రారంభానికి ముందు సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి, బెంగాలహ మాజీ ముఖ్యమంత్రి బుద్దదేవ్ భట్టాచార్య, ఇటీవల వరదల్లో మరణించిన ప్రజాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యనిర్వహణాధికారిగా నిడమానూరి శ్రీనివాసరావు

**పొన్నూరు, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా నిడమానూరి శ్రీనివాసరావు ఉద్యోగ




బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో బ్రాహ్మణకోడూరు గ్రూపు టెంపుల్స్ కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ములుకుదురుకు బదిలీ అయ్యారు. సూపరింటెండెంట్‌గా పల్నాడు జిల్లా ఇసప్పాలెం మహంకాళి అమ్మవారి దేవాలయంలో విధులు నిర్వహించారు. అంతకు ముందు పొన్నూరులోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో వివిధ హోదాల్లో పనిచేశారు. ములుకుదురులో బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు దేవాలయం అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ సహాయ సహకారంతో దేవాలయంలో శిథిలావస్థకు చేరిన వాహనశాలను ఆధునీకరించడం, దేవాలయం ప్రాంగణంలో ఫ్లోరింగ్ లెవల్ పెంచడం, విద్యుత్‌కు సంబంధించిన వైరింగ్ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ దృష్టికి ఈ పనులను తీసుకెళ్ళి ఆయన సూచనలు, సలహా మేరకు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దేవాలయం మేనేజర్‌గా పనిచేసిన రమేష్ నుండి బాధ్యతలను స్వీకరించారు.

## వరదలకు నీట మునిగిన పంటలకే కాకుండా ఇసుక మేట వేసిన భూములకు రెట్టింపు నష్టపరిహారం అందించాలి

### - వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** భారీ వర్షాలు, వరదలకు నీట మునిగిన పంటలకే కాకుండా ఇసుక మేట వేసిన భూములకు రెట్టింపు నష్టపరిహారం అందించాలని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఆదివారం తన నివాసానికి భారీ ఎత్తున తరలివచ్చి తనను పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించటంపట్ల



అభినందనలు, సత్కారాలు చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరద నష్టాలపై అరకొర సర్వేలు చేసి చేతులు దులుపుకోకుండా సమగ్ర సర్వే నిర్వహించి ఏ ఒక్క రైతుకు అన్యాయం జరుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని లేని పక్షంలో తమ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు. నియోజకవర్గ స్థితిగతులపై తనకు సంపూర్ణ అవగాహన ఉన్నదని, ఇంతకు ముందు తమ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించిందని అన్నారు. మధ్యలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను ఈ ప్రభుత్వం పూర్తి చెయ్యాలన్నారు. సాగునీరు, తాగునీరు పట్ల జాగరూకతతో వ్యవహరించాలన్నారు. తాను అనేక ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నానని, తనకు జగన్మోహనరెడ్డి అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని అన్నారు. కాగా సమవేశంలో పలువురు వైఎస్ఆర్‌సిపి నేతలు కూడా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు తెదేపా అండగా ఉంటుంది

**చెరుకుపల్లి, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో ఎమ్మెల్యే,రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద ఎల్లప్పుడు ముందుంటారని తెదేపా సీనియర్ నాయకులు ఎంఆర్‌కే మూర్తి అన్నారు. చెరుకుపల్లి గ్రామ శివారు నేరెళ్ల కాశి రైస్‌మిల్లు వద్ద వర్షపు నీటి ముంపుకు గురైన ఎస్టీ వాసుల గృహాలను ఆయన ఆదివారం తెదేపా నాయకులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఒకొక్కరికి పదికిలోల బియ్యం,కిలో



వంటనూనె,కందిపప్పును ఆయన అందజేశారు.తమకు రేషన్‌కార్డులు లేవని పింఛన్ మంజూరు చేయాలని ఇళ్ల స్థలాల సైతం ఇప్పించాలని బాధిత కుటుంబాలు ఎంఆర్‌కే దృష్టికి తీసుకురాగా మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి త్వరిగతిన న్యాయం జరిగేలా చూస్తానన్నారు.కార్యక్రమంలో టౌన్ తెదేపా అధ్యక్షులు నాగుల పున్నారావు,తెదేపా నాయకులు సొంటి సుబ్బయ్య,కొటారి వరప్రసాద్,ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య,పవన్ కళ్యాణ్ లక్ష్మణ,తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నాయక్ సేవలు మరువరానివి

### - ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గడ్డి కృష్ణారెడ్డి!

ఎ కొండూరు, సెప్టెంబర్ 29, ప్రభాత'వార్త' : రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖలో గత 42 సంవత్సరాలుగా పనిచేసి, పదవీ విరమణ పొందిన జె బాలాజీనాయక్ సేవలు మరువరానివని ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఈస్ట్ ఎంఎల్ఎ గద్దె రామ్‌మోహన్‌రావు, ఎ.కొండూరు మండల టిడిపి అధ్యక్షులు గడ్డి



కృష్ణారెడ్డి కొనియాడారు. విజయవాడలో సృజన ఫంక్షన్ హాలులో జరిగిన రిటైర్‌మెంట్ సన్మాన కార్యక్రమంలో ఛీఫ్‌గెస్ట్‌గా ఈస్ ఎంఎల్ఏ గద్దె రాంమోహన్ పాల్గొని బాలాజీ నాయక్ సేవలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంఘం నాయకుడు బి గోపిరాజు, డి రాయుడు, ఎం కృష్ణప్రసాద్ పాల్గొని పుష్పగుచ్ఛంతో, శాలువాలతో సత్కరించారు.

## బుద్ధవిహార్ వద్ద పర్యాటకుల సందడి

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని చెరువు గట్టు ప్రాంతంలోని బుద్ధవిహార్ వద్ద వాకర్స్, లాఫింగ్ క్లబ్, డ్రీమర్స్ స్విమ్మర్లు ఆదివారం ఆరోగ్య, ఆహ్లాద కార్యక్రమాలతో సందడి చేశారు. షేక్ బాజానీ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ విహార్‌లో రెండు కిలోమీటర్ల పరిధిలో నడక నిర్వహించిన అనంతరం బుద్ధ భగవాన్ విగ్రహం వద్ద చప్పట్ల థెరపీ, నవ్వులు పూయించే కార్య క్రమాలను ఆనందంగా, ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. నిత్య జీవితంలోని ఒత్తిడులను పారద్రోలుతూ కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



**చీరలు, కండువాలు, లుంగీలు, దుప్పట్లు పంపిణీ :** జగ్గయ్యపేట పట్టణంలోని చింతలతోపు, చాకలిబజార్‌లలో వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతిని, నష్టపోయిన బాధితులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట ప్రతినిధులు చీరలు, కండువాలు, లుంగీలు, దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ జిల్లా యంత్రాంగం నుండి వచ్చిన ఈ కిట్స్‌ను 40 బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈసేవా కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ శ్రీరాం బదరినారాయణ, కార్యదర్శి బండారు రవికుమార్, కోశాధికారి కొమ్మవరపు కరుణాకర్, క్లబ్ సీనియర్ ప్రతినిధులు మేజర్ ఎస్‌విపి సత్యనారాయణ, గోగుశెట్టి వెంకటమహేష్, కొప్పాల మోహన్‌బాబు, గున్నం నారాయణరెడ్డి, పసుపులేటి ప్రసాద్, లిటిలేంజిల్స్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన తెలుగు సినీ సంగీత విభావరి

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని అన్నదాన సమాజం డిటోరియం వేదికగా గుంటూరు జిల్లా సంగీత కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మద్దు వెంకటస్వామి ఆధ్వర్యంలో సంస్థ 13వ వార్షికోత్సవ వేడుక సందర్భంగా ఎం.ఎస్.బాబు బృందం నరసరావుపేట వారిచే తెలుగు సినీ సంగీత విభావరి వీనుల విందుగా జరిగింది.కార ్యక్రమంలో మేకల





రవీంద్రబాబు,సభాధ్యక్షులుగా డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద్ తదితర ప్రముఖులు అనేకమంది పాల్గొని జ్యోతిప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రముఖ గాయకులు తాతా బాలకామేశ్వరరావు,హైదరాబాద్,ప్రముఖ గాయకులు తాళ్ళూరి సుధీర్‌లను అతిధులు సంస్థవారు ఘనంగా సత్కరించారు.గాయనీ గాయకులు అమరగాయకులు ఘంటసాల,ఎస్పీ బాలసు బ్రహ్మణ్యం, పి.సుశీల పాడిన సినీ మధుర గీతాలాను మధురంగా ఆలాపించి అభిమానులను అలరించారు.సంస్థ ఉపాధ్యక్షులు జేమ్స్ పాండే,బాలస్వామి అతిధులను కళాకారులను ఘనంగా సత్కరించారు.

## సీజన్‌ను ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్ బిగ్‌బిలియన్ డేస్ 2024

**విజయవాడ, సెప్టెంబర్ 29, ప్రభాత'వార్త' :** స్వదేశీ ఈ కామర్స్ మార్కెట్స్ అయిన ఫ్లిప్‌కార్ట్ తమ కస్టమర్లకోసం ముందస్తు యాక్సెస్లో ది బిగ్ బిలియన్ డేస్ 2024 11వ ఎడిషన్‌ను ప్రారంభించామని సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఫ్లిఫ్‌కార్ట్ యాకె ్సస్ మరియు మొదటిరోజు కలిపి 33 కోట్లమంది వినియోగదారుల సందర్శనలు నమోదు చేయబడ్డాయన్నారు. మొబైల్స్ ఫుడ్స్, న్యూట్రిషన్ గ్రూమింగ్ కేటగిరీల్లో పెరుగుతున్న డిమాండ్‌తోపాటు ముందస్తు ట్రెండ్లు పండుగ సీజన్ను ఆశాజనకంగా సూచిస్తున్నామయన్నారు.

## వరదబాధితులకు సత్తెనపల్లి హెల్ప్ ఫౌండేషన్ సహాయం

**విజయవాడ, సెప్టెంబర్ 29, ప్రభాత'వార్త' :** సత్తెనపల్లికి చెందిన హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు వారి టీం ఆధ్వర్యంలో ఎస్ఆర్‌డిజె స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వేమూరి రాధారాణి, స్కూల్‌పిల్లలు, వారి తల్లిదండ్రులు బృందం సేకరించిన నిధులతో ఇటీవల కురిసిన




భారీ వర్షాలవల్ల సంభవించిన వరదలవల్ల విజయవాడలోని సింగ్‌నగర్ రాజీవ్‌నగర్ ప్రాంతాల్లోని ముంపు బారిన పడ్డ కుటుంబాలకు ఆహారపొట్లాలు, నిత్యావసర సరుకులు, కూరగాయలు, చిన్నపిల్లలకు ఆహార పదార్థాలు, వృద్దులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. కవికోకిల పద్మభూషణ్ గుర్రం జాషువా చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొన తెలంగాణ రాష్ట్ర సిటీ స్మాల్‌కాజెస్ కోర్టు సూపర్నెంట్ పివిపి అంజనీకుమారి బాధితులకు అందించి మాట్లాడుతూ వరదల్లో సర్వం పోగొట్టుకున్న బాధితులకు ఉడతాభక్తిగా చేస్తున్న సేవా కార్యక్రమాలుఅభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెల్ప్‌ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుల్లిబాబు , సభ్యులు సురేష్ గుంటూరు మంజు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన మహతీ స్వరసుధ సినీ సౌరభాలు

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదిగా ఆదివారం సాయంత్రం మహతి స్వరసుధ వ్యవస్థాపక అధ్యక్షురాలు పత్రి నిర్మల ఆధ్వర్యంలో సినీ సౌరభాలు కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథి,ఆలయ పాలక మండలి సహాయ కార్యదర్శి వూటుకూరి నాగేశ్వరరావు పాల్గొని జ్యోతి ప్రకాశనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాయనీ గాయకులు రాజ్యలక్ష్మీ,అన్నపూర్ణ, ముకుందప్రియ, లక్ష్మీ,కృష్ణ, నాగవల్లి,విజయశ్రీ,ప్రద్యుమ్న, వీరయ్య, సాయిబాబా, ఈశ్వరరావు, వేణుగోపాలరావు, వీరరాఘవ,కృష్ణప్రసాద్,రాజశేఖర్ లు అలనాటి సినీ సౌరభాలను వీనుల విందుగా ఆలాపించారు.వీరికి కిబోర్డుపై ప్రసాద్,తబలపై వెంకట్,ప్యాడ్స్‌పై ప్రసాద్,చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.కృష్ణప్రసాద్ వ్యాఖ్యానంతో కే.మదన్మోహనరావు నిర్వహించారు.



## భారతీయులు గర్వించే వీర కిశోరం భగత్‌సింగ్

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త :** భగత్‌సింగ్ అనే పేరు స్మరిస్తేనే భారతీయుందరి హృదయాలు ఉత్తేజితమవుతాయని ఆ యువకిశోరం గురించి మాట్లాడుకుంటే తెలియకుండానే పిడికిళ్ళు బిగుసుకుంటాయని అవగాహన సంస్థ సభ్యులు భగత్‌సింగ్ జయంతి కార్యక్రమంలో నివాళులర్పిస్తూ మాట్లాడారు.స్థానిక కొత్తపేటలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి కార్యక్రమాన్ని అవగాహన సంస్థ సభ్యులు నిర్వహించారు.కార్యక్రమంలో విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరూ గర్వించే వీరకిశోరం భగత్‌సింగ్ అని రూపుదాల్చి విప్లవస్ఫూర్తి ,చైతన్యం నింపుకున్న త్యాగమూర్తి అన్నారు.యోగా చార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాటా ్లడుతూ భగత్‌సింగ్ ఒక వీరుడిగా, సాహసిగా మాత్రమే అందరికి తెలుసుకానీ అతనో గొప్ప అధ్యాయన శీలి,ఆలోచనాపరుడు ,స్వాతంత్ర్యోధ్య మంలో చిన్ననాటినుండే పాల్గొన్న భగత్‌సింగ్ స్వాతంత్ర్యం యాచిస్తే రాదు,శాసిస్తేనే వస్తుందని రష్యా విప్లవ సాహిత్యాన్ని అధ్యాయనం చేసి సోషలిస్టు సమాజం నిర్మించాలని తలచాడన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ్య,సాహితీవేత్త ముప్పాళ్ళ ప్రసాదరావులు నివాళులర్పించారు.



## పంట రక్షణ కోసం హలో గోద్రేజ్ హెల్ప్‌లైన్

**గుంటూరు, సెప్టెంబర్ 29, ప్రభాత'వార్త' :** హలో గోద్రేజ్ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించినట్లు ఆహార, వ్యవసాయ వ్యాపార సంస్థ గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ప్రతినిధులు ప్రకటించారు. పంటరక్షణకు ఫోన్‌కాల్ ద్వారా నిపుణుల సలహాలనందించడానికి బహుబాషా వ్యవసాయ హెల్ప్‌లైన్ ఉపయోగపడుతుందన్నారు. హిందీ, మరాఠా,కన్నడ, తెలుగు, తమిళం, బెంగాలి, పంజాబీ, ఇంగ్లీష్ సహా 8 ప్రాంతీయ బాషల్లో అందిస్తున్నామని, రైతు ఉత్పాదకను పెంచడం తమ లక్ష్యమన్నారు.

30-9pg10.qxd:30-9pg10.qxd 01/01/01 6:25 AM Page 1






## భారత్-బంగ్లా టెస్ట్ మూడో రోజు ఔట్

### బంతి పడకుండానే రద్దయిన మ్యాచ్

**ఢిల్లీ:** వర్షంతో పాటు, స్టేడియంలో డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడంతో భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్ వరుసగా రద్దవుతున్నాయి. తాజాగా మూడోరోజు ఆదివారం ఆటకూడా క్యాన్సిల్ అయింది. వెట్ ఔట్ ఫీల్డ్ కారణంగా ఒక్క బంతి కూడా పడలేదు. ఆదివారం ఉదయం నుండి వర్షం పడనప్పటికీ నిర్వాహకులు కాన్పూర్ గ్రౌండ్‌ను సిద్ధం చేయలేకపోయారు. మ్యాచ్ పూర్తిగా రద్దు కావడం వరుసగా ఇది రెండో రోజు. ఈ మ్యాచ్ మరో రెండురోజుల ఆట మాత్రమే మిగిలి ఉంది. ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా ఈ 2రోజుల ఆటకూడా సజావుగా సాగే అవకాశాలు కనిపించడం లేదు. కాగా తొలి రోజు ఆటలో కేవలం 35 ఓవర్లు మాత్రమే సాధ్యం కాగా, ఆ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బంగ్లాదేశ్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించింది. వర్షం కురువడంతో మ్యాచ్ ఆలస్యంగా మొదలైంది. బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. అయితే ఇక వర్షం జోరు కావడంతో తొలి రోజు ఆటను అర్థంతరంగా నిలిపేశారు. ఇక రెండో రోజు ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్ రద్దయింది. ఇప్పుడు మూడో రోజు కూడా వర్షం లేనప్పటికీ ఆడేందుకు గ్రౌండ్ అందుబాటులో లేకపోవడంతో ఈ మ్యాచ్‌ను కూడా రద్దు చేశారు.

## యోగిబో ఛాలెంజ్ కప్ టోర్నీలో.. గుల్‌వీర్‌కు స్వర్ణం




**ఢిల్లీ:** యోగిబో అథ్లెటిక్స్ ఛాలెంజ్ కప్ టోర్నీలో భారత్ స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. జపాన్‌లో జరిగిన ఈ ఛాలెంజ్ కప్ టోర్నమెంట్ భారత్ అథ్లెట్ గుల్‌వీర్ సింగ్ 5000 మీటర్ల విభాగంలో స్వర్ణ పతకం నెగ్గడంతో పాటు, కొత్త జాతీయ రికార్డును సైతం నెలకొల్పాడు. ఈరేసులో 26 ఏళ్ల గుల్‌వీర్ 5000 మీటర్ల దూరాన్ని 13 నిముషాల 11.82 సెకన్లలో పూర్తి చేశాడు. తద్వారా 13 నిముషాల 18.92 సెకన్లతో తన పేరిట ఉన్న జాతీయ రికార్డును గుల్‌వీర్ బద్దలు కొట్టాడు. ఈ ఏడాది ఆరంభంలో పోర్ట్‌లాండ్ ట్రాక్ ఫెస్టివల్‌లో గుల్‌వీర్ ఈ సమయాన్ని నమోదు చేశాడు.

## బెంగళూరు ఫుట్‌బాల్ టీమ్ హ్యాట్రిక్



**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ నమోదు చేసింది. మోహన్ బగాన్ సపర్ జెయింట్ క్లబ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో బెంగుళూరు ఫుట్‌బాట్ క్లబ్ 3-0 గోల్స్ తేడాతో గెలిచింది. బెంగుళూరు తరపున ఎడ్గర్ మెండెజ్ 9వ నిముషంలో, సురేశ్ సింగ్ 20వ నిముషంలో, భారత్ మాజీ కెప్టెన్ సునీల్ ఛైత్రి 51వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. ఇండియన్ సూపర్ లీగ్ చరిత్రలోనే సునీల్ ఛైత్రికిది 64వ గోల్ కావడం విశేషం. దీంతో ఈ గోల్‌తో ఇండియన్ సూపర్ లీగ్‌లో అత్యదిక గోల్స్ చేసిన ప్లేయర్‌గా సునీల్ అవతరించాడు. 63 గోల్స్‌తో నైజీరియా (హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్)కు చెందిన బార్ట్ ఒగ్బెచె పేరిట ఉన్న రికార్డును సునీల్ అధిగమించాడు. ఇక మరో మ్యాచ్‌లో ఒడిశా ఫుట్‌బాల్ క్లబ్ 2-1తోఓ జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ కల్బ్ జట్టును ఓడించింది.

# ఆరుగురు ఆటగాళ్లు రిటైన్

### పర్స్ వాల్యూ రూ.120 కోట్లకు పెంపు

### ఆర్టీఎం కార్డు మళ్లీ అమలు

### ఐపిఎల్ మెగా వేలం నిబంధనలు ఖరారు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 టోర్నీ నిమిత్తం రెండు నెలల్లో జరగాల్సిన ఆటగాళ్ల వేలానికి సంబంధించిన నిబంధనలు ఖరారయ్యాయి. ఇందులో రిటైన్, పర్స్ వాల్యూ, ఆర్టీఎం కార్డు తదితర అంశాలల్లో ఫ్రాంచైజీలకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు ఈ నిబంధనలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ తాజగా జరిగిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇకపై ఫ్రాంచైజీలు ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతినిచ్చింది. ఇప్పటి వరకూ నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునేందుకు (జట్టులో అట్టిపెట్టుకోవడం) అవకాశం ఉండగా, తాజాగా దాన్ని ఆరుగురుకు పెంచింది. అతేకాకుండా ప్రతీ ఫ్రాంచైజీ పర్స్ వాల్యూను 120 కోట్ల రూపాయలకు పెంచారు. గతంలో ఈపర్స్ విలువ90 కోట్ల రూపాయలుగా ఉండేది. దానికి అదనంగా మరో 30 కోట్ల రూపాయలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇక అట్టిపెట్టుకున్న ఆరుగురు కోసం పర్స్ విలువ నుండి ఒక్కో ఫ్రాంచైజీ 75 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎం) ఆప్షన్ ఉంది. అలాగే ఆర్టీఎం కార్డును ఈ సీజను నుండి తిరిగి తెరవాలని మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త రూల్స్ ప్రకారం అంటిపెట్టుకునే ఆరుగురు ఆటగాళ్లలో ఒకరు కచ్చితంగా అన్ క్యాప్‌డ్ ప్లేయర్ ఉండాలి. అన్ క్యాప్‌డ్ ప్లేయర్లు ఇద్దరైనా ఫర్వాలేని నిబంధనల్లో పేర్కొంది. ఇత తమ జట్టులో అట్టిపెట్టుకున్న మొదటి ఆటగాడికి 18 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 14 కోట్ల రూపాయలు, మూడో ఆటగాడికి 11 కోట్ల రూపాయలు చొప్పున ఫ్రాంచైజీ చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన రెండు రిటెన్షలకు వరుసగా 18 కోట్ల రూపాయలు, 14 కోట్ల రూపాయలను వెచ్చించాలి. అదేవిధంగా నాలుగు, ఐదో ప్లేయర్‌ను రిటైన చేసుకోవడానికి వరుసగా 18 కోట్ల రూపాయలు, 14 కోట్ల రూపాయలను ఇవ్వాల్సి ఉంటుంది. దీతో ఫ్రాచంఐజీ ఐదుగురు ఆటగాళ్లపై 75 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు అవుతుంది. అంటే ఆయా ఫ్రాంచైజీల పర్స్‌లో ఇంకా 45 కోట్ల రూపాయలు మిగిలి ఉంటాయి. ఆ మొత్తాన్ని మెగా వేలంలో ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఉపయోగించుకోవచ్చు. మరోపక్క ఇకపై ఐపీఎల్‌లో ఆడే క్రికెటర్లపై కాసుల వర్షం కురవనుంది. ఐపీఎల్-2025 నుండి క్రికెటర్లకు మ్యాచ్ ఫీజు కింద 7.50 లక్షల రూపాయలను అందిచేయాలని గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు నిర్ణయించారు. గతంలో ఆటగాళ్ల మ్యాచ్ ఫీజు 3 లక్షల రూపాయల నుండి 4 కోట్ల రూపాయల వరకూ ఉండేది. అలాగే గత ఏడాది తీసుకువచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన కూడా 2027 ఐపీఎల్ సీజను వరకూ కొనసాగనుంది.



### ఓపెన్ సూపర్ టోర్నీలో..

## గాయత్రి, త్రిసా జోడీకి కాంస్యం

**ఢిల్లీ:** మకావు ఓపెన్ సూపర్-300 టోర్నీలో భారతన యువ ద్వయం గాయత్రి గోపీచంద్, త్రిసాజాలీకి కాంస్య పతకం దక్కింది. మహిళల డబుల్స్ సెమీఫైనల్లోగాయత్రి-త్రిసా జోడీ 17-21, 21-16, 10-21తో చైనీస్ తైపీ జంట హు పీ షాన్, హంగ్ ఎన్‌జు చేతిలో పోరాడి ఓడింది. మూడో సీడ్‌గా బరిలోకి దిగినగాయత్రి, త్రిసా చైనీస్ జోడీకి ధీటైన పోటీనివ్వడంలో విఫలయ్యారు. తొలి గేమ్‌లో ఒకింత ప్రతిఘటన కనబరిచినా వీరు రెండోగేమ్ గెలిచి పోటీలోకి వచ్చారు. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ప్రత్యర్థి నుండి ఊహించని పరాజయం ఎదురైంది. వీరి నిష్క్రమణతో మకావు ఓపెన్‌లో భారత్ పోరాటం కాంస్య పతకంతో ముగిసింది.

# టెస్టు సిరీస్ లంక కైవసం

### న్యూజిలాండ్‌పై 2-0తో ఘన విజయం



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టెస్టులో ఇన్నింగ్స్ 154 పరుగుల తేడాతో శ్రీలంకక ఘన విజయం సాధించింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో లంక క్లీన్ స్వీప్ చేసింది. 514 పరుగుల భారీ వెనకంజతో ఫాలో ఆన్ ఆడిన కివీస్ రెండో ఇన్నింగ్స్‌లో 360 పరుగులకు ఆలౌట్ అయింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో శ్రీలంక అరంగేట్ర పేసర్ నిషాన్ పీరిస్ అద్భుతమైన ప్రదర్శన కనపరిచాడు పీరిస్ 6 వికెట్లతో సత్తా చాటాడు. న్యూజిలాండ్ బ్యాటర్లలో కాన్వే 61 పరుగులు, టామ్ బ్లండెల్ 60 పరుగులు, గ్లెన్ ఫిలిప్స్ 78 పరుగులు, మిచెల్ శాంట్నర్ 67 పరుగులతో హాఫ్ సెంచరీలు చేశారు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కాస్త పోరాట పటిమ చూపిన న్యూజిలాండ్ తొలి ఇన్నంగ్స్‌లో మాత్రం దారుణంగా ప్రదర్శన కనపరచింది.. కేవలం 88 పరుగులకే ఆలౌట్ అయి ఘోర అప్రతిష్టను మూటగట్టుకుంది.

లంక బౌలర్ల ధాటికి న్యూజిలాండ్ బ్యాటర్లు విలవిల్లాడారు. న్యూజిలాండ్ బ్యాటర్లలో మిచెల్ శాంట్నర్ 51 బంతుల్లో 29 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్సుతో టాప్ స్కోరర్ కాగా, రచిన రవీంద్ర 10 పరుగులు, డారిల్ మిషెల్ 13 పరుగులు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. టామ్ లాథమ్ 2 పరుగులు, డ్వేన్ కాన్వే 9 పరుగులు, కేన్ విలియమ్సన్ 77 పరుగులు, ఎజాజ్ పటేల్ 8 పరుగులు, టామ్ బ్లండెల్ ఒక పరుగు, గ్లెన్ ఫిలిప్స్ ఒక్క పరుగు కూడా చేయకుండా విఫలమయ్యారు. లంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య 6 వికెట్లు, నిషాన్ 3 వికెట్లు పడగొట్టారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 5 వికెట్ల నష్టానికి 602 పరుగుల భారీ స్కోర్ చేసింది. కమిందు మెండిస్ 182 పరుగులు, చండీమాల్ 116 పరుగులు, కుశాల్ మెండిస్ 106 పరుగులతో అద్భుతమైన సెంచరీలతో మెరిశారు. అనంతరం బ్లాక్ క్యాప్స్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 88 పరుగులకే ఆలౌట్ కావడంతో, శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 514 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఫాలో ఆన్ ఆడిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 154 పరుగుల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

# అక్టోబరు 1 నుంచి మారనున్న రూల్స్..

**ముంబై, సెప్టెంబర్ 29:** ప్రతి నెలలో మాదిరిగానే వచ్చే నెలలో కూడా ఇన్వెస్ట్‌మెంట్స్, సేవింగ్స్ వంటి వాటికి సంబంధించిన చాలా నిబంధనలను మారతాయి. ఈ కథనంలో వచ్చే నెలలో ఏ రూల్స్ మారుతాయనే విషయం తెలుసుకుందాం. 2024 అక్టోబర్ 1 నుంచి స్మాల్ సేవింగ్




రూల్స్ మారనున్నాయి. ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) ఖాతాల వంటి పోస్ట్ ఆఫీస్ చిన్న పొదుపు ఖాతాలు కొత్త సర్దుబాట్లకు లోబడి ఉంటాయి. రెగ్యులర్ కానీ నేషనల్ స్మాల్ సేవింగ్ (ఎన్ఎస్ఎస్) ఖాతాలపై కూడా కొంత ప్రభావం ఉంటుంది. కొన్ని అకౌంట్స్ క్రమబద్ధీకరించాల్సి ఉంటుంది. ఐసిఐసిఐ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, 2024 అక్టోబర్ 1 నుంచి మీరు రూ.10వేలు ఖర్చు చేయడం ద్వారా రెండు కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందవచ్చు. మునుపటి కేలండర్ త్రైమాసికంలో చేసిన ఖర్చులు తర్వాత కేలండర్ త్రైమాసికానికి యాక్సెస్‌ను అన్‌లాక్ చేస్తాయి.

వచ్చే నెల ప్రారంభం నుంచే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్రెడిట్ కార్డులో కొన్ని మార్పులు జరగనున్నాయి. స్మార్ట్ బై ప్లాట్‌ఫామ్‌లో, ఆపిల్ ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లయితే, అందులో వచ్చే రివార్డ్ పాయింట్స్ కేవలం ప్రొడక్ట్‌కు మాత్రమే వర్తిస్తాయి. ఇప్పుడు 1వ తేదీ నుంచి స్మార్ట్‌బై పోర్టల్ ప్రతి క్యాలెండర్ త్రైమాసికానికి 50వేల రివార్డ్ పాయింట్‌ల చొప్పున తనిష్క్ వోచర్‌ల కోసం రివార్డ్ పాయింట్‌ల రిడీమ్‌ను పరిమితం చేస్తుంది. ఈ మార్పులు ఇన్ఫినియా, ఇన్ఫినియా మెటల్ కార్డులకు మాత్రమే వర్తిస్తాయి. కేంద్ర బడ్జెట్ సమయంలో సెక్షన్ 194డిఎ-జీవిత బీమా పాలసీకి సంబంధించి చెల్లింపును 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. ఇది అక్టోబర్ 1, 2024 నుంచి అమల్లోకి వస్తుంది. సెక్షన్ 194జి లాటరీ టిక్కెట్ల విక్రయంపై కమీషన్ తదితరాలను కూడా 5 నుంచి 2 శాతానికి తగ్గించాలని పేర్కొన్నారు. ఇది కూడా 1వతేదీ నుంచి అందుబాటులోకి వస్తుంది. కమిషన్ లేదా బ్రోకరేజీ చెల్లింపులు, హెచ్‌యుఎఫ్‌లు చేసే అద్దె చెల్లింపులు వంటి వాటికి అక్టోబర్ 1 నుంచి టిడిఎస్ రేట్లు తగ్గుతున్నట్లు తెలిసింది.

## ఈక్విటీల్లోకి రికార్డుస్థాయిలో ఎఫ్‌పిఐలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:** భారత ఆర్థిక వ్యవస్థ ఇతర దేశాల కంటే వేగంగా వృద్ధిచెందుతున్న తరుణంలో విదేశీ పెట్టుబడిదారులు దేశీయ ఈక్విటీ మార్కెట్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. తాజాగా డిపాజిటరీల డేటా చూపించిన దాని ప్రకారం, విదేశీ పెట్టుబడిదారులు సెప్టెంబర్ 27 నాటికి భారతీయ ఈక్విటీల్లోకి రూ.57,359 కోట్లను ఇన్వెస్ట్ చేశారు. ఇది గత తొమ్మిది నెలలతో పోలిస్తే, రికార్డు స్థాయిగా నిలిచింది. రూ.66,135 కోట్ల పెట్టుబడులు పెట్టిన డిసెంబర్ 2023 తర్వాత ఇదే అత్యధిక నికర ఇన్‌ఫ్లో. ప్రస్తుత డేటాను చూసినట్లయితే, ఈక్విటీలలో ఎఫ్‌పిఐ పెట్టుబడులు 2024లో రూ.లక్ష కోట్ల మార్కును అధిగమించాయి. ప్రపంచ వడ్డీ రేటు సడలింపు, బలమైన ఫండమెంటల్స్‌తో భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో రాబోయే రోజుల్లో ఎఫ్‌పిఐ ఇన్‌ఫ్లోలు బలంగా ఉండే అవకాశం ఉంది. అయితే ముఖ్యంగా ద్రవ్యోల్బణం నిర్వహణ, లిక్విడిటీకి సంబంధించి ఆర్‌బిఐ నిర్ణయాలు ఈ ఊపును కొనసాగించడంలో కీలకం అవుతాయని స్మాల్‌కేస్ మేనేజర్, రీసెర్చ్ అనలిస్ట్ సంస్థ గోల్ఫిఐ వ్యవస్థాపకుడు అండ్ సిఇఒ




సెప్టెంబర్ నెలలో ఎఫ్‌పిఐలు భారీ పెట్టుబడులు పెట్టడానికి ప్రధాన కారణం అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన వడ్డీరేట్లను తగ్గించడంతో తమ డబ్బులను భారత ఈక్విటీ మార్కెట్లోకి తరలించారు. మొత్తంగా రాబిన్ ఆర్య అన్నారు. సెప్టెంబర్ 18న అమెరికా ఫెడ్ 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీరేటును తగ్గించడంతో భారతీయ మార్కెట్లో లిక్విడిటీ పెరుగుతుంది.

## ట్రాఫిక్ జరిమానాలతో బీమా పాలసీల లింక్..

**ముంబై, సెప్టెంబర్ 29:** ప్రపంచంలోనే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. ఇటీవలికాలంలో మృతుల సంఖ్య బాగా పెరిగింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కూడా భారతీయ రోడ్లు, వాహనాలను సురక్షితంగా మార్చాలని చెబు తున్నారు. ఈ నేపథ్యంలో వాహన బీమా ప్రీమియం లను ట్రాఫిక్ జరిమానాల సంఖ్యతో లింక్ చేయడం వల్ల ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే అలవాటు ఉన్న వారిని కట్టడి చేయవచ్చని చెబుతున్నారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం 2022లో 4.57 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. దీనివల్ల 1.55 లక్షల మంది మరణించారు. ఉల్లంఘనల్లో, అతి వేగం ప్రమాదాలకు మొదటి కారణం కాగా, ట్రాఫిక్ సిగ్నల్ ఉల్లంఘనల తర్వాతి స్థానంలో ఉంది. మెరుగైన రోడ్లు, సురక్షితమైన వాహనాలు, ట్రాఫిక్ నిబంధనల నుంచి అవగాహన వంటి అంశాల్లో కచ్చితంగా వాహనదారులు అవగాహనతో ఉండాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా చేయాలంటే కచ్చితంగా బీమా ప్రీమియంను లింక్‌చేయడమే మార్గమని కొంత మంది నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి వ్యవస్థను అమలు చేయడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి బీమ నియంత్రణ, ఐఆర్‌డిఎఐతో చర్చలను ప్రారంభించేందుకు జోక్యం చేసుకోవాలని సక్సేనా కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు.



## వాణిజ్యం

## బ్లాక్ టికెట్ల వ్యవహారంపై బుక్‌మై షో వివరణ

**ముంబై, సెప్టెంబరు 29:** బ్రిటిష్ రాక్ బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి బ్లాక్ టికెట్లు విక్రయించినట్లు ఆరోపణలు రావడంతో బుక్ మై షో సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అశీష్ హేమరాజనికి ముంబై పోలీసులు శనివారం సమన్లు జారీచేశారు. ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. దీనిపై తాజాగా బుక్‌మై షో స్పందించింది. అనధికారంగా టికెట్లు విక్రయించిన వారితో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై బుక్‌మై షో అధికారిక ప్రతినిధి మాట్లాడుతూ, కోల్డ్ ప్లే కన్సర్ట్ కోసం సెప్టెంబర్ 22న బుక్‌మై షోలో టికెట్ విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆ రోజు ఏకంగా 1.2 మిలియన్ల మంది టిక్కెట్ బుకింగ్ కోసం లాగిన్ అయ్యారు. ప్రతి అభిమానికి టిక్కెట్లు అందాలనే ఉద్దేశంతో ఒక్కో వినియోగదారుడు 4 టిక్కెట్లు మాత్రమే కొనుగోలు చేసేందుకు పరిమితి విధించాం అని ఆయన అన్నారు. అభిమానుల కోరిక మేరకు మూడో షోను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే యేడాది జనవరిలో 19 నుంచి 21 వరకు నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో కోల్డ్ ప్లే కార్యక్రమం జరగనుంది. బ్రిటిష్ రాక్‌ల్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కన్సర్ట్‌కు అనూహ్య స్పందన వస్తోంది. దీంతో బ్లాక్‌లో ఈ ప్రోగ్రామ్ టికెట్ల విక్రయం జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై న్యాయవాది అమిత్ వ్యాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోల్డ్‌పై టికెట్ ధర వాస్తవానికి రూ.2,500 ఉందని, కానీ థర్డ్ పార్టీ ద్వారా రూ.3 లక్షలకు విక్రయిస్తున్నారని అందులో ఆరోపించారు. కోల్డ్‌ప్లే అభిమానులను బుక్‌మై షో మోసం చేసిందని, అందుకుగానూ వీరిపై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. దీంతో ముంబై పోలీస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ బుక్‌మై షో కంపెనీ సిఇఒతో పాటు కంపెనీ టెక్నికల్ హెడ్‌కు కూడా సమన్లు పంపిన విషయం విదితమే.




## 280% పెరిగిన క్విక్ కామర్స్ పరిశ్రమ

**ముంబై, సెప్టెంబర్ 29:** కూరగాయలు, కిరాణా సరుకులు మొదలగు నిత్యావసరాలను విక్రయించే క్విక్ కామర్స్ పరిశ్రమ ద్వారా అమ్మకాలు గత రెండేళ్లలో 280శాతం పెరిగినట్లు ఆర్థిక సేవల సంస్థ క్రిసియం నివేదిక వివరించింది. ఎఫ్ఎంసిజి ఉత్పత్తులను 15 నిమిషాల్లో గుమ్మంలోకి చేరుస్తూ వేగంగా దూసుకుపోతున్న క్విక్ కామర్స్ పరిశ్రమ వాణిజ్య విలువ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 3.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరంలో 500 మిలియన్ డాలర్లతో పోలిస్తే దాదాపు 280 శాతం పెరుగుదలను నమోదు చేసిందని నివేదిక పేర్కొంది. తక్కువ సమయంలోనే చిన్న ఆర్డర్‌లను వేగంగా డెలివరీ చేయడం, సంస్థలు ఉత్పత్తులపై ఆఫర్లు ప్రకటించడం వంటి కారణాల వల్ల క్విక్ కామర్స్ పరిశ్రమ సాంప్రదాయ ఇ-కామర్స్ పరిశ్రమ కంటే వేగంగా అభివృద్ధి చెందుతోంది. నివేదిక ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో క్విక్ కామర్స్ పరిశ్రమ వార్షికంగా 73శాతం వృద్ధి చెందింది. అలాగే ఇ-కామర్స్ విభాగం వార్షికంగా 14శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2024లో క్విక్ కామర్స్ పరిశ్రమ విలువ 3.34 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది 2029 నాటికి 9.95 బిలియన్లకు చేరుతుందని అంచనా. మార్కెట్లో ఉన్న పోటీ కారణంగా ఖర్చులను తగ్గించుకుని, వినియోగదారులకు మరింత తక్కువకు ఉత్పత్తులను అందించడానికి చాలా కంపెనీలు ప్రాముఖ్యతను ఇస్తున్నాయని నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14